# శతాబ్దాలుగా తెలుగు భాషాస్వరూపం

కె. ఆర్. కె. మోహన్

# శతాబ్దాలుగా
# తెలుగు భాషాస్వరూపం



కె. ఆర్. కె. మోహన్




శ్రీముఖ పబ్లికేషన్స్
ప్లాట్ నం 12, హౌస్ నం. 7-3
పి అండ్ టి కాలనీ, గడ్డిఅన్నారం
హైదరాబాద్ - 500 060.

వెల : రూ. 15-0


శ్రీముఖ ప్రచురణ నెం 4

ప్రథమ ముద్రణ 980

పతులు వేయి




తె బాం 09
యూ కె శ






ముద్రణ :—

శ్రీ విజయా ప్రింటర్స్
హైదరాబాద్ - 500 044
ఫోన్ 586 8

# అంకితం

వ్యావహారిక తెలుగు భాష అన్ని స్థాయిలలోనూ అధికార భాషగా వుండాలని ఆకాంక్షించి ఆ లక్ష్య సిద్ధికి విశేషంగా కృషి చేసిన ప్రముఖ విద్వాంసులు మహనీయ రాజకీయ నాయకులు మా మామగారు అయినటువంటి బ్రహ్మశ్రీ చెరుకువాడ వేంకట నరసింహం పంతులు గారి దివ్యస్మృతికి

— రచయిత

# అందుబాటులో ఉన్న శ్రీముఖ ప్రచురణలు

శ్రీముఖ ప్రచురణ సంస్థ 982లో స్థాపించబడింది అప్పటినుంచి 8 పుస్తకాలు ప్రచురించింది ఈ "శతాబ్దాలుగా తెలుగుభాషాస్వరూపం" అనేది పన్నెలగవది మా ప్రచురణంపై పాఠకులు చూపించిన విశేషాదరాభిమానాలవల్ల ఏడు పుస్తకాలు పూర్తిగా అమ్మకమయిపోయాయి ఈ దిగువ పేర్కొన్న ఏడు పుస్తకాలు మాత్రమే ప్రస్తుతం అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి

| | | | |
|---|---|---|---|
| | కనువిప్పు (నాటకం) (దేశభక్తి ప్రపూరితమైన రచన) రచయిత కె ఆర్ కె మోహన్ | వెల రు | -60 |
| 2 | నాట్యరాణి (నాట్యానికి సంబంధించిన కథలు గేయాలు వ్యాసాలు మొ రచన నటరాజ రామకృష్ణ | వెల రు | 4-50 |
| 8 | అనంతంలో అంతం సాహిత్య అకాదమీ బహుమతి పొందిన వైజ్ఞానిక నవలిక) రచన కంచి రమాదేవి | | 00 |
| 4 | దయ్యాల మేడ (సాహిత్య అకాదమీ బహుమతి పొందిన సాహసగాథ రచన కంచి రమాదేవి | వెల రు | 8-00 |
| 5 | పాశ్చాత్యులు-తెలుగభాషా సంస్కృతులు రచన కె ఆర్ కె మోహన్ పాశ్చాత్య విద్వాంసులు తెలుగుభాషా సంస్కృతులకు చేసిన ఎనలేని సేవలని గురించిన పరిశోధక గ్రంథం | వెల రు | 5-00 |
| 6 | TOMORROW S TRUTHS ABOUT THE MOON TOLD TODAY ( ndependent Popu ar Theo es about Moon) By K R K MOHAN (Mr K R K Mohan s an nte nat ona y famous W te ) | Rs | 200 |


ప్రతులకు శ్రీముఖ పబ్లికేషన్స్

7-8 ప్లాట్ నెం 12 పి అండ్ టి కాలనీ గడ్డిఅన్నారం

హైదరాబాదు-500 036

# ముందుమాట

భాషా పరిశోధకుల అభిప్రాయం ప్రకారం ద్రావిడ భాషలు చాలా పురాతనమైనవి భారతదేశభాషలలో ద్వితీయ స్థానాన్ని ఆక్రమించడమేకాక ప్రపంచంలోని పెద్ద భాషలలో ఒకటైన ద్రావిడభాషాకుటుంబానికి చెందిన మన తెలుగు భాషకూడా చాలా ప్రాచీనమైనది మహాభారతకాలంనాటికే ఆంధ్ర సంస్కృతి ఉచ్ఛదశలో వుండినట్లు తెలిపే దాఖలాలు ఉన్నాయి క్రీస్తుకు పూర్వం నుంచీకూడా పరిపుష్టమైన తెలుగు భాష వాడకంలో వున్నట్లు తార్కాణాలు ఉన్నాయి అయితే దురదృష్టవశాత్తూ నన్నయకుపూర్వం తెలుగులో వచ్చిన రచనలేవీ లభించలేదు కాని నన్నయనాటికే ఆంధ్రమహాభారతస్థాయిలో రచన జరిగిందంటే అంతకుముందు కొన్నిశతాబ్దాలనుంచీ తెలుగు భాషలో రచనలు జరుగుతుండేవని నిస్సంశయంగా విశ్వశింపవచ్చు రానురాను తెలుగు భాషపై సంస్కృతభాషాప్రభావం అంతకంతకీ ఎక్కువయి ఈనాడు కనీసం సగానికిసగం పదాలు తెలుగులోకి వచ్చేశాయి అలాగే ఎన్నోవందల ఉర్దూ పదాలు కూడా తెలుగులో కలిశాయి ఇది జీవభాషయొక్క లక్షణం అనేక ప్రాచీన భాషలు ఇతరభాషల ప్రభావానికి లోనయి తమ స్వరూపాన్ని పోగొట్టుకున్నాయి మరికొన్ని పూర్తిగా అంతరించాయి అయితే తెలుగుభాష మాత్రం ఇతరభాషాపదాలను స్వీకరిస్తున్నా తన సొంతపదాలను వదులుకోలేదు శాస్త్రీయ పరిభాషలో చెప్పాలంటే తెలుగులో వేర్వేరు భాషలపదాలు భౌతిక మిశ్రమం చెందాయేగాని రసాయనిక సంయోగం చెందలేదు ఈకారణంచేత మనం తెలుగు భాషయొక్క ఆదిరూపాన్ని ఇప్పటికీ చూడగలుగుతున్నాం నిజానికి కొన్ని అచ్చతెలుగు పదాలు ఌ ౡ ఋ ౠ వంటి అక్షరాలు ఈనాటి తెలుగులో అంతరించాయి కాని ఈవిధంగా వాడుకలోనుంచి తొలగిపోయిన పదాలసంఖ్యచాలాస్వల్పమనే చెప్పాలి అందుకనే సుమారు 900 సంవత్సరాల క్రిందటిదైన నన్నయభారతంలోని పదాలను ఈనాడూ మనం ఉపయోగిస్తుండడం

గమనించగలం ఈ తొమ్మిది వందల సంవత్సరాలలోనూ తెలుగుభాష వ్యావహారికరూపం ఇంచుమించు మార్పు అనేది లేకుండా ఉంటూవచ్చింది ఈ విషయాన్ని నిరూపించడానికి నన్నయకి ముందు ఆతర్వాత నన్నయకాలంనుంచీ ప్రతిశతాబ్దంలోనూ వ్యావహారిక తెలుగుభాషాస్వరూపం ఏవిధంగా ఉంటూవచ్చిందో తెలియజెప్పడానికి ప్రయత్నంచేశాను అందుకే ప్రతిశతాబ్దంలోనూ ఆశతాబ్దంలో వెలువడ్డ ముఖ్యమైన రచనలనుంచి కొన్ని కొన్ని భాగాలను ప్రస్తావించాను

ఇది పరిశోధనాత్మక గ్రంథం పరిశోధన అనేది అభేద్యమైన అనంతమైన సాగరం వంటిది ఎంత త్రవ్వితీసినా తరగని గని వంటిది పైగా పరిశోధన అంత సులభమైనట్టిదికాదు దీనికి ఎంతో ఓర్పు అవసరం ఎంతో కాలాన్ని ధనాన్నికూడా వెచ్చించవలసిఉంటుంది ఇంతచేసినా ఏపరిశోధనా కూడా సమగ్రం కానేరదు సత్యాన్వేషణలో ఇవన్నీ మైలురాళ్ళవంటివి ప్రతి పరిశోధకునికీ అంతకుముందు వారుచేసిన పరిశోధనలు ఎంతగానో ఉపకరిస్తాయి ఆదేవిధంగా నాకృషికూడా ఇతర పరిశోధనలకు ఉపకరిస్తుందనే నమ్మకం నాకుంది

పాఠకులలో సాధారణంగా కల్పనా సాహిత్యంపట్ల ఉండేటంతటి ఆసక్తి పరిశోధనా గ్రంథాలపై ఉండదు ఇందుకు కొంతవరకూ పరిశోధక గ్రంథాలలో ఉపయోగించే భాషకూడా కారణమని చెప్పవచ్చు ఈ అవరోధాన్ని తొలగించడానికి ఈ గ్రంథంలో మనం నిత్యమూ మాట్లాడుకునే వ్యావహారిక భాషనే ఉపయోగించాను ఇటువంటి గ్రంథాలలో కొటేషన్లను తెలిపేటప్పుడు ఆయా పేజీలలో దిగువన నంబర్లువేసి వ్రాయడం పరిపాటి ఇదికూడా ఆసక్తితో చదివించడానికి అడ్డంకే ఈ గ్రంథములో ఈపద్ధతికి స్వస్తిచెప్పి ఎక్కడికక్కడనే వాటిని పేర్కొనడం జరిగింది ఈ మార్పువల్ల గ్రంథం మొత్తం కథాగమనవేగంతో ఆసక్తిదాయకంగా సాగుతుంది

ఈగ్రంథంలో నేను పేర్కొన్న గ్రంథాల పత్రికల పేర్లు సంపూర్ణంకావు అనేక అవధులకు లోబడి వీలైనన్నిటిని పేర్కొనడం జరిగింది అందువల్ల ఈ విషయంలో ఎవరూ తప్పుపట్టుకోవలదని మనవి ఈ గ్రంథం వెలుగుచూడటానికి ముఖ్యకారణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖవారు చేసిన రు॥ 2500 ఆర్థికసహాయం అందుకు వారికి ప్రత్యేకంగా

V 1

కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను ఈ పుస్తకానికి కవర్ పేజీని ఎంతో అందంగా వేసిన ప్రముఖ చిత్రకారుడు శ్రీ యం కె సూరిబాబుకి అందంగా అచ్చువేసిన శ్రీ విజయ ప్రింటర్స్ వారికి పుస్తక రచనకు సహాయపడిన గ్రంథాల రచయితలకి వివిధ రీతులలో సహాయపడిన ఎంతోమందికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను ఈ గ్రంధంలోని గుణదోషాలను తెలియజేస్తే మారు ముద్రణలో సరిచేసుకోగలను

హైదరాబాద్-500 036
తేది 1-8- 980

విధేయుడు
కె. ఆర్. కె. మోహన్

# కృతజ్ఞతలు

ఈ గ్రంథప్రచురణ రూపుదాల్చడానికి ప్రధాన కారణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యామంత్రిత్వశాఖ వారు చేసిన రూ 2500 ల ఆర్థిక సహాయం ఇందు మూలముగా వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను

— రచయిత

# విషయసూచిక



# ఏది వ్యావహారిక భాష?

వ్యావహారిక భాష అంటే ప్రజలు నిత్యమూ, వాడుకలో ఉపయోగించే భాష అని అర్థం. భాషయొక్క ప్రధాన ప్రయోజనం భావాన్ని తెలియజేయడం దైనందిన కార్యక్రమాలలో ఈ ప్రయోజన సిద్ధిమాత్రమే లక్ష్యంగా ఉంటుంది కనుక వ్యావహారిక భాషకు, వ్యాకరణ నిబంధనలతో అవసరం ఉండదు ఇది ప్రజలచేత నిత్య వ్యవహారాలలో వాడబడే భాష గనుక దీనిని ప్రజల భాష అని అనవచ్చు ప్రజలనగానే అందులో అన్నిరకాల ప్రజలు-అన్ని వర్గాల ప్రజలు-అంటే విద్యాధికులూ - విద్యావిహీనులూ, వివేకవంతులూ - విచక్షణా శూన్యులూ, పండితులూ-పామరులూ, అక్షరాస్యులూ-నిరక్షరాస్యులూ - ఈ విధంగా యావన్మంది ప్రజలూ ఉంటారు కనుక వారిచేత ఉపయోగింపబడేదే వ్యావహారిక భాష అన్నమాట అయితే విభిన్న వర్గాల వివిధ ప్రాంతాల ప్రజలు ఉపయోగించే వ్యావహారిక భాషలో పదాలలో ఉచ్చారణలో పదముల కూర్పులో వాటిని ఉపయోగించే అర్థాలలో అనేక రకాలుంటాయి మరి ఇటువంటప్పుడు దేనిని వ్యావహారిక భాష అని అనడం? చదువుకున్న వారు మాట్లాడుతున్నప్పుడు "ఏమండీ ఎక్కడికి వెళ్తున్నారు?" అనో లేదా "ఏమోయ్ ఎక్కడికి వెళ్తున్నావు?" అనో అడుగుతారు అదే గ్రామికవర్గం వారయితే యాండి రోయ్ యాడ బోతుండావ్?" అని అడుగుతారు

ఇదే విధంగా ప్రాంతీయంగా చూస్తే 'తెలుసుకోవడం అనేమాటని వాడవలసి వచ్చినప్పుడు అక్కడికి పోయి విచారించండి" అని గోదావరి జిల్లాల వారంటే అక్కడికి పోయి కనుక్కోండి" అని కృష్ణా, గుంటూరు జిల్లాల వారంటే "అడకుపోయి అరుచుకోండి" అని తెలంగాణా ప్రాంతాలవారంటారు సర్కారు ప్రాంతంలో అరుచుకోవడం" అంటే కేకలు వేయడం ఇదేవిధంగా 'నా భార్యని తీసుకువచ్చాను" అని సర్కారు ప్రాంతం వాళ్ళంటే 'నా భార్యని తోలుకవచ్చాను" అని తెలంగాణా ప్రాతంవారంటారు "తోలుకురావడానికి అదేమైనా ఆవా గేదా?" అని సర్కారువారు నవ్వితే 'తీసుకురావడానికి అదేమైనా బజారు వస్తువా? అని ఎదురు నవ్వుతారు తెలంగాణావారు ఇదే విధంగా సర్కారు

ప్రాంతంలో బంగాళాదుంప అనే దానిని ఒంగోలు, నెల్లూరు, రాయలసీమ జిల్లాలలో ఉర్లగడ్డ" అనీ తెలంగాణాలో "ఆలుగడ్డ" అనీ అంటారు ఈ విధంగా ఒకే విషయానికి లేక వస్తువుకి వివిధ జిల్లాలలో, వివిధ ప్రాంతాలలో వేరువేరు పేర్లున్నాయి

ఈ విధంగానే భాష ఉచ్చారణలోకూడా జిల్లాజిల్లా ప్రాంతం ప్రాంతానికి తేడా ఉంది గోదావరి జిల్లాలవాళ్ళు దీర్ఘాలుతీస్తూ మాట్లాడితే, తెలంగాణా వారు మాటలను కురచచేసి మాట్లాడుతారు ఉదాహరణకి ఏం నర్సిమ్లూ ఎక్కడికి పోయినావ్? ఎమ్మేసినావ్?.." ఈ విధంగా ఉంటుంది

అల్లాగే ఇతరభాషల ప్రభావం కూడా ప్రతిభాష మీదా ఉంటుంది నెల్లూరు చిత్తూరు మద్రాసు చెంగల్పట్టు ఉత్తర ఆర్కాటు సేలం, కోయం బత్తూరు జిల్లాల తెలుగు తమిళ యాసతోనూ బళ్ళారి అనంతపురం కోలారు, బెంగుళూరు తుమ్కూరు జిల్లాల తెలుగు కన్నడ యాసతోనూ తెలంగాణా జిల్లాల తెలుగు ఉర్దూ యాసతోనూ ఉంటుంది ఇదిగాక క్రైస్తవులు మాట్లాడే తెలుగు ఇంగ్లీషును అనుకరించబోయి మరొకరూపం తెచ్చు కుంటుంది బైబిల్ తెలుగు సరేసరి మరి వీటిలోకల్లా ఏది సరియైన భాష అంటే అన్నీ సరియైన భాషలేనని చెప్పాలి ఒకరి భాష ఎక్కువ మరొకరి భాష తక్కువ అనుకోవడం పొరబాటు విభిన్నత్వమనేది వివిధ కారణాలవల్ల వస్తుంది భావవ్యక్తీకరణ అనే భాషా లక్ష్యాన్ని ఇవన్నీ సిద్ధింప జేస్తున్నవే కనుక అన్నీ సరియైన వ్యావహారిక భాషలే

ఇవన్నీ కూడా వ్యావహారిక భాషయొక్క విభిన్న రూపాలే వ్యావ హారిక భాష అంటే ప్రజలు దైనందినము ఉపయోగించే భాష అని అర్థం చెప్పుకున్నాము కనుక ఈ వ్యావహారిక భాష కాలంతో పాటు నిత్యమూ మార్పు చెందుతూ ఉంటుంది దేశంలో రాజభాష సంస్కృతం అయినప్పుడు అనేక సంస్కృత పదాలు నిత్యోపయోగంలోకి వచ్చాయి అల్లాగే ఉర్దూ, ఇంగ్లీషులు రాజభాషలైనప్పుడు వాటిల్లోని అనేక వందల పదాలు తెలుగులోకి వచ్చాయి ఈ విధంగా వ్యావహారిక భాష అనేది ఒక నిరంతర ప్రవాహం వలె, నిత్యమూ క్రొత్తక్రొత్త పదాలను స్వీకరిస్తూ, అనేకమైన పాత పదాలను వదిలి వేస్తూ అనేక మార్పులు చెందుతూ అభివృద్ధి చెందుతుండేటట్టిది

ఏది వ్యావహారిక భాష

పైన పేర్కొన్న విధంగా మన వ్యావహారిక భాష అనేది ప్రాంత ప్రాంతానికీ వర్గవర్గానికీ శతాబ్దం శతాబ్దానికీ, రకరకాల రూపాలు చెందుతూ వచ్చి ఈనాడు మనం వాడుతున్న తెలుగు భాషగా రూపొందింది అసలు ఇది ఆదిలో ఏ రూపంలో ఉండేది? కాలానుగతంగా ఎటువంటి మార్పులు చెందింది? ఏ విధంగా వికాసం చెందింది తోటి భారతీయ భాషలలోనూ, అంతర్జాతీయ భాషలలోనూ దీని స్థానం ఎటువంటిది? ఈ విషయాలన్నీ కూడా కూలంకషంగా చర్చించు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది

# ప్రాచీన భారతదేశంలో దేశభాషల పరిస్థితి

ప్రపంచ సారస్వతంలోనే ప్రప్రథమ గ్రంథం ఋగ్వేదం పరిమాణం లోనూ, ప్రమాణంలోనూ దానికదే సాటి మన హైందవుల విశ్వాసం ప్రకారం వేదాలు సృష్ట్యాది నుంచీ ఉన్నాయి అవి అపౌరుషేయాలు తర్వాత వెలువడినవి సంహితలు, బ్రాహ్మణాలు ఉపనిషత్తులు అటుపైనవి పురాణాలు

మన హిందూ సిద్ధాంతం ప్రకారం, సృష్టి జరిగి 195, 58, 85 075 (1978 నాటికి) సంవత్సరాలయింది (ఈ సంఖ్య ఆధునిక వైజ్ఞానిక శాస్త్ర రీత్యా సరిపోవడం గమనార్హం) అప్పటి నుంచీ కూడా వేదాలున్నాయని మన విశ్వాసం మన విశ్వాసం ఇల్లా ఉంటే, పాశ్చాత్య సిద్ధాంతాల ప్రకారం, వేదాలు క్రీ పూ 5000 సం॥ లోపువి వాదనమేరకు, ఇది యదార్థమని మనం విశ్వసించినా అప్పటికి అంటే ఏడువేల సంవత్సారాల క్రిందటికే సంస్కృతభాష వేదాంలో ఉన్నంతటి అత్యున్నత ప్రమాణాన్ని అందుకో గలిగిందంటే అది అప్పటికే అతి పురాతనమైనదనే విషయం నిర్వివాదం

వైదిక సాహిత్యం, పురాణ సాహిత్యం-ఇవన్నీ దా గీర్వాణ భాషలోనే ఉన్నాయంటే, దాని అర్థం ప్రాచీనకాలంలో మన దేశంలో ఇతర భాషలు లేవనికాదు బుద్ధుని కాలంనాటికి అంటే 2500 సం॥లు క్రిందటకే, ఈ క్రింది లిపులు మన దేశంలో చలామణిలో ఉండేవి అవి మొత్తం అరవై నాలుగు.

| | | |
|---|---|---|
| బ్రాహ్మి | లూన | విక్షేప |
| ఖరోష్ఠి | హూన | విక్షేప |
| పుష్కరసారి | మధ్యాక్షర విస్తర | ప్రక్షేప |
| అంగ | | సాగర |
| వంగ | పుష్ప | వజ్ర |
| మాగధి | దేవ | లేఖప్రతిలేఖ |
| మంగల్య | నాగ | అనుద్రుత |
| అంగులీయ | యక్ష | శాస్త్రావర్త |
| శకారి | గంధర్వ | గణనావర్త |

| | | |
|---|---|---|
| బ్రహ్మవలి | కిన్నర | ఉత్క్షేపావర్త |
| పారుష్య | మహోరగ | పాదలిఖిత |
| ద్రావిడ | అసుర | ద్విరుత్తర పదసంధి |
| కిరాత | గరుడి | యావద్దశోత్తర |
| దాక్షిణ్య | మృగచక్ర | మధ్యాహారిణీ |
| ఉగ్ర | వాయసరుత | సర్వరుత సంగ్రహిణీ |
| సంఖ్యా | భౌమదేవ | విద్యానులోమ విమిశ్రిత |
| అనులోమ | అంతరిక్షదేవ | ఋషిత పస్తప్త |
| అవమూర్ధ | ఉత్తర కురుద్వీప | రోచమాన |
| దరద | అపరగోదానీ | ధరణీప్రేక్షిణి |
| ఖాష్య | పూర్వవిదేహ | గగన ప్రేక్షిణి |
| చీన | ఉత్క్షేప | సర్వౌషధి నిష్యంద |

ఈ వివరాలన్నీ 2300 సం ల క్రిందటి బౌద్ధ గ్రంథమైన లలిత విస్తర మహా పురాణంలో ఉన్నాయి అప్పటికే 64 లిపులు అమలులో ఉండి ఉంటే వాటికి సంబంధించిన భాషలు అసంఖ్యాకంగా ఉండి ఉండాలి కదా అయితే ఆ మాండలిక భాషలన్నీ సంస్కృతంవలె బాగా అభివృద్ధి చెందినవి కాక పోవడంవల్ల అయా భాషలలో గ్రంథాలు ఇంచుమించు వెలువడలేదు పైగా ఆనాటటి విద్యాంసులు గ్రంథస్థం చేయదగ భాష కావలం సంస్కృతం ఒక్కటేనని అది దేవ భాష అయినందువల్ల దానికా అర్హత ఉందనీ భావిస్తుండడంతో, ఆ భాషలలో గ్రంథాలు వ్రాసే ప్రయత్నంజరుగలేదు ఫలితంగా దేశభాషలన్నీ కేవలం దైనందిన వ్యవహారంలో ఉపయోగించేవిగా మాత్రమే ఉంటూ వచ్చాయి

అయితే బుద్ధుని కాలంలో గ్రంథరచనలో ఒక విప్లవాత్మకమైన మార్పు వచ్చింది బుద్ధుని బోధనలను ఆయన శిష్యులు, అశోకునివంటి చక్రవర్తులూ వాటిని జన సామాన్యాని కంతకి తెలియజేయాలనే సంకల్పంతో, దేశంలో వాడుకలో నున్న పాళీ వంటి దేశ భాషలలో గ్రంథస్థం చేయుడం శాసనములపై చెక్కించడం ప్రారంభమయింది దీనితో అంతవరకూ, ఇంచుమించు కేవలం సంస్కృతానికే పరిమితమైనట్టి గ్రంథరచన వ్యావహారిక భాషలకి కూడా విస్తరింప జేయబడింది దీనితో వ్యావహారిక భాషలు గ్రంథాలకి ఎక్కే భాగ్యానికి నోచుకో సాగాయి

అంతవరకు గ్రంధరచన సంస్కృతంలోనే చేయబడడానికి మరొక ముఖ్యకారణముంది నాటి భారతదేశంలో అంగ, వంగ, కళింగాది ఛప్పన్న దేశాలుండేవి. కాని ఈ దేశాలన్నిటిలో కొన్ని భాషలు వాడుకలో ఉండేవి సామాన్య ప్రజలందరూ ఈ భాషలలోనే వ్యవహరిస్తుండేవారు అయితే ప్రతి దేశంలోను, రాజభాష విద్వద్భాష మాత్రం సంస్కృతమే అయ్యుండేది సంస్కృతంలో వ్రాయగలవారే కవిగా చలామణీ అయ్యేవారు వారికే సకలగౌరవాలూ ఉండేవి ఒకవేళ ఏకవియైనా ధైర్యంచేసి స్థానిక భాషలో వ్రాస్తే, అతడు చాలా చులకనగా చూడబడేవాడు దానికితోడు దేశ భాషలు కూడా సంస్కృతం వలె గ్రంధ రచనకి తగినంతగా అభివృద్ధి చెందినవి కావు ఇటువంటి పరిస్థితులలో ఏ కవియైనా సంస్కృతంలో వ్రాస్తేనే అతనికి యావద్భారతలో ఖ్యాతి లభించేది అంతేకాక ఆ కాలంలో సంస్కృత పండితులు చీనా (China) పారసీక (Persia) ఐగుప్త (Egypt) యవన (Greece) రోమక (Rome) వైజయంత (Byzan ine) వంటి దేశాలలో ఉండేవారు ఆ రోజుల్లో ఈ దేశాలన్నీ భారతదేశంలో అన్నిరంగాలలోనూ సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవి అందువల్ల సంస్కృతంలో లిఖించబడిన గ్రంధాలకు ఆ విదేశాలలో కూడా విశేష ప్రచారముండేది అదే ఒక గ్రంధం, ఏదో ఒక దేశభాషలో వ్రాస్తే, దానికి కేవలం ఆ భాషా ప్రాంతంలో తప్ప ఇతర చోట్ల ప్రచారం లభించేది కాదు పైగా ముద్రణ సౌకర్యాలు లేని ఆ కాలంలో ఎంతో పరిశ్రమ చేస్తేనే కాని, తయారుకాని గ్రంధాలను, దేశవ్యాప్తమైన సంస్కృతంలోనే వ్రాయడానికి, పండితులు సహజంగా అభిలషించే వారు "బృహత్కథ" రచింపబడిన "పైశాచీ" వంటి భాషలలో రచనలు లేకపోలేదు కాని పైన తెల్పిన కారణాలవల్ల అత్యధిక భాగం సంస్కృతంలోనే వ్రాయబడుతుండేవి. అయితే అరుదుగా మాత్రం సంస్కృత కావ్యాలలో దేశభాషలు చోటు చేసుకుంటూండేవి ఉదాహరణకి కాళిదాసుని అభిజ్ఞాన శాకుంతలం లో మహారాష్ట్రి పైశాచివంటి కొన్నిభాషలు, కొన్ని పాత్రలచేత పలికించ బడినాయి

ఆ కాలంలో ప్రతిదేశ భాష కూడా ఇటువంటి పరిస్థితులనే కలిగి ఉండేది. అంటే అర్థం దేశభాషలు అభివృద్ధి చెందకుండా ఉండకుండా ఉన్నాయని కాదు అవి అంతకంతకు అభివృద్ధి చెందుతూనే వచ్చాయి కాని వాటికి కావ్య గౌరవం మాత్రం ఎన్నో శతాబ్దాల తరవాతగాని దక్కలేదు

# తెలుగు శాసనములు

పై అధ్యాయంలో వివరించిన పరిస్థితులన్నీ తెలుగు భాషకు కూడా వర్తిస్తాయి తెలుగు భాష లేక ఆంధ్రభాష భారతీయ భాషలలో – అమాటకి వస్తే ప్రపంచ భాషలలోనే అతి పురాతనమైన భాషలలో ఒకటైనప్పటికీ దుర దృష్టవశాత్తూ క్రీస్తుపూర్వం దాని స్వరూప స్వభావాలు ఎల్లా ఉండేవో సరిగ్గా తెలుసుకోగల ఆధారాలు లభించలేదు దీని విషయమై సమగ్రమైన పరిశోధన జరపడం అవసరం

ప్రాచీన కాలంలో ఆంధ్రదేశంలో ఆవిర్భవించిన గ్రంథాలలో అధిక భాగం సంస్కృతంలోనే ఉండడ వల్ల లేక ఆంధ్ర కావ్యాలనే వాటిల్లో అధిక భాగం సంస్కృతంతో నిండియుండడంవల్ల ఆనాటి ఆంధ్రదేశపు సాంఘిక వ్యవస్థను తెలుసుకునే అవకాశం లభిస్తోందే కాని ఆనాటి వ్యావహారిక భాష తీరుతెన్నులు తెలుసుకోవడం సులభసాధ్యంగా లేదు ఆనాటి శాసనాలుకూడా సంస్కృతంలో ఉండడంవల్ల, వాటిద్వారా కూడా వ్యావహారికభాషకు సంబం ధించిన విషయాలు తెలియడంలేదు

క్రీ శ 575 సం॥ ముందువరకూ దొరికిన శాసనాలన్నీకూడా సంస్కృతంలోనే ఉన్నాయి అయితే అదృష్టవశాత్తూ రేనాటి చోళరాజయిన ఎఱికల్ ముత్తురాజుయొక్క ఎర్రగుడిపాడు శాసనం లభించింది ఈ ఎర్రగుడిపాడు గ్రామం కడపజిల్లా కమలాపురం తాలూకాలో ఉంది క్రీ శ 575 సం॥ నాటి ఈ శాసనం మనకి లభించిన మొట్టమొదటి తెలుగు శాసనం అవడంవల్ల దీనికి ఎంతో ప్రాముఖ్యత ప్రత్యేకతా ఉన్నాయియి అందులో ఇల్లా ఉంది.—

—"స్వస్తిశ్రీ ఎఱికల్ముత్తురాజుల్ల కుణ్డికాళ్ళ వివబుకను ఇచ్చిన పన్నప దుజయరాజుల ముతురాజులు వవ్రియ ముత్తురాజులు వల్లవ దుకరాజులు సాక్షికాను ఇచ్చి పన్నప్స కొట్టంబున పాఱకు కుణ్డికాళ్ళకి ఇచ్చిన పన్నప ఇరవది యది వాఱ్కు మఱున్తుఱ్కు వేల"

దీని అర్థమేమిటంటే ఎఱికల్ ముత్తురాజు రాజ్యంలో కుండికాళ్ళ

అనేవాని ప్రోత్సాహంతో నన్నన మేర భూమిదాన మివ్వబడింది దీనికి దుజయ రాజుల ముత్తరాజులు నవప్రియ ముత్తరాజులు వల్లవదుక (యువ) రాజు సాక్షులు ఈ నన్నప కుండికొళ్ళుల్ 24 మరుంతుర్ల మేర నేలను కొట్టంబులోని పాలకు ఇచ్చినాడు.

కుండికొళ్ళు=కుండిపారా. అనే సంసత్కృత పదానికి అనువాదం కావచ్చునని ఈయన భాద్దురు అయ్యంగర వచ్చని కొందరు పరిశోదకుల ఊహ నివబుకను=నెపముగాను = నిమిత్తం పల్లవ దుకరాజు = పల్లవ యువరాజు."

దీని తర్వాత మనకి దొరికిన ముఖ్యమైన రెండవ తెలుగు శాసనం, 7వ శతాబ్ది ఉత్తర భాగం నాటిదైన, తూర్పు చాళుక్యుల రాజైన కుబ్జ విష్ణువర్ధనుని వంశంలోని మంగిదొగరాజు వేయించిన లక్ష్మీపురం శాసనం ఈ లక్ష్మీపురం కృష్ణాజిల్లాలోని దివి తాలూకాలో ఉంది అందులో ఈ విధంగా ఉంది—
"స్వస్తిశ్రీ మగిదొగరజుల ముద్దు విట్రజుల ప్రతమ రాజ్యంబున క్రదువంల ఇచ్చిన రెన్డువటా మిరియమ్బు చోళ్గఙ ఱెంగరి పెదకిన రెన్డువట్టి పదేన్డంబు అడ్లువట్టు దుగ్గాదేవి వేలయు ఉఱువుటురి దోశరెన్డుట్టియు కూఱ్బు ఈ రెన్డుటి నిచువరు కశరేని బారనాసి దేగవిలాకు వేడ్లు ముపేశుఱవుగా వేవురు పఞ్ను చమ్పిన చన్నంగు

దీని అర్థమేమిటంటే తూర్పు చాళుక్యరాజైన మంగి యువరాజు రాజ్యం చేస్తుండగా, ఆయన క్రింది అధికారి అయిన విట్రాజు రాజ్యంలోని కదువండ్లుల గ్రామంలో మిరియంపు చోళజ అనే వ్యక్తి కోసం ఱెంగణి అనే వ్యక్తి పదిహేను తూముల అక్క వి త్తనాలు పట్టే రెండు పట్ల భూమిను పొందాదు ఈ భూమికి తూర్పుటెల్ల దురాదేవినేల ఉఱువుటూరి బోల రెండుట్టే (రెండు పట్ల భూమి)ని దీనిని పాడు చేసేవారు వారణాసిలో వేయి కపిలగోవులను చంపి వేయి గుళ్ళను వేయి చెఱువులను పాడు చేసిన, వేయి మంది బ్రాహ్మణులను చంపిన పాపం అనుభవిస్తారు

దీని తర్వాత 1065 నాటి అనగా నన్నయ కాలంనాటి మరొక శాసనం పరిశీలిద్దాం ఇది రాజరాజ నరేంద్రుని సవతి సోదరుడైన విజయాదిత్యుని

కుమార్తె సోమలదేవి దాక్షారామంలో వేయించింది అందులో ఇల్లా ఉంది.

(ఆ) "సంల సకలమహీశమకుటల సద్రత్న
కిరణరుచి విరాజి చరణుణ్ణయిన
నిజభుజ ప్రతాపి వెలయిత దేవని
కూన్తు వరియె పోల్పం గాన్త లెన్డు॥"

ఆ తర్వాత క్రీ శ 1130 ప్రాంతంలో మన్మమంత రాజనే రాజు వేయించిన శాసనం చూద్దాం అందులో ఇల్లా ఉంది

(కం) "సూరి కవిస్తుతుణ్ణనఘుండు
చారు చతుర్థాన్వ యాబ్ధిచంద్రుణ్ణు గులని
స్తారకుణ్ణు సుజన విధి రిపు
వారణ గజరిపుణ్ణు బుద్ధవమ్మగా జనించెను

ఇటుపైన క్రీ శ. 1147 ప్రాంతపు రెడ్డి రాజుల నాటి శాసనం ఒకటి పరిశీలిద్దాం ఇది గుంటూరుజిల్లా, నరసారావుపేట తాలూకా, కొణిదెన గ్రామంలో ఉంది అందులో ఇల్లా ఉంది-

"పొత్తపి చోడ మహారాజులు యేలెడి భూమియై కమ్మనాంటి రాచ కొడుకులు మందడ్లు, మూకనాయకులు, మొట్టవాడ గుంటికర్త రాచకొడుకులు, దేవట్ల మూకనాయకులునై కూడి శకవర్షంబులు ౧౦౬౯ సంక్రాంతి నాడు శ్రీకొట్యదొన కేశవదేవరకు విచ్చిన కావ్కి యూరరూకయు ఉల్వరి పాధి కయు విచ్చితిమి"

(ఊరరూక, ఉలపకిపాది అనునవి కొన్ని పన్నులు)

మరొక్క శాసనం చూద్దాం ఇది క్రీ. శ 14 0లో శ్రీనాథుడు స్వయంగా రచించిన పెదకోమటి వేమ భూపాలుని శాసనం అందులో ఇల్లా ఉంది

శాకాబ్దములు సహస్రము
ను మున్నూంట ముప్పది యొ
క్కండుమనైన శవ్యసంఖ్య వలలు

వికారి సంవత్సరంబున ఫాల్గు
ణంబున బహుళ పక్షంబు విదియ
శుక్రవారంబున శుభముహూ
ర్తంబున శ్రీసావ్యవాటి పురాధి స
తియుం గ్రిష్ణవేణి జలక్రీడా వినో
దుండు నగునన్న భూపాలునకు
ంగుంటూరి, పిరనారాయణుం
డు పేమ విభుని దేవి చూరి సము
నికురంబ సారమాంబ జగము
లనుతింప సంతాన సాగరాఖ్య సర
తటాక ప్రతిష్ఠోత్సవం బొనర్చిన. బాహ్మ
ణీయమునాది సకల పావన నదీ
విమల తీర్థాన్విత పవిత్రతంబు. స
కలదేశ స్థాయి కనకాళి బాలేందు
కౌముదీ సంఫుల్ల కైరవంబు బ
హు మహా పరివాహ సార్థో ధరద్వా
స ఘుమ ఘుమాయిత దిశాగో
లకంబు, జల పూరణి పేక సమధిక్
తావేక సవదిని కావ్యగావ్య క్రమంబు
బంసదురు మత్స్య కచ్ఛపముల కుళీర
తిమి తిమింగల విక్రమాక్రమ విహార
తరళ తరతుంగభంగ కదంబ చుంబి
తాభ్ర వీథి సంతాన మహాపయోధి

పై ఆరు శాసనాలూ క్రీ శ 575 నుంచి క్రీ శ 14 0 వరకుగల ఆరు వివిధ కాలాలకు సంబంధించినవి ఈ వెయ్యి సంవత్సరాలలోనూ, తెలుగు భాష ఏఏ విధంగా ఉండిందో ఏయే విధంగా అభివృద్ధి చెందిందో పరిశీలిద్దాం

ఎరికల్ ముత్తురాజు శాసనంలో (క్రీ శ 575) 'వినచు', 'దుకరాజు' వంటి ఈనాటి వ్యావహారిక అం ధ భాషలో లేనట్టి పదాలు కనిపిస్తాయి ఒత్తులు

కూడా ఈనాటి భాషలో ఉన్నట్లుగా లేకపోవడం గమనించవచ్చు కుణ్డికాళ్ళు (దుంపికాళ్ళు) వాల్గు (వాలుగు) తుఱుమ్ముఖ్ఖు (తుమంతముకు) వంటి మాటలను ఈనాటి తెలుగులో పైన బ్రాకెట్లలో వ్రాసినట్లుగా వ్రాస్తాం ఱ ప్రయోగం కూడా ఎక్కువగా కనిపిస్తుంది

రెండవదైన లక్ష్మీపుర శాసనంలో కూడా (క్రీ శ 7వ శతాబ్దం) భాష అర్థం కాకుండా చాలా జటిలంగా ఉన్నట్లు గమనించగలం ఇందులో ఇంచుమించు ప్రతి మాటకూడా ఈనాటి తెలుగులో లేకపోవడం శాసన పాఠం అర్థం కాకుండా ఉండడం గమనించగలం. ఇందులో కూడా ఒత్తులు ఇవ్వడం ఱ కార ప్రయోగం మొదటి శాసనంలో లాగానే ఉన్నాయి

నన్నయకి ముందు కాలంలో వివిధ కాలాల్లో చెక్కబడినట్టి ఈ దిగువ శాసనాలలోని పద ప్రయోగాలు స్థూలంగా పరిశీలిద్దాం

నెల్లూరు జిల్లా భైరవ కొండ గుహా శాసనంలో "సేఱుగుంత అచాఱ్ఱు పణికేసిరి" అనిఉంది అంటే 'వేల గుంట ఆచార్లు పనిచేసిరి (చెక్కిన) అని భావం

కందుకూరు శాసనంలో "ప్రభు రామున్డుక్నొచె" అని ఉంది క్నొచదం' అంటే క్రొచ్చదం- క్రుచ్చదం- అంటే చెక్కడ అన్నమాట.

కడపజిల్లా పెద్ద ముడియం శాసనంలో "క్లొచిన వాన్డు పెన్న వడ్డచి . కువ్ దమ్మవడ్డచి" అని ఉంది వడ్డచి అంటే వడ్డదారు- అంటే చెక్కేవారు అన్న మాట ఈ శాసన కాలం నాటికి క్నొచదం క్లొచదం గా మారిపోయింది.

ఈపైన పేర్కొన్న శాసనాలన్నీ నన్నయ్యకి పూర్వం అంటే 11వ శతాబ్దం పూర్వం ఉన్నట్టి తెలుగు భాషా స్వరూపాన్ని చూపించునట్టివి. నన్నయకి పూర్వం ఇంత జటిలంగా ఉన్న తెలుగు భాష మరొక్క నాలుగు వందల సంవత్సరాలలో ఎంత సరళంగా ఎంత సుందరంగా మార్పుచెందాదో ఎంత త్వరితంగా అభివృద్ధి చెందిందో పైన పేర్కొన్న 4,5 6 శాసనాలలో గమనించవచ్చు

నన్నయ భారతాన్ని ఆంధ్రీకరించినవాడు అయన భారతంలో సంస్కృత పదజాలం హెచ్చు. ఈ సంస్కృత ప్రభావం అనాటి వ్యవహారిక తెలుగు

భాషపైకూడా బలీయంగా పడిందని భావించవచ్చు ఎందుకంటే పైనపేర్కొన్న నన్నయ్యకి పూర్వపు శాసనాలలో అచ్చ తెలుగు పదాలు అత్యధికంగా ఉండగా, పైన పేర్కొన్న మూడవదైన నన్నయ కాలపు (క్రీ శ 1065)దాక్షారాను శాసనంలో సంస్కృత పదజాలం అత్యధికంగా ఉండటం గమనించవచ్చు పైగా ఇది ఆటవెలది లో రచింపబడడం విశేషం

పై వాటిలో నాలుగవదైన, క్రీ శ 1130 నాటి మన్మమండరాజు శాసనంలో కూడా సంస్కృత పదజాలం అత్యధికంగా ఉన్నట్లు గమనించవచ్చు ఇదికూడా కందపద్యం గా రచింపబడడం విశేషం

పై రెండింటి శాసనాల ద్వారా సంస్కృత భాషయొక్క ప్రభావంతో పాటు, ఛందోబద్ధ కవిత్వాన్ని గ్రంధాలలోనేకాక శాసనాలలో కూడ ఎక్కించే ప్రయత్నం గమనించవచ్చు

ఇటిల్లా ఉండగా పైన పేర్కొన్న వాటిలో ఐదవదైన రెడ్డి రాజుల కాలంనాటి (క్రీ శ 1147) శాసనంలో ఇంచుమించు అంత అచ్చ తెలుగు పదాలే ఉండడం గమనించవచ్చు కమ్మనాంటి (కమ్మనాటి) రాచకొడ్కుల (రాచకొడుకులు) మందడ్లు (మందడులు) దేవట్లు (దేవటులు) కావిక (కామక) వంటి మాటలు కురచ వ్రాయబడి (ద్విత్వం ఇయ్యడంవల్ల) ఈనాటి తెలంగాణా ప్రాంతపు తెలుగు స్ఫురింప జేస్తాయి

ఇది ఇంచుమించు నన్నయకి సమకాలీన శాసనమే అయినా అందులో అచ్చ తెలుగు పదాలుండడం అదే కాలానికి చెందిన ద్రాక్షారామ మన్మమండ రాజు శాసనాలో సంస్కృతమయిమై య్యుండడ గమనిస్తే సంస్కృత ప్రాబల్యం ఆంధ్రదేశంలో కొన్ని ప్రాంతాలలోనే వ్యాపించిందను కోవచ్చు భారతాన్ని ఆంధ్రీకరించిన నన్నయ జన్మభూమియైన గోదావరీ మండలంలోనే సంస్కృతాధిక్యంగల శాసనాలుండడం గమనార్హం

అయితే సంస్కృత ప్రాబల్యం అంతకంతకు ఎక్కువయి ఆంధ్ర దేశం అంతటా తదుపరి శతాబ్దాలలో వ్యాపించిందని మనం పైన పేర్కొన్న వాటిల్లోని ఆరవ శాసనం అయిన శ్రీనాధ విరచితమైన పెదకోమట వేమ భూపాలుని శాసనం ద్వారా గమనించవచ్చు. (క్రీ శ 1410) ఈ శాసనంలో

కూడా అత్యధికభాగం సంస్కృత పదాలతో నిండినట్టిదే  పైగా ఇది కూడా కవితాక్రితిలో వ్రాయబడడం కూడ గమనార్హం అన్నిటినీ మించి ఈ శాసనంలోని ఒత్తులూ అక్షర పద ప్రయోగాలు – ఇవన్నీ ఈనాడు మనం ఉపయోగిస్తున్న వ్యావహారిక భాషని ఇంచుమించు పోలి ఉండడం

ఈ తర్వాత వచ్చిన శాసనాలలోని భాషలో ప్రత్యేకమైన మార్పులు ఇంచుమించు లేవనే చెప్పవచ్చు అంటే వేయి సంవత్సరాలలో అతివేగంగా మారుతూ వచ్చిన తెలుగు భాషకి, భాషలోనూ, లిపిలోనూ కూడా స్థిరత్వం ఏర్పడడం ప్రారంభమయిందన్న మాట

# శాసనపత్రాలు

శిలలపై చెక్కే శాసనాలలో స్థలాభావంవల్ల విషయం ఎప్పుడూ స్వల్పంగానే ఉంటుంది అందువల్ల మన పరిశోధనకి ఇంకా అనేక విషయాలను, తరచిచూస్తేనే కాని, సాఫల్యం ఉండదు శాసనాలను శిలలపైనే కాకుండా పత్రములపై వ్రాయించడము కూడా ఉంది అట్టిదే కౌలుపత్రాలు ధర్మపత్రాలు, దానపత్రాలూ మొదలైనవి ఇట్టివాటిలో కొన్నిటిని పరిశీలించి ఆయా కాలాలలోని వ్యావహారికాంధ్ర భాష ఎల్లా ఉండేదో తెలుసుకుందాం

మోటుపల్లి గుంటూరు మండలంలోని ప్రాచీన రేవుపట్టనము ఆ రేవుకి ప్రపంచంలోని అనేక దేశాలనుండి వర్తకులు వస్తుండేవారు క్రీ శ 1358లో అనపోతారెడ్డి అక్కడికి వచ్చే వర్తకులకు, సుంకముల వివరలను తెలియజేసే శాసనాన్నొక దాని తీరములో స్థాపించాడు అందులో ఇల్లా ఉంది-

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౨౮౦ అగు నాటి విళంబిన సంవత్సర శ్రావణ శుద్ధ మంగళవారం స్వస్తిశ్రీమతు అనపోతయరెడ్డింగారు మోటుపల్లి కాపు వచ్చిన వ్యవహారాలకున్ను వ్యవహారం వచ్చి కరపట్టాల దీపాంతరాల వ్యవహారాలకున్ను యిచ్చిన ధర్మశాసనం

యీ మోటుపల్లికి యెదరు కాపతనానికి వచ్చినాను వారిని మన్నించి పెద్ద కానికె పెట్టువారము వారికి భూమితోమి కాంచి యిచ్చు వారము వారు యెప్పుడు మరివొక తావుకు పొయ్యేమన్నామ కావని పట్టక అనిపి పుచ్చు వారము యేవూరి వరకు తెచ్చినాను తమ విచ్చలవిడి నమ్మవలసినట్టు వరుకు కొనువారి కాని పోగాపునకు ఏల్ పని పర్కు అడపట్టేము చీరాను, గంధము, పవడము పట్టి వ్యవహారాలకున్ను అపుత్రికమున్ను సుంకాదాయము మానితిమి బంగారు సుంకము మానితిమి గంధముయొక్క బది సుంకము పూర్వ మర్యాదలలోను మూటను ఒకటి మానితిమి యీ వరకులకున్ను మెట్టుసుంకాలు పూర్వ

మర్యాదలు క్రమానే కొనసాగిస్తాము యీ క్రమానకు సర్వమైన వారున్ను విశ్వసించెదరు దేవరవారికి అభయ హస్తమిస్తిం

ఇది శిలాశాసనమైనా వ్యాపార సంబంధమైనది కావడంవల్ల, పత్రములను గూర్చిన అధ్యాయములో ఉండడమే సముచితమని గడచిన అధ్యాయములో వ్రాయక, ఈ అధ్యాయములో వ్రాయడం జరిగింది

దీని తర్వాత పెమ్మసాని తిమ్మానాయుడు అను కమ్మదొర క్రీ శ 1644లో ఒక వైష్ణవాచార్యునకు వ్రాయించి ఇచ్చిన శాసనపత్రాన్ని పరిశీలిద్దాం అందులో ఇల్లా ఉంది -

తాతాచార్యుల ప్రపౌత్రులైన తిరుమలబుక్కపట్నం కుమార తాతాచార్యుల వారికి మునన్ని గోత్ర పెమ్మసాని తిమ్మానాయనింగారు వ్రాయించి యిచ్చిన దేశ సమాచారపత్రిక-పూర్వం మీ తిరుమాళిగెకు కృష్ణదేవరాయల వాటినుంచి నడిచే దేశ సమాచార దేశం మ్లేచ్ఛాక్రాంతమై పోయినందున మా తిరుమాళిగెకు నడిచే గ్రామాదులు వర్షాశనములు మాకు నడిపించమని ఆజ్ఞ వేమిస్తిరి గనుక తమ సన్నిధిలో మేము పంచసంస్కారములు అయ్యే సమయమందు మా గోలుగొండ పాదుషావారు మనసబు యిచ్చిన గండికోట తాలూకా ౪ లక్షల ౩౦ వేల సీమకు హరిసేవ గురుసేవ ముద్రకానికె గుడికట్నం బసివి ముద్ర తప్పు వొప్పుదండన ఖండన సదుసావాజం మొదలైన దేశ సమాచార సహాతమకు సమర్పిస్తిమి "

మరొక్క ముఖ్యమైన కౌలు పత్రం పరిశీలిద్దాం దీనిని క్రీ శ 1633 నుండి 1673 సం॥ వరకు తంజావూరు నేలిన ఆంధ్ర నాయకుడు విజయరాఘవుడు బలాందులకు (డచ్చివారికి) వ్యాపార సాహారాల నిమిత్తం వ్రాయించిచ్చారు ఈ పత్రం తెలుగులో ఉండడం గమనార్హం వెండిరేకుపై వ్రాయబడిన ఈ పత్రం ప్రస్తుతం బిటావియ మ్యూజియంలో భద్రపరుచబడి ఉంది అందులో ఇల్లా ఉంది "స్వామీ సాక్షి - తప్పేది లేదు శ్రీరామ దిశంచి సంవత్సర మార్గశిర శు ౧౩లు శ్రీమతో అచ్చుత శ్రీ విజయరాఘవ నాయనయ్య వారు వొలాందారికు లాప్పంగుసు అమరాల్కు యిచ్చిన కౌలు నమ్మిక శాసనము తమ

కుంపినయ్య వర్తక ప్రవర్తకం నాగపట్నం రేవున నడపించు కొనే మనిస్సీ అందుకు కౌలు కట్టళ్లు కట్టడ కాయవలెనని చిన్నయ్య శెట్టివారు మాతో చాలా మనవి రూపంగా విన్నపం చేసుకొన్నారు కాబట్టి ఆశ్రితున్నే తాము నాగపట్నా నకు వచ్చి వర్తక ప్రవర్తకం నడిపించు కొనేది తమకు పరంగి వారి వశాన వున్న కోటాను కట్టడసేసి వారియిండ్లు ముంగిళ్లున్ను కట్టడి చేసినారము ఇది గాక పరంగివారి కాపితానికిన్ని వాయిల్‌వశ్ళ గుళ్ళకున్ను తోడపరంగి నడచిన గ్రామాలు పుత్తూరు గ్రామం ముట్టం గ్రామం పోర్చు వాళ్చేరి గ్రామం ఆంతోని పెంట గ్రామం కరుపేప్పంగాడు గ్రామం అలిందక మంగళం గ్రామం పంగ మంగళం గ్రామం విరుత్తిన మంగళం గ్రామం మంజెకొల్లై గ్రామం నరియం గుడ్డి గ్రామం అంతు గ్రామాలు ౧౦ ఈ పది గ్రామాలున్ను తమకు కట్టడిచేసినారం గనక ఆ గ్రామాలు ఎంటి పేరింటక నేపుట్టాప్తికి నగరికి తాము ఎంటి పేరిట కామక యిచ్చుక రాగల వారు ఇదిగాక తాము నాగపట్నం రేవున ఎక్కించే సరకు చప్పట్లు కొంత దాకలు దినస ధాన్యాదులకున్ను దించే సరుకు సప్పట్లకున్ను ఎగుమతి దిగు మతి తేరువ సర్వమాన్యంగా కట్టడచేసి నారము తమ కంపెనీ వారల్కు అర సాల మరిసాల లేకుండా తమదిగానే కట్టడి చేసినారము తమ వర్తకులేమి మనుష్య మాత్రులేమి విలువ నాలువలు సొమ్ము సమ్మంధాలు ఎట్టుకొని నగరి గ్రామాంతరాల పారివచ్చివున్నట్టాయనా వార్ని సీవార్ని సొమ్మున్ను తమకే సప్పగించ గలవారము మా సీమలో తాము వర్తక ప్రవర్తకము తమకు సరి పోయిన దారిని నడిపించు నోతండ్లుక్కల్లో నగరి చిల్లరళ్లు నడపకుండా నున్ను కట్టడ సేసినారము తమకు ఇచ్చిన పరింగివారి గ్రామాల్లో వుండే కాంపుల పట్లనేమి నాగ పట్నాన తమ వర్తకులై వుండేవారి పట్లనైతేనేమి నగరి నుండిన్ని చిల్లరళ్లు నడవకుండా నున్ను తమ మనుష్యులు నాలు దిక్కులకు తమ్మగాళ్లు కొంచ పొయ్యేవార్ని సుంక సూత్రాలు లేకనున్ను కట్టడ చేసినా రము యీ ప్రకారం కవులు కట్టకచేసినారము గనక యీ బద్ధతి నాంటపుత్ర పౌత్ర పారం పర్యంగా నడిచేటట్లు కట్టడ చేసినారము గనుక యిందుకు లేక మైనా తప్పక తమ పట్ల నడిపించుక వచ్చేమన చిన్నన్న శెట్టి వార్కి నమ్మిక మాట పట్లున్ను యిచ్చినారము అటు గనుక తామును నగరి పట్ల హిత విశ్వాసమూ గలిగి కరతోరలున్ను బుజువు అయ్యేటట్టుగా నడిపించుకొని యీ కవులకు

నమ్మి ఆ చంద్రార్క స్థాయిగా వర్తక ప్రవర్తకము నడిపింమకొని సుఖాన వుండేది శ్రీవిజయ రాఘవ ఈ మూడింటిలో మొదటిదానిలోని భాషమనకి సరిగ్గా అర్థంకాక పోయినా మిగిలిన రెండిట్లోను సుబోధకంగా వుండడం గమనించ గలం

— o —

# 5

# తెలుగులో సాహిత్య ప్రారంభము-నన్నయ

తెలుగు సాహిత్యంతో తొలిగ్రంథం ఆంధ్రమహాభారతం క్రీ శ 1065 నాటి వాడైన నన్నయభట్టారకుడు దీనిని ఆంధ్రీకరించ మొదలుపెట్టాడు అంతకుముందు తెలుగు భాషలో గ్రంథములు ఏవైన రచింపబడినవో లేవో తెలియదు రచింపబడి వుండవనుకోవడం అర్థంలేని మాట అయితే అట్టివేవీ లభించనందువల్లా మనకు తెలిసినవాటిల్లో నన్నయగారిదే ప్రప్రథమము అవడంవల్ల మహాభారతాన్నే తొలి తెలుగు గ్రంథంగా భావించాలి. నన్నయతో మొదలిడి ఏ యే శతాబ్దంలో ఏయే కవులు ఏయే రచనలు చేశారో స్థూలంగా పరిశీలించి తద్వారా ప్రతి శతాబ్దానికి తెలుగు భాష పొందిన మార్పులను ఆయా శతాబ్దాలలో వెలువడిన కావ్యాలు, ప్రబంధాల ద్వారా తెలుసుకొనేందుకు ప్రయత్నంచేద్దాం అయితే భాషా స్వరూపమే మన లక్ష్యంకాని కావ్య గుణ పరిశీలన కాదు కనక ప్రతిశతాబ్దంలోనూ మచ్చుగా కొన్నిటిని మాత్రం ఏరి వాటినే పరిశీలిద్దాం

తెలుగులో భారత రచనకు దారితీసిన పరిస్థితులు తెలుసుకుందాం

చంద్రవంశజుడైన రాజరాజు క్రీ శ 1 వ శతాబ్దంలో రాజమహేంద్రవరమును రాజధానిగా వేంగీదేశమును ఏలిన చాళుక్య చక్రవర్తి చంద్రుడు పూరుడు భరతుడు కురుప్రభుడు పాండురాజువంటి మహామహులు జన్మించిన తన వంశములోని వారైన పాండవుల ప్రసిద్ధ చరిత్రను సంస్కృతము తెలియని తన తెలుగు ప్రజాబాహుళ్యానికి తెలియబరచాలని ఆయనకి సంకల్పంకలిగింది అందుకుగాను తన ఆస్థాన విద్వాంసుడైన నన్నయ భట్టు తగినవాడని నిర్ణయించి భారత ఆంధ్రీకరణాన్ని ఆయనకు అప్పచెప్పాడు

అందుకు సమ్మతించి నన్నయభట్టు ఆంధ్రభారత రచనకు పూనుకొని కావ్యారంభంలో ఈ విధంగా తన సంకల్పాన్ని ప్రకటించాడు

ఉ॥ సారమతిన్ కవీంద్రులు ప్రసన్నకథా కవితార్థ యుక్తిలో
నారసి మేలునా-ఇతరు లక్షర రమ్యత నాదరింప –నా
నారచితార్థ సూక్తి నిధి-నన్నయ భట్టు తెనుంగు నన్మహా
భారత సంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్

నన్నయ రచించిన భారత భాగంలో రచన తెలుగు ప్రజలకు అర్థమయ్యేటట్లుగా రచించడానికి ప్రయత్నించినట్లు స్పష్టంగా గోచరిస్తుంది ఆ ఉద్దేశముతోనే ఇందులో నలుబది మూడు శాతము వచనభాగమునే రచించాడు పైగా బహువిస్తరమైన సంస్కృత భారతాన్ని యథాతథంగా తెనిగించక అందులో ఐదింట మూడు పాళ్ళతగ్గించి వ్రాశాడు కొన్ని అంశాలను సంస్కృతములో కంటె ఎక్కువగా విస్తరించి వ్రాశాడు ఇటన్నిటివలన నన్నయ సంస్కృత భారతాన్ని అనువదించాడు అనడంకంటె, అనుసరించి స్వతంత్ర కావ్యం వ్రాశాడు' అనడం ఉచితంగా ఉంటుంది ఈ మార్పుల లక్ష్యం గ్రంథాన్ని చదువరులకు ఆసక్తి కలిగించునట్లుగా చేయడమేనని బోధపడుతుంది ఈ ప్రయత్నంలో అతడు పూర్తిగా కృతకృత్యుడయ్యాడని చెప్పవచ్చు

నన్నయ శైలి యెంతటి సరళమైనదో ఈ క్రింద పేర్కొన్న ఉదాహరణ వల్ల తెలుసుకొనవచ్చు.

అరణ్యపర్వము-ప్రథమాశ్వాసత

క వినవయ్యకర్ణు గర్విత
బని నాతరభేద్యశివచుఃరగుటయు వినునే
ర్జును నతని బాహు విక్రమ
మును దలచిన నాదు గన్ను మూయదు నానున్

వ. మఱియు భీష్మ ద్రోణ కృపాచార్యులు సములయ్యును వారియొద్దనే యున్నవారు వారలపార దివ్యాస్త్ర విశారదులు వారలనోర్చికొని దుర్యోధను నిర్జింపంబోలదని విచారించు సమయంబున

నన్నయ అసంపూర్తిగావదిలి వేసిన భారతములోని కొంత భాగమును 13 వ శతాబ్దివాడైన తిక్కన సోమయాజి రచించాడు. ఈ మహనీయుడుకూడా నన్నయ మార్గాన్నే అనుసరించి తన రచనలో మూడింట రెండువంతులు వచనం వ్రాశాడు. శైలికూడా సులభమైనదిగా వ్రాశాడు. తిక్కన వచన రచనా శైలి ఎంతసరళంగాను ,గంభీరంగానూ ఉండేదో,ఈ క్రింది ఉదహరణలో చూడవచ్చు.

ఉద్యోగ పర్వము 4-116

చీరెండ తాకునకు బీటలువారి పచ్చిగోడలు
పగులునట్లు దిక్కులు పగిలినవి
కాగి కళ పెళ మరుగు యెసరుల పోలిక సప్త
సముద్రములు తిరుగబడినవి.
గాలివానవేళ నావకెత్తిన తెరచాప విధమున
మిన్నంతయు బూరటిల్లినది
వజ్రపాత భీతిచేత వణకుచు గోలున నేడ్చు
చందమున కుల పర్వతములు గడగడలాడిపోయినవి
భూమండల మంతయు కుమ్మర
సారెలాగున గిరగిర తిరిగిపోయినది

సర్వభూతములు నిశ్చేష్టితములై మ్రాన్పడి నిలిచినవి

పై వర్ణనలన్నీ పాండవులు కురుక్షేత్ర యుద్ధానికి వెళ్తూ ప్రయాణభేరి మ్రోగించగా, ఆ మహాధ్వనికి లోకమంతా ఏవిధంగా సంక్షోభించిందో తెలియ జేసేవి.

పైన పేర్కొన్న దానిలో సంస్కృత పదములు అతి స్వల్పంగా ఉండడం, సర్వసామాన్యంగా తెలుగులో ఈనాడుకూడా వాడబడుతున్న పదాలు అత్యధికంగా ఉండడం గమనార్హం.

నన్నయతో తిక్కనలు అధికభాగాన్ని రచించగా మిగిలిన భారత భాగాన్ని ఎఱ్ఱాప్రెగడ పూరించాడు. ఈతడు 14 వ శతాబ్దానికి చెందినవాడు, ఈతడు కూడా ఐదింట రెండుపాళ్ళు వచనాన్నే వ్రాశాడు.కాని నన్నయ తిక్కనల రచనలవలె ఈతని గద్య శైలికాని పద్య శైలికాని సరళంగా ఉండక, కఠిన

సంస్కృత పదాలతోకూడి నారికేళపాకంగా ఉంటుంది. ఈ క్రింది ఉదాహరణను పరిశీలిద్దాం.

అరణ్య పర్వము 4-207

"క్షత్రియ ప్రభావం బేమనవచ్చు ! విరాట్సుమాద్యు
భాజిత్సవరేణ సహజిద్భుభు సత్యయోని పురా
విత్సత్య ధర్మ ప్రవర్తకుండు నను భవ్యనామంబుల
నాగమంబులు పార్థివుం గొసియాడు."

ఇట్టి శైలి సామాన్య పండితులకు కూడా అర్థంకావడంకష్టం అని వేరే చెప్పనక్కరలేదు నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగడ వరుసగా 11, 12. 14 శతాబ్దాలకు చెందిన వారైనా. ఈ ముగ్గురూ కలిసి భారతరచనను పూర్తి చేసినందు వల్ల, ఈ ముగ్గురి శైలిగురించి ఈప్రకరణంలో చర్చించడం జరిగింది.

ఇక ముందు ప్రకరణములలో,ఒక్కొక్క ప్రకరణములో ఒక్కొక్క శతాబ్దపు కావ్యముల శైలి గురించి పరిశీలిద్దాం.

# 6

## 11 వ శతాబ్దపు భాషాస్వరూపం—నన్నెచోడుడు

క్రీ. శ. 1060 నాటివాడైన నన్నయని గురించి గత ప్రకరణంలో చర్చించడం జరిగింది. ఈయన కాక ఈ శతాబ్దములోని ఇతర కవులు వారి రచనలను గురించి పరిశీలిద్దాం.

క్రీ శ. 1050 నాటివాడు భద్ర భూపాలుడు. ఇతడు 'నీతిశాస్త్ర ముక్తావళి, అనే గ్రంథాన్ని రచించినాడు. ఇందులోని శైలి సరళమైన తెలుగు పదాలతో నుండి, నన్నయను తలపింపజేస్తుంది. ఈ క్రింది ఉదాహరణలు చూడండి.

వట్టము, వడ్డీ అను అప్పుల వ్యాపారము ఆరోజుల్లో కూడా సాగుతూండేది దానిని గురించి—

"వట్టము, లంచముఁ కుపెయు, వైద్యము;
వేశ్యయు, బూటకూలియున్
చేపట్టిన నట్టు" (నీతి .... పద్యం—140)

ఆరోజుల్లో సుంకరీలు (సుంకములు వసూలుచేసే అధికారులు) చాలా దుర్మార్గులట. వారిని గురించి—

"జాదముకంటే వాదమను
సుంకరి కంటె పాపకర్మమున్ లేదు"
(నీతి .... పద్యం—158)

పై వానినిబట్టి ఆనాటి తెలుగుభాషాస్వరూపముతోపాటు నాటి సాంఘిక స్థితిగతులుకూడా తెలుస్తున్నాయి, నన్నయ తర్వాత ఈ 11 వ శతాబ్దములో

పేర్కొనదగినవాడు నన్నెచోడుడని ప్రఖ్యాతి వహించిన నన్నెచోడ టేంకణా దిత్యుడు ఆంధ్రదేశపు క్షత్రియ కవులలో ఈతడే మొదటివాడు

నన్నెచోడుడు నన్నయకు పూర్వపువాడని కొందరు తర్వాతివాడని కొందరు భావిస్తూ అనేకవాదప్రతివాదములు చేయడం జరిగింది కాని ఇటీవల శ్రీ దేవరకొండ వేంకటకృష్ణారెడ్డిగారు ఈ విషయం కూలంకషంగా పరిశోధించి నన్నయ నన్నెచోడు లిరువురు సమకాలికులని నిర్ణయించినారు భారతి హేవళంబి చైత్రమాస సంచికలో ప్రచురింపబడిన దేగలమూడి శాసనము ఈసిద్ధాంతము సరియైనదనే నిరూపిస్తుంది ఈ కారణంచేత నన్నెచోడుని రచనలను గురించి ఈ ప్రకరణములో చర్చించడం జరిగింది

నన్నెచోడుడు తాను రచించిన కుమారసంభవంలో ఆనాటి తెలుగు భాషను గురించిన కొన్ని వివరాలు తెలిపాడు తాను జాను తెనుగు వ్రాస్తున్నట్లు తెలియచేశాడు దీనినే అతడు వస్తుకవిత అనికూడ పేర్కొన్నాడు (కుమారసంభవం 1-35)

"సరళముగాగ భావములు జానుదెనుంగున
నింపు పెంపుతో చిరిగిన వర్ణనల్ వణిఖి
పేర్కొన నర్థము లొత్తగిల్ల...

కవితలో దేశికవిత మార్గ కవితయను భేదముండిందని నన్నెచోడుడు తెల్పాడు

మును మార్గకవితలోకం
బున వెలయగ దేశికవిత పుట్టించి తెనుం
గు నిలిపి రంధ్ర విషయమున
జన సత్యాశ్రయుని దొట్టి చాళుక్యనృపుల్

కు సం 1-23

పై పద్యంలో సత్యాశ్రయుడు ఆ తర్వాత చాళుక్యరాజులు దేశి కవితను నిలిపారనికూడా నన్నెచోడుడు తెలిపాడు పైగా తనకాలములో దేశి సత్కవులున్నారని తెలిపాడు కు 1-24)

ఈ విషయాలనుబట్టి నన్నయకు నన్నెచోడునకు పూర్వంనుంచీ తెలుగులో గ్రంథరచన జరుగుతుండిన్నట్లు తెలుస్తుంది కాని దురదృష్టవశాత్తు అవి ఏవి మనకు లభించలేదు తరువాత చాళుక్యరాజైన రాజరాజనరేంద్రుడు భారతాన్ని ఆంధ్రీకరించ జేయడం చూడగా చాళుక్యరాజులు దేశభాషయైన తెలుగునందు అభిమానం కలిగి దానిని ఆదరిస్తూవచ్చారని తెలుస్తోంది

ఇంక నన్నెచోడుని శైలినికొంచెం పరిశీలిద్దాం ఆ రోజులలో తప్పుచేసినవారికి దండన ఎలాగుండేదో క్రింద తెలుపబడింది

పీడు సర్వవధ్యుండెఱ సేయకుండు
శివదూషకు నాలుకగోసి యుప్పు నింపుండు
దపుదవంబొదల పూయుడు లోహముగాచి
నోరబోయుండు దురాత్ముచర్మపటమొల్వుడు గన్నులుమీటుడొక్కర

కు సం 2-84

ఆ కాలంలో శైవముతోపాటు కవులమార్గాది వామాచారములు దేశమందు వ్యాప్తిలో ఉండేవి వాటినిగురించి నన్నెచోడుడు ఇలాతెలిపాడు

కొందరు మధుపానగోష్ఠికి బొచ్చి మండలార్చనదీర్చి మూలజ వృక్షజ గుడమధుపిష్ట కుసుమ వికారంబులగు సుగంధాసవంబులు కనకమణి మయానేకకరక చషకాదులన్నించి హర్షించి గౌరిని శివుని భైరవుని యోగినులను నవనాథులను ఆదిసిద్ధులను కొలిచి ఆసవమును త్రాగుచు దాని నిట్లు వర్ణించిరి

అమరులు దావుచో నమృతమందురు దీనిఅహీంద్రజంబజ
స్రముగొనియానుచో నిధి రసాయనమందురు భూసురేమమా
గమవిధిసోమపానమని గైకొనియానుదురెందు చక్రయా
గమునెఱ వస్తువం దురిది కౌళికులీసుర పేర్మివింతయే
చనియనేకవిధ మాంసో పదంశకంబులాస్వా
దించుచు మనోహృద్యంబులగు మద్యంబులుసేవించిరి

కు సం. 6-1-27 నుండి 82 వరకు

పైన పేర్కొన్న వాటినిబట్టి 1 వ శతాబ్దంలో సరళమైన నాటివ్యవహారములో ఉండిన తెలుగులో రచనలు చేయబడినట్లు గమనించగలం ఇందుకు చాళుక్యుల ఆదరణ కారణం కావచ్చు



# 7

## 12 వ శతాబ్దపు రచనాశైలి—పాల్కురికి సోమనాథుడు

2వ శతాబ్దమంతటిలోనూ అత్యంతముఖ్యుడైన కవిగా పాల్కురికి సోమనాథుని పేర్కొనవచ్చు ఈతడు పండితారాధ్య చరిత్ర బసవపురాణము అనే రెండు ప్రముఖ గ్రంథాలను రచించాడు ఈ రెండుకూడా చక్కని జాను తెలుగులో రచింపబడి వ్యావహారికాంధ్రభాషావికాస పరిశోధకులకు ఎంతగానో ఉపకరిస్తాయి పైగా వీటిలో ఆనాటి సాంఘిక వ్యవస్థను తెలిపేవిషయాలు కొల్లలుగా ఉన్నాయి

నన్నెచోడునివలె పాల్కురికిసోమనాథుడుకూడా తెలుగుభాషాభిమాని ఇతనికి ద్విపద లంటె గౌరవముహెచ్చు అందుకే వాటి ప్రాముఖ్యాన్ని ఈ ధంగా తెలిపాడు

ఉరుతర పద్యగద్యోక్తులకంటె
సరసమై పరగిన జానుదెనుంగు
చర్చింపగా సర్వసామాన్యమగుట
కూర్చెద ద్విపదలు కోర్కి దైవార

(బసవపురాణము—పుట 5)

ఈతడే మరొకచోట క్లిష్టసమాసాలతో కూడుకొనియుండె సంస్కృత రచనలకంటె జానుతెనుగులో ఉండేరచనలే ఉత్కృష్టమైనవని నుడివాడు

"దారుణ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృతభూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబు గామి
జానుతెనుంగు విశేషము ప్రసన్నతకు"

తెలుగుభాషపై అతనికిగల అభిమానం అతని రచనలో కొట్టవచ్చినట్లు కన్పిస్తుంది అందుకే తెలుగువారి ఆచారవ్యవహారాలు పల్లెపాటలవంటివెన్నో కోన్ని తన గ్రంథాల్లో వ్రాశాడు ఆనాడు ప్రజలను గురించిన కొన్ని వర్ణనలుచూద్దాం

మేడియై చను భక్తకూటువ లందు
పాటలుగా గట్టి పాడెడువారు
ప్రస్తుతోక్తుల గద్య పద్యకావ్యముల
విస్తారము గజేసి వినుతించువారు
అటుగాక సాంగభాషాంగ క్రియాంగ
పటు నాటకంబుల నటించువారు
మునుమాడి పీరువారననేలకూడి
కనుగొన రోళ్ళ రోకళ్ళ బాడెదరు (బ పు 24)

ప్రజలలో రోకటిపాటలు ఎంతప్రచారంలో ఉండినవో శివభక్తుల యిండ్లలో వేదములు అంత విస్తారముగా గానం చేయబడుచుండేవని వ్రాశాడు

" రోకటి పాటలట్ల వేదములు
పనుగొన మా శివభక్తుల యిండ్ల బ పు 2 6)

ఈ కవి తేనెలొలికే తియ్యని తెలుగులో అతి సరళమైన భాషలో ఎంత అందంగా వాసాడోచూడండి

"వీణాగానము వెన్నెలతేట
రాణ మీరగా రమణుల పాట
ప్రాణమైన పిన బ్రాహ్మణవీట
జాణలు మెత్తురు జాజులపాట"

ఇది సోమనాథుడు వ్రాసిన వసంతవిలాసము లోనిదని పూర్వకవు లుదహరించారు కాని ఈ గ్రంథము ఇప్పటివరకు లభించలేదు

ఆ రోజులలో ఆంధ్రదేశంలో ఉత్పత్తిఅవుతున్న వస్త్రముల విధము లను గురించి యిలా వివరించాడు

వెంజావళియు జయరంజియు మంచు
పుంజంబు మణిపట్టు భూతిలకంబు
శ్రీవన్నియయు మహాచీని చీనియును
భావజతిలకంబు పచ్చనిపట్టు
రాజశేఖరమును రాయవల్లభము
వాయుమేఘము గజవాళంబు గండ
వజము గావులు సరిపట్టును హంస
వడియు వీణావళి పల్లదదట్టి
వారణాంయు జీకపాయు కెందొగరు
గౌరిగనయమును క్షీరోదకంబు
పట్టును రత్నంబు పట్టును సంకు
పట్టును మరకతపట్టు పొంబట్టు
నెరపట్టు వెలిపట్టు నేత్రబుపట్టు
మరితవరాజంబు మాందోళరవియు (బ పు పుట 58)

ఇవిగాక ఇంత 20 రకాల బట్టలపేర్లను వ్రాశాడు

పాల్కురికి సోమనాథుని దృష్టికి ఒరుపేదలనుంచి రారాజులవరకు అందరూ కానవచ్చినవారే పిచ్చకుంట్లవారనే తెగవారు ఒకరుండేవారు వారు రెడ్ల గోత్రాలను తంబురపై పాటలుపాడుతుండేవారట ఈ కవికాలమున వీరు వికలాంగులైన బిచ్చగాళ్ళు వాళ్ళు ఈ విధంగా పాటలు పాడుతుండేవారట

"వీవంగ చేతులు లేవయ్యా నడచి
పోవంగ గాళ్ళను లేవయ్యా అంధ
కులమయ్యా పిచ్చుకగుంటులమయ్యా
(పండితారాధ్య చరిత్ర 2వ భాగం పుట 849)

పైన దెల్పిన వివరాలు పరిశీలిస్తే పాల్కురికిసోమనాథుని గ్రంథాలు పరిశోధకులపాలిటి విజ్ఞానభాండాగారాలని చెప్పవచ్చు అతని కాలంనాటికే తెలుగుభాష హృద్యంగమమైన కావ్యరచనకు పనికివచ్చునంతగా వికాసం

చెందిందంటె అది క్రీస్తుకుపూర్వమే ఎంతగానో అభివృద్ధిచెందినదై యుండాలి కాని దురదృష్టవశాత్తు ఆ వివరాలు తెలిపే గ్రంథాలేవీ మనకి లభించలేదు వ్యావహారికాంధ్రములో రచనలుచేసిన పూర్వకవులలో పాల్కురికిసోమనాథుడు మణిపూసవంటివాడనటంలో అతిశయోక్తి ఏమీలేదు



# 8

## 13 వ శతాబ్దపు రచన విశేషములు—తిక్కన

ఈ 18 వ శతాబ్దానికి చెందిన భారతాన్ని ఆంధ్రీకరించిన కవిత్రయంలో రెండవవాడైన తిక్కన సోమయాజి రచనా శైలిని గురించి 28వ పేజీలో ముచ్చటించడం జరిగింది అందువల్ల ఆయనని గురించి తిరిగి విస్తారముగా వ్రాయడములేదు అందువల్ల ఈ శతాబ్దానికి చెందిన ఇతర కవులను గురించి ప్రస్తావిద్దాం

తిక్కనకు సన్నిహితులు సమకాలికులు అయిన ముగ్గురు ప్రఖ్యాత కవులు ఉన్నారు వారు కేతన మారన అనంతామాత్యుడు

వీరిలో కేతన క్రీ శ 250— 270 నాటివాడు ఇతడు దశకుమార చరిత్రను రచించుటచేత అభినవదండి అని బిరుదు పొందాడు ఈ రచనను ఆతడు తిక్కన సోమయాజికే అంకితమిచ్చాడు అంత కృతి భర్తను గురించి ఈ విధంగా వ్రాశాడు

"అన్నమాంబగర్భ లక్షణ లక్షితాంగియై నవసమాసంబులు పరిపూర్ణంబులైన శుభ ముహూర్తంబున సుపుత్రం బడసిన నతండు జాతకర్మ ప్రముఖ సంస్కారానంతరంబున వేదాది సమస్త విద్యాభ్యాస విలాసియగుచు ననుదిన ప్రవర్ధనంబుజెంది తుహిన భానుండునుబోలె బహుకళా సంపన్నుండును గార్తికేయునింబోలె నసాధారణ శక్తి యుక్తుండును నధరీకృత మన్మథుండు నలై పరమేశ్వరుండునుంబోలె లీలా వినిర్జిత కుసుమ సాయకుండును సకలంక విభూత్యలంకృతుండునునై నారాయణుండునుంబోలె ననంత భోగ సంశ్లేష శోభిత గాత్రుండును శ్రీ పరమ పురుషత్వ ప్రసిద్ధుండును లక్ష్మీ సమాలింగిత వక్షుండునునై వెలసెనా తిక్కనామాత్యగుణ విశేషంబు

కేతన కవి రచించిన దశకుమార చరితంలో వచన భాగం నాలుగవ వంతు ఉంది ఇతనికి యమకం అను ప్రాస A erat on) అంటే అభిమాన మనిపిస్తుంది మచ్చుకు దశకుమార చరిత్రలోని ఈ క్రింది పరచన చూడండి

"పరామితాలంకారాలం కృత పరిజన పరివృతుండు" (7- 54)
"కన్నంబు వెట్టికొని కాంతకుండు కన్యాంత పురంబు 1 -88
"సముచిత సంభాషణము ల సంభావింతి" (7- )
"శ్రీకంఠ దూమ్రంబై న ధూమంబెగసె (6-50)
"ఆదాయంబగు నుపాయంబు" (6-50

పై భాగాలను గమనించినప్పుడు కేతన తన పూర్వకవులైన నన్నె చోడుడు పాల్కురికి సోమ నాథాదులవలే జాను తెనుగులో రచన సాగింపక ఈనాడు మనం గ్రాంథిక భాష అని పిలిచే భాషలో సంస్కృత పదాలను తరచుగా ఉపయోగిస్తూ వ్రాసినట్లు కనిపిస్తుంది

అయినా కేతనకు తెనుగు భాషపై విశేష గౌరవం ఉండేదని ఆతని విరచితమైన ఆంధ్రభాషా భూషణములోని ఈ క్రింది పద్యాలు విశదంచేస్తాయి

"మున్ను తెనుగునకు లక్షణ
మెన్నడు నెవ్వరు జెప్పరేజెప్పెద వి
ద్వన్నికరము మదీ మెచ్చగ
నన్నయ భట్టాది కవి జనంబుల కరుణన్"

"సంస్కృత ప్రాకృతాది లక్షణము చెప్పి
తెనుగునకు లక్షణము జెప్పకునికి యెల్ల
గవి జనంబుల నేరమిగాదు నన్ను
ధన్యుగావింప దలచిన తలపుగాని"

"-కొత్తగ నాంధ్ర భాషకును
కొండొక లక్షణమిట్లు చెప్పెనే-"

—పగిది లొక త్రోవ జూపెద బహు పదంబు
లాంధ్ర భాషకు గలవవి యరసికొనుడు"

"తెలుగున గల భౌధంబులు
తెలుగయి సంస్కృతము చెల్లు తెరగులు—

"తల్లి సంస్కృతంబె యెల్ల భాషలకును
దానివలన గొంత కానబడియె
కొంత తాన గలిగి నంతయు నేకమై
తెనుగు భాష నాగ వినుతి కెక్కె "

తర్వాత ఇదే కాలానికి చెందిన మారన కవిని గురించి ప్రస్తావిద్దాం ఈ కవి మార్కండేయ పురాణమును చంపువుగా తెనిగించాడు ఈ ఆంధ్రీకరణకు తనకి గలిగిన సంకల్పాన్ని ఈ విధంగా తెలియ జేశాడు

"కావున తత్పురాణము ప్రకాశిత సారకథామృతంబొగిం
ద్రావి జగజ్జనంబుల లరన్నచింపు తెనుంగు నన్వచి
శ్రీ విభావంబు పెంపు విలసిల్లగ గౌవదులిచ్చమెచ్చి సం
భావనసేయ జారు గుణ భాస్కర మారయ సత్కవీశ్వరా

ఈ మార్కండేయ పురాణములో కూడా సుమారు నాలుగవ వంతు వచన భాగము ఈ కావ్యంలో హరిశ్చంద్రోపాఖ్యానము కూడా ఉంది అందులోని ఈ దిగువ వాక్యం ద్వారా మారన శైలిని గమనిద్దాం

" హరిశ్చంద్ర చక్రవర్తి) సత్యోక్తి నిశ్చయంబున సమస్తంబు పరిత్యజించి విశ్వామిత్రుని దోర్దండని పురంబున కరిగి యపరిమిత కరతురగ పదాతి బహుళంబును మంత్రి పురోహిత దండనాద వారసేనమంత్రిని వివిధ విభూతి విలసితంబును నగజితమణి కనక కలధౌతాది సమస్త వస్తు పరిపూర్ణ భాండాగార సముదయాభి రామంబునునైనా—సకల మహారాజ్య లక్ష్మి విభవం బంయు సమర్పించినంబరిగ్రహించి"

(మార్కండేయ పురాణం 1-210-2 4)

ఈ రకు సంస్కృతపదములపైగల అభిమానం పై పారంలో విశద మవుతోంది ఇతనికి అనుప్రాసలపైకూడా అభిమానం ఎక్కువ దానిని ఈ కింద ఉదాహరణలో గమనించవచ్చు

"సంగరాంగణంబున గహాంబులు పగిలియు ఫాలంబులు నొగిలియు గరంబులు తెస్సియు నరంబులు వస్సియు మెదలు దునిసియు దొడలు మురిసియు గండలు రాలియు గుండెలుగూలియు రూపులడంగియు నేపుడమడంగియు

తర్వాత ముమ్మిడి అనంతామాత్యుడు రచించిన భోజరాజీయము ను పరిశీలిద్దాం పైన పేర్కొన్న ఈ కవికూడా తిక్కనకు సమకాలికుడు ఈతని కావ్యములలోని భోజరాజ చరిత్రముతోపాటు ఎన్నో చిత్రవిచిత్రములైన కథలు మేళవించబడి వున్నాయి యిందులో వచనభాగము ఏదవ వంతుమాత్రమే అయినను యిందులోని భాష సరళంగా ఉండడంవల్ల చదువరులకు సులభంగా అర్థమవుతుంది ఈ దిగువ పేర్కొన్న ఉదాహరణలద్వారా అనంతామాత్యుని శైలిని గ్రహించవచ్చు

"మతియు నత్తెఱవ తత్సమయ సముచితోక్తులు పలుకుచు గైదండ యిచ్చియమ్మచ్చెకంటి నచ్చోటు గదల్చి తెచ్చునప్పుడట్టిలవుండు పచ్చవిల్తు నచ్చుఱితూపులచే నొచ్చివెచ్చ నూరుచుం గూర్చుండంబడి పై పై నివ్వటిల్లు నెవ్వగ నొగిలి మూర్ఛిల్లె నా పుష్పగంధియుంగొంత దవ్వరిగి యఱిగి మనోజాత శర న్యూతయెసోలి వ్రాలెనంత "

క అక్కట మనోజ వేదన
జిక్కి భవత్సఖుడు వాని జేకొనమనున
ట్లొక్క ద ఖలికెడు శుకముల
దక్కక కనుగొనుచు నింద్రదత్తుడు వచ్చె

(భోజరాజీయం 3-69 3-70)

పై ఉదాహరణను బట్టి ఇతనికి కూడ యమకము అనుప్రాసలయందు మక్కువ ఎక్కువ తెలుస్తుంది

ఈ శతాబ్దానికి చెందినదే అయినట్టి మంచనకవి ప్రణీతమైన "కేయూరబాహు చరిత్రం" కూడా భోజరాజీయంవలె చక్కని కథల సంపుటియే ఇందులో కూడా భాష తేలికగావుండి హాస్యరసాన్ని చిందిస్తూంటుంది

తర్వాత ఎఱ్ఱన కావ్యవిశేషాల గురించి పరిశీలిద్దాం ఇతనికి శంభుదాసుడు ఎఱ్ఱాప్రగడ అనికూడా పేర్లున్నాయి ఇతడు భారతంలో అరణ్యపర్వశేషాన్ని హరివంశము నృసింహపురాణం మొదలైన కావ్యాలను రచించినాడు ఈ దిగువ ఇచ్చిన హరివంశము లో ఉదాహరణద్వారా ఈతని శైలిని గమనిద్దాం

క అనిరొద్ధు డొక్కరుండ
య్యనిమిష రిపు లపరిమిత సహస్రములల్ల
య్యనుదయ్యవి మగ టిమి నతఁ
డని నందఱకన్నిరూపులై దీపించెన్

క కిరికోటికి చిమ్మటియై
హరిసమితికి గ్రుడ్డకొలదియై రథతతికిన్
సరిదన్ని తాపలయి త
త్కరవాలకరాళఘాతి కతిపత పేర్చెన్

వ అట్టి ఘోర ప్రహరంబునం దలలు దెగియుపు గాలు గేలుఁ దునిసియు మేనులవిసియు దంత జిహ్వాప్రముఖంబులు మురిసియు రూపుసెడి కొందఱు మడిసియు నెత్తురుదొరఁగి కండలురిమి కనులుదిరిగి కొందఱు భ్రమసియు వెంద్రుకలువీడ వలువలు సడలగై దుపు లెడలఁ గంపితకంటకిత గర్హితంబులగు గాత్రంబులతో లాక్రోశ స్వరవిహ్వలులగుచుఁ గాండీకులై కొందరు దొలంగం గలంగితొల్లి ధీరు లనంజెంపారిన వారును సైరణ విడిచి యెదసేసి సందడి నొండొరులం ద్రొక్కుచునుక్కు దక్కి మరలు దొరలును దురంగ మాతంగశతాంగంబులతో భంగంబులకొర్చి సైన్యంబులం బరికొల్పనేరక భయంబునందిరిగి సురిఁగిపోవం గుమారుండుబ్బి బొబ్బవొడిచి యార్చియర్చిష్మంతుండు గ్రీష్మసమయపీవ్రుండై వెలుంగుపగిదిఁ గయ్యంపునేలయను వింగిం

గై కొని వెలింగెనట్లు విఱిగి పఱతెంచిన తనవారింజూచి విశ్వాస సంచల ప్రాణుండై బాణుండు లెండు రథంబుదెండని పరిజనంబులంచూచి సమస్త సమర సమాయోగంబును యోజించి"

(హరివంశం-ఉత్తరభాగం-అనిరుద్దునిఁ బట్టిబాణుడు రాక్షస కింకరుల బంపుట)

పై ఉదాహరణలో ఈ కవికి యమకము అనుప్రాసల పైగల మక్కువ గోచరిస్తుంది

పైన పేర్కొన్న విషయాలన్నీ పరిశీలిస్తే అందు ముఖ్యముగా మూడు విషయాలు గోచరిస్తాయి అవి ఒకటి-సరళంగా జానుతెనుగులో ఉండే కావ్యభాష క్లిష్టమైన సంస్కృతపదభూయిష్టమైన శైలి సుబోధకం కాక పోవడం, రెండు-కావ్యాలలోని తెలుగు పదాలసంఖ్య తగ్గిపోయి సంస్కృత పదజాలం ఎక్కువ అవడం మూడు-అర్థగాంభీర్యంకంటె శబ్దగాంభీర్యానికి ప్రాధాన్యత పెరగడం

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగి కృష్ణదేవరాయలకాలంనాటికి - అంటే మరొక్క మూడువందల సంవత్సరాలలో ఇంచుమించు పూర్తిగా సంస్కృత పదజాలంతోనిండివున్న తెలుగుకావ్య రచనలోకి పరిణమించింది కనుక ఈ 18వ శతాబ్దం జానుతెనుగు యుగానికి-గీర్వాణాంధ్రయుగానికి సంధికాలంగా భావించవచ్చు

అయితే ఈ కాలంలో జానుతెనుగులో వ్రాయబడిన గ్రంథాలు లేక పోలేదు కాని అవి స్వల్పం అట్టివాటిలో ఒకటైన వచన ప్రతాపచరిత్రము లోని ఈ క్రిందిభాగం చూద్దాం దీనిని వ్రాసినవాడు ప్రతాపరుద్రుని సమకాలీను డైన ఏకామ్రనాథుడు ( 296-1828)

"మరియు నొక్కనాడు సంతూరను గ్రామంబున కృష్ణమాచార్యుల తమ్ముడనంతాచార్యులు రజకస్త్రీతోగూడెను ఆ రజకుడిద్దరినీ పొడిచెను అంత వారు

మరణించిరి ఆపురి విప్రులది శూద్రపీనుగుతోగూడియున్నది కనుక మేము మొయ్యమనిరి అదివిని కృష్ణమాచార్యులు తనమదిని విచారించి వాసుదేవ మూర్తిని కీర్తించెను శవంబు తనంతటాను కాష్ఠంబువరకు జరిగిపోయెను "

ఇందులోని భాష బహుసరళంగావుంది నేటి మన వ్యావహారభాషని పోలియుండడం గమనించవచ్చు



# 9

## 14 వ శతాబ్దపు రచనలు—శ్రీనాథుడు

ఈ శతాబ్దంలో వ్రాయబడ్డ కావ్యాలలోని తెలుగు భాషయొక్క తీరు తెన్నులను ముందుగా నాచన సోమునితో ప్రారంభిద్దాం ఈతడు క్రీ శ 800 ప్రాంతంలో ఉన్నట్టివాడు ఈతడు ప్రసిద్ధివెందిన ఉత్తర హరివంశం కావ్యాన్ని రచించాడు ఇందులో ఆనాటి సాంఘిక వ్యవస్థను తెలిపే విశేషాలు ఎన్నో ఉండడం ఈ కావ్యపు ప్రత్యేకత ఈతని శైలిని కొంచెం పరిశీలిద్దాం

నాచనసోముని కాలంలో శైవవైష్ణవ ద్వేషాలుండేవి వాటిని సహించలేని యీతడు యీవిధంగా వ్రాశాడు

"మ పరివాదాస్పద వాదమోదమదిరా పానంబుచే మత్తులై
హరిమేలంచు హరుండుమేలనుచు నాహా కొందరీ పొందెరుం
గరు కైలాసనగంబునందు మును లేకత్వంబు భావించి రా
మురవైరిం బురవైరి బాపుట మహామోహంబు ద్రోహంబగున్"

మనదేశంలో పాచికల ఆట అతి పురాతనకాలంనుంచీ ఆడబడుతుం డేది తెలుగు కవులలో మొదట ఈతడే దీనిని వర్ణించాడు ఉత్తర హరి వంశంలో రుక్మిణీకృష్ణులిరువురూ ఆడినవిధం ఈ విధంగా వర్ణించాడు

చతురంతాసనంబుననుండి సకలలోకనాథుండు సత్యభామకు మణీ సాక్షిపదం( ump re ) బుసంగి రుక్మిణి సమ్ముఖంబుగా సమాసీనుండైనద్దేవియు

సీ జోగిణిగొసరి బైసుకవెట్టి పలకపై
సారెలు పోయించి సరము చూచి
తనకు లాగయిన నెత్తంబుగై కొని పన్ని

పాసికల్ దాళించి పాటిరింగి
లోహటంబులుమాని లులిగన్న బడకున్న
పరదాళమని పోవుపలకవిచ్చి
కప్పొర్తు జూరెండు దాయాంబులను గని
వారింపకుము పోటు[వాలుగలవు
పంతమడిగిన సివలె భాగమింత
బోరపెద్దదాయంపాడి పోరువుచ్చి
పైచునది ధనమునికి పోవచ్చుననుచు
చేరుకొనిపాయి తరిసరిజేసి యడిగి

క అత్రినంచ తిగమగయు
సత్రాదచ్చొకవంపి చేవంబిరై
దిత్తిగ యిద్దుగ బ్రదలు
చిత్తంబున దలచినట్లు చేతికిదెచ్చున్
(ఉత్తర హరివంశము—ఆ 8 పద్యాలు 120 21)

పై పద్యాలలో అచ్చతెలుగు పదాలు అత్యధికంగా ఉన్నప్పటికీ అందులో చాలాభాగం ఈనాడు వాడుకలోలేనివగుటవల్ల అర్థం కావడంలేదు

ఈసారి నాచనసోముని గద్యశైలి పరికిద్దాం
"సంపదలబ్బెనేని లేబరముగాదె బిడ్డలులేని [బతుకు" (2- 6)
"అన్నగంబు కన్నులకు నందక మిన్నంది
సాంధీకృత నాందీనందానితవందనమాలా" (2-160)
"కుంకుమపరాగ రాగచ్ఛవిచ్ఛరిత-రజితరుచిరుచిరు" (2-160)
"పురపురం[ధీపునః పురాగమనరాగమనః [ప్రియ" (2- 60)
"కుమ్మరావమున రాగిముంతా?" (8-48)
"చముకచల్లిన మంటల పయిం[బత్తి తాలిన వడువు
నిమ్మపండ్లు నలంచీన కలువడి-పాదరసంబు
మర్దించు పంతంబున చోళంబు విబుచుతెలంగు" (8-70)
"కత్తిరించిన చందంబున-పందెంబు పఱచిన
విధంబున-[మొక్కిన దీవించిన విధంబున" (8-123)

"వరగుతో దారము నెందవలసినట్లు" 4-54)

"తెఱగుమాలి తవుడుతిని చచ్చువానికి
విషముపెట్టువాడు వెట్టివాడు" (4-62)

"మంగలంలోని ప్రేలాలుమాడ్కి జక్కులిక్క దక్కదవదె (2- 6)
పన్నగారి నగారి నగరిపౌరవుతెరువు" (6-48)

' చెఱకం జెఱు కైన వంటచెఱకుంజెఱకే" (6- 00)

వీటిల్లో ఎన్నో అందమైన ఉపమానాలు సామెతలూ తెలుగు జాతీయములైనవాటినిమనం గమనించగలం

తర్వాత ఈశతాబ్దపు ఉత్తరభాగంలో ఉన్నటువంటి గౌరనకవి రచించినటువంటి నవనాథచరిత్ర లో కొన్ని భాగాలను పరిశీలిద్దాం

గౌరన రసవాద విద్యను ఈవిధంగా వర్ణించాడు

ప్రచుర హేమ క్రియా పారీణులయిన వారలనెందు నెవ్వారిగాననేను
బరగు రసగంధ పటలంబులందు ధాతువాదముమీద తహతహపుటిట
చేతివిత్తము మున్ను చెనటియైపోయె మంత్రవాదులకును మందుమాకులకు
యంత్రవాదులకు సహాయకారులకు పలుతెరంగుల వెచ్చపెడి
యౌషధముల
కలిపి రసంబుల కల్వంబులందు కసబిసగానూరి కదడుగాబోసి
వెసపుటంబులువెట్టి విసవిసనూడ పెటపెటమని పడిపెటలి పెల్లగసి
మటుమాయమైపోవ మదితలపోసి యలసి యీశ్వరబీజమది కట్టువడునే
యిల రసవాదంబులేల సిద్ధించ"

(నవనాథచరిత్ర పుట 242)

ఈ పద్యంలో రసవాద విద్యద్వారా బంగారాన్ని తయారుచేసుకొనే వారిపాట్లు చక్కగా వర్ణించబడ్డాయి

ఆ కాలంలోని కోమట్ల రహస్యభాషను ఈ విధంగా వర్ణించాడు గౌరన-

"తక్కటిసెట్లు నాతని బిలిపింప
జేరి కోమటి బాసజెప్పె" పట్టింపు

భూరాము సల్లెదుభూరాములొందె
మరికెంబు బోదదమ్మని నొందెనతని
దరిమిగాలము త్రాటదమ్ముల నొందె
మలుచంపు బుడుగుల మాసల్లెదొందె
మలయకకాలము మాసల్లెదైన
వెలుకుల నొందేను వెస చెర్వులోన
దిలకింతమనుచు చింతింపుచున్నాడు"

(నవనాధచరిత్ర పుట 276)

అసలే ఇది రహస్యభాష-అందులో ఐదువందల సంవత్సరాల క్రిందటిది అందుచేత దీని భావమేమో తిరుమలేశునికికూడా తెలియదు కాకపోతే ఆనాటి వ్యావహారిక తెలుగు ఎలావుండేదో తెలుసుకోడానికి ఇది ఉపయోగపడ్తుంది

తర్వాత క్రీ శ 1324-1434 నాటివాడైన కొఱవి గోపరాజు రచించిన "సింహాసన ద్వాత్రింశిక" యను గ్రంథంలో పరిశోధకులకు కావలసిన విషయములు ఎన్నో ఉన్నాయి ఆ గ్రంథంలోని కొన్నిభాగాలను పరిశీలిద్దాం

ఆ రోజుల్లో శక్త్యాలయములలో నరబలులు జరుగుతూ ఉండేవి ఒక భైరవాలయంలో రెండు తలలను రెండు మొండెములను సెట్టిచూసి ఇలా అన్నాడట

"చంపుడి గుడి యిది యని యా
దంపతుల కళేబరములు తలలుంగని తత్
సంపాదిత భయ రౌద్రా
కంపితుడై సెట్టి బెగడికన్నులు మూసెన్"

(సిం ద్వాత్రింశిక1 భా పుట 78)

ఆరోజుల్లో ప్రజలకు శకునాలపై నమ్మకం ఎక్కువగా ఉండేది ఒక రాజకుమారుడు వేటకివెళ్ళగా అతనికి ఎదురైన అపశకునాల పరంపర ఈవిధంగా వర్ణించాడు గోపరాజు

సీ పిల్లలు పోరాదె బల్లియూకరత్రెళ్ళ
తమ్మళి పొదసూపె తుమ్మిరెదుర
తొరగ పోయిన లేగ కొరలుచు నొకక్కుర్తి
పరతెంచె క్రింపపై నరచెకాకి
ఉలుకు దొక్కడునూనె తలతోడ నేతెంచె,
మైల చీరల చాకి మ్రోలనెదిరె
కాకియును గోరువంకయు, రెక్కలపోతు,
నేటిరింతయు దాటి నెదమదిసకు
బైట వెరపుదప్పు పాలగుమ్మయు పారె
ఒంటి పాట పైడికంటిపిచె
ఎలుగుచేసె పెద్దవులుగు పామటుతోచె
దబ్బి బొచ్చిలిడియు నుబ్బులదర

(సిం ద్వా వ భాగము పుట 25)

నెక్కల్లువ్రాసే కరణాలు సాధారణంగా నమ్మదగినవారు కాకుండా ఉండేవారుట వారిని గురించి ఈ క్రింది విధంగా కొలవిగోపరాజు తెలియ జేగాడు

క॥ ఒకదెస దెచ్చినయాయం
బొకదిక్కున జెల్లువ్రాసి యొకదెస వ్యయమ
బ్లొకదిక్కున జన్నవ్రాసిన
బ్రకటంబుగ వాడు మిగుల పాపాత్ముడగున్

క॥ వహివారణాసి యనగా
మహిజరగినదిందు కపటమార్గంబుగ నా
గ్రహమున వ్రాసిన వానికి
నిహపరములు లేవు నరకమెదురై యుండున్

గీ రానిపైడి చెల్లువ్రాయుట యాయంబు
తక్కువై వ్యయంబు దెక్కుదౌట
లెక్కతుడుపువడట లిపిసందియంబౌట
చెల్లమరచుటయును కల్లపనులు

క  కరణము తనయేలిక కుప
కరణము నిర్ణయ గుణాధికరణము ప్రజకున్
శరణము పగివారలకున్
మకణము నాజెల్లు నీతిమంతుండైనన్.

సిం ద్వా 2వ భాగం పు 04 105

పైన వ్రాయబడిన భాష సరళంగాను మనకు అర్థంఅయ్యేట్లుగాన ఉండడం గమనించగలం పైగా ఆనాటి వ్యవహారాలూ మోసాలూ ఈనా వలెనే ఉండడం గమనార్హం

ఇంక ఈ ప్రకరణంలో ఈ శతాబ్దపు అతి ముఖ్యుడైన కవి సార్వభౌముడు శ్రీనాథుని రచనా విశేషాలను పరిశీలించుదాం

శ్రీనాథుడు శృంగార నైషధము క్రీడాభిరామము కాశీఖండము భీమేశ్వర పురాణము హరవిలాసము చాటువులు మొదలైన అద్భుత రచనలను ఎన్నింటినో చేశాడు భావగాంభీర్యంలోను భాషాపటిమలోను అవి మహోత్కృష్ట ములై యుండడంవల్ల ఈతనికి కవి సార్వభౌమ బిరుదం సరిగా సరిపోతుంది పైగా ఈతని రచనలు ఆనాటి సాంఘిక వ్యవస్థకు దర్పణాలని చెప్పవచ్చు ఇందులో కొన్నిటిని మాత్రం పరిశీలించి ఆనాటి వ్యావహారిక భాషాస్వరూపాన్ని తెలుసుకుందాం

పల్నాటి సీమలోని ప్రజల పరిస్థితులను గురించి శ్రీనాథుడు తన చాటువులో ఇలా చెప్పాడు

"జొన్నకలి జొన్నయంబలి
జొన్నన్నము జొన్నపిసరు జొన్నలె తప్పన్
సన్నన్నము సున్నసుమీ
పన్నుగ పల్నాట నున్న ప్రజలందరకున్

చిన్న చిన్న రాళ్ళు చిల్లర దేవుళ్ళు
నాగువేటి నీళ్ళు నాపరాళ్ళు

సజ్జజొన్నకూళ్ళు సర్పంబులన, తేళ్ళు
పల్లెనాటి సీమ పల్లెటూళ్ళు

రసికుడు పోవడు పల్నా
డెసగంగా రంభయైన నేకులే వడుకున్
వసుధేసుడైన దున్నును
కుసుమాస్త్రుండైన జొన్నకూడే కుడుచున్

హరవిలాసములో తిప్పయ్యసెట్టి యొక్క ఘనతను శ్రీనాథుడు అనేక విధాలుగా కీర్తించాడు ఆ సెట్టి ఏయే దేశాలనుండి ఏయే సరుకులను తెప్పించేది వాడో ఈ విధంగా తెలిపాడు

"పంజార కర్పూర వాదపంబులు తెచ్చె
జలనోంగి బంగారుమొలక తెచ్చె
సింహళంబున గంధ సింధురంబులు దెచ్చె
హురుమంజి బలుతేజి హరులు తెచ్చె
గోవ సంశుద్ధ సంకుమద ద్రవము తెచ్చె
యాంప కట్టాణి ముత్యాలు తెచ్చె
ఛోట కస్తూరిక పుటపోశములు తెచ్చె
చీని చీనాంబర శ్రేణి తెచ్చె
జగద గోపాలరాయ వేశ్యాభుజంగ
పల్లవాదిత్య భూదాన పరశురామ
కొమరగిరి రాజ దేవేంద్రుకూర్మిహితుడు
బాణజగజ్జెట్టి దేవయ ధామిసెట్టి"

(హరవిలాసము)

పై పద్యంలో పేర్కొన్నవి ఈ క్రింది ప్రదేశాలు

హురుముంజి–పర్షియాలోని హర్ముజ్ రేవు
పంజార–సుమత్రాదీవిలోని పన్‌సార్ పట్నం
జలనోంగి–మలయాలోని దయి ఉండవచ్చు
యాంప–సింహళంలోని జాఫ్నా

భోట—భూటాన్
తరణాసేరి—మరయాలోని పెరస్సేరిం
తవాయి—మలయాలోనిది
రమణ—పెగులోని రమన్న దేశం

కొండవీటి రాజ్యమంత్రియగు లింగన మంత్రి పంక్తిలో పలుమార్లు తృప్తిగా భోజనం చేసిన శ్రీనాథుడు ఆనాటి బ్రాహ్మణుల ఇండ్లలో చేయబడు తున్న భోజన పదార్థములను ఈ విధంగా వివరించారు

సీ॥ ఖండ శర్కర జున్ను కండచక్కెరలు దోసెలు
వడలఁ సేవపాసెములతోడ
కమ్మగా కాచిన కెరియాల నేతితో కమనీయ
పంచ భక్ష్యకుల తోడ,
సంబారములతోడి శాకపాకముతోడ
పక్వమైన పెసర పప్పుతోడ
తేనియధారతో పానకంబులతోడ శిఖర షాడబ రస శ్రేణితోడ
అచ్ఛలవణాదికములతోడ అమృత ఖండ
పాండురంబైన రథితోడ బ్రాహ్మణులకు
భోజనముపెట్టు ద్వాదశీ పుణ్యవేళ లింగమంత్రి నవీన రుక్మాంగదుండు
(భీమేశ్వర పురాణము —6— ప—60)

ఇంకా క్రింద పేర్కొన్నటువంటి రుచికర పదార్థాలను ఆరగింపజేసేవారట.

"ద్రాక్షా పానక ఖండశర్కరలతో రంభాఫల శ్రేణితో
గోక్షీరంబులతోడ మండెగలతో క్రొన్నేతితో పప్పుతో
నక్షయ్యంబగు నేరుబ్రాల కల మాహారంబు నిశ్శంకతన్,
కుక్షుల్ నిండగ నారగించి మియక్షుద్ధక్షుధా శాంతికిన్
(భీమేశ్వర పురాణము 6-2 ప 42

అంతేకాదు భక్ష్య చోజ్య బోష్య లేహ్య పానీయములలోని పలు రకాలను కాశీఖండంలో ఈ విధంగా వర్ణించాడు.

కనక రంభావలాశ పాత్రంబులయందు విచిత్రంబుగా గల వంట కంబుఌ అపూపంబులు లడ్డువంబులు ఇడ్డెనలు కుడుములు అప్పడంఌలు ఇప్పట్లు గొల్లెడలు జిల్లెడుకాయలు దోసియలు సేవియలు అంగరపోలు సారసత్తులు బొంతర కుడుములు చక్కిలంబులు మడుగుబూవులు మోదండలు పుండ్రేక్షు ఖండములు పిండ ఖర్జూర ద్రాక్ష నారికేళదళి పనసజంబూ చూతవిపుచ దాడిమీ కపిత్థ కర్కంధూ ఫలంబులు గసగసలు పైసరుంబులుగ ములు, చెరకు గుడములు, అరిసెలు బెసకిపలియము లవరుగులు చిరుగడములు బడిదెములు బులపలు బులివరకలు పప్పురొట్టియలు చాపట్లు పాయసంబులు కర్కరీకాంవెల్ల కూష్మాండ నిష్పావపటిలికాకాశాలాబూసి దూదుంబర వార్తాక బింబికా కరవిందశలాటువులును కందయుంబొందయు చారులు దియ్యగూరలు పచ్చడులు ఇజ్జులు గిజ్జుబుఌ వడియంబులు కడియంబులు గారంబుఌ గంధతోయంబులు ఉండ్రలు నానుబ్రోయును అనుములు మినుములు బుడుకులు సిలిమిడియును, చలిమిడియును ద్రచ్చెరయు వడయును నుక్కెరలు చరలు నేతులు దోనెతొలలు బిట్టును గట్టను దానతిమ్మ నంబులను దోపఌ పూపలు మోదకంబులును గుండోదకంబులు వడ్డించిరి"

(కాశీఖండము)

పై వంటకములలో చాలావాటిపేర్లు మనకు ఈనాడు పరిచయమై ఉండదం గమనార్హం

సీసపద్య రచనలో శ్రీనాథుడు తనకుతానేసాటి మచ్చుకు ఒక పద్యం చూద్దాం

సీ చెలువారు క్రొమించు నిలువుటద్దములలోఁ
ప్రతిబింబములుగానఁ బడిన కతన
సికతామయంబైన సీమాంతరంబున
పాదపద్మంబు లేర్పడిన కతన
నలువోతయును బోలె నాకస్మికంబైన
యంగాంగ సంస్పర్శయైన కతన

దిక్పాలురొసగిన దివ్యపుష్పంబులి
బహులంబులగు సౌరభముల కలెనె

తే. విరహ వి భ్రాంతి నొక్కొక్క వేళయందుఁ
గళవళపు వింత భాషల కలన నప్పు
డెవ్వడో యొక్క మాయావి యేగుదెంచె
నంతిపురమునకిని లోఁగి రజ్జముఖులు

(శృం నై 6-47 4-48)

ఈ విధంగా శ్రీనాథుడు వ్రాసిన ప్రతి గ్రంథంలోను చక్కని సీస పద్యాలు మృదుమధురమైన భాషలో అనేకం ఉన్నాయి ఈనాడు మనం ఉపయోగిస్తున్న వ్యావహారికభాష ఈతని కాలంనుంచీ రూపు దిద్దుకోసాగింది అని చెప్పవచ్చు



# 10

## 15 వ శతాబ్దపు కవులు—పోతన

తెలుగు వారందరికి ఆరాధ్యదైవం శ్రీరామచంద్రుడు అట్టి శ్రీరామ చంద్రుని ఆనతి చొప్పున శ్రీమద్భాగవతాన్ని తెనుగులోకి అనువదించినవాడు బమ్మెర పోతనామాత్యుడు ఈ మహాభక్తుడు 405- 470 సం ౹౹ నాటివాడు ఈతని ఆంధ్ర భాగవత కావ్యంలోని భాష చెఱకు పానకంవలె అతి మధురంగా ఉంటుంది ఈ భాగవతములో పచన భాగము మూడింట ఒకపాలు భాగవత రచనకు పూనుకొన్న వైనాన్ని పోతన ఈ విధంగా తెలియజేశాడు

"కొందరకు తెనుగు గుణమగు
గొందరకు సంస్కృతము గుణమగు రెండుం
గొందరకు గుణములగు
నందర మెప్పింతు కృతులనయ్యెయ్యెడలన్"

"మానిత సత్కవిత్వ మహిమన్ నిను రామవిభుండె మెచ్చియిన్
పూనిక నాంధ్ర భాగవతముం దన కంకిత మాచరింపగా
దానెవచించె నీయతుల ధన్యత యేమన రామభూపు నా
స్థాన కవీశ్వరా యితర ధారుణి నాధుల నాశ్రయింతువే
(భా 6-28)

"ఇమ్మను జేశ్వరాధముల కిచ్చి పురంబుల వాహనంబులున్
సొమ్ములు కొన్ని పుచ్చుకొని సొక్కి శరీరము వాసికాలుచే
సమ్మెట వ్రేటులంబడక సమ్మతి శ్రీహరికిచ్చి చెప్పెనీ
బమ్మెర పోత రాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్

చ "నవమాదర్యము నించి భక్తిరసమున్నా నిప్రకారంబులన్
చవులూరంగ రచించి మోక్షపదవీ సామ్రాజ్యముందెంచి మా
ధవు నకారము ముందు నిల్పినటు లుద్యద్దీకి వర్ణింపగా
కవివో భక్తిరసంపు ముద్దవాగదా క్రమోక్తి సంశీలనా

పైన పేర్కొన్నవి సంస్కృత పదజాలం ఎక్కువగా ఉన్నపద్యాలు ఇంక తెలుగు పదాలు ఎక్కువుండి సరళమైన భాషలో నున్న పద్యాలు చూద్దాం రుక్మిణీ కల్యాణంలో రుక్మిణి మనోవ్యాకులతను పోతన ఎంత మనోహరంగా చిత్రించాడో ఈ క్రింది పద్యాలలో చూడవచ్చు

శా "లగ్నం బెల్లి వివాహముంగదిసెనే నారాడు గోవి
ద దు ద్విగ్నంబయ్యోడి మానసంబు వినెనో వృత్తాంత
మున్ బాహ్మణుం, డగ్నిద్యోతను డేటిక్రిందడసెన్
యత్నంబు సిద్ధించనో భగ్నంబై చననో విరించి కృత
మెబ్బంగిం బ్రవర్తించునో

(భా రు క 48)

మ ఘనుడా భూసురు డేగెనో నడుమ మార్గ శ్రాంతుడై
చిక్కెనో వినికృష్ణుండిది తప్పుగా దలచెనో విచ్చే
యునో యీశ్వరుండను కూలింప దలంచునో తలంపడో
యార్యా మహాదేవియున్ నను రక్షింప నెఱుంగునో యె
ఱుంగడో నా భాగ్య మెట్లున్నదో (భా రు క 49)

ఇంక ఈ మహాకవి వచన శైలి ఎలా ఉంటుందో పరికిద్దాం

"అని యొండొరులందెలుపుకొని రోషంబులు హృదయంబుల నిలుపుకొని సంరంభించి తను త్రాణంబులు వహించి ధనురాది సాధనంబులు ధరియించి పంతంబు లాడి తమ తమ చతురంగ బలంబులంగూడి జరాసంధాదులు యదువీరుల వెంటందాకి నిలునిలుండని దిక్కరించి పలికి యుక్కుమిగిలి మహారథంబులమీద సలిల ధారలు గురియు ధారాధరంబుల చందంబున బాణవర్షంబు గురిసిన యాదవసేనలంగల దండనాయకులు కోదండంబు లెక్కిడి గుణంబులు మ్రోయించి నిలువంబడిరప్పుడు

(భా రు క 75)

ఈ పోతనామాత్యుడే రచించిన వీరభద్ర విజయము' అనే కావ్యం లోని రెండు పద్యాలను పరిశీలిద్దాం. ఈ కావ్యంలోని వచనభాగం బాగా తక్కువ కాని కావ్యమంతటను శైలి మృదుమధురంగా ఉంటుంది.

సీ॥ చీనాంబరము లు చెలువొప్పఁ గట్టడు
మద సింధురేంద్ర చర్మంబుగాని
రత్నకంకణములు రమణమై దొడగడు
ఫణిలోక రాజకంకణముగాని
చందన గంధంబు జాణఁడై పూయడు
మదపంచబాణభస్మంబు గాని
పుష్పాలు దండల భోగియై తురుమడు
వెంయింతలేని రేవెలుగుగాని

తే యూరనుండనొల్ల దొలుకులతో గాని
యెనసి హయమునెక్క డెద్దుగాని
చెలువ యేమిచెప్ప సిగ్గయ్యెడిని వెఱ్ఱి
యెపగ నెపుడు శివుని వినవె చెపుమ (వీ వి అ. 2-ప 277)

ఇవన్నీ శివుని ఆకార విశేషములవర్ణనములు

కII అని పలికిన చెలులందఱు
తను బట్టెదరని తలంచి తత్తరపడ గాఁ
గను గొని దండము ద్రిప్పుచు
వనితలతో బ్రహ్మచారిపటు డిట్లనియెన్
(వీ వి అ 2 ప 282)

ఈ 15వ శతాబ్దమువాడయిన తాళ్ళపాక తిరువేంగళనాధుడు రచించిన పరమయోగి విలాసము' అనే గ్రంథం జాను తెనుగులో జాలువారుతూ ఉంటుంది ఈ కవిని తాళ్ళపాక చిన్నన్న అనికూడా పిలిచేవారు ఈతని కవిత్వంలో పూర్తి సంస్కృత సమాసాలతో ఉండే పంక్తులు కానరావు అంతటా తెలుగునుడికారమే తేటరిల్లుతుంటుంది భాషాపరిశోధనలకిది అమూల్యమైన గ్రంథం ఈతని రచనలోని కొన్ని భాగాలను పరిశీలిద్దాం

ఆరోజుల్లో రెడ్డివేషాన్ని ఈ కవి ఇలా వర్ణించాడు

"బసపుమంచుల తలపాగచెట్టంబు కసిబిసిమెసగు బాగాం పిడియము
మిన్నదేరెడు దొడ్డమెడనూలుమిగుల పన్నియగల మాధవశి
పచ్చడంబు
దళసరియగు దేవదారు గంధంబు వలకేలగనుపట్టు వంకుటుంగరము
డొల్లబోగులును కాటుకపప్పుదేరు పిల్లిగడ్డము పడిబెట్టు
మీసలును
సలపత నాందోళికాయాధుడగుచు అలనాటి పూర్వికుడగు పెద్దిరెడ్డి
పరమయోగి విలాసము-పుట 478)

ఆరోజుల్లోని వైద్యుల వేషాన్ని ఈకవి ఇలా తెలిపాడు

"చంకమందులసంచి జగజంపుసలువ పొంకమై
నిఱర్ణముల నొప్పుదూది కునిపడ జుట్టిన
కురుమాపుపాగ అనువంద పంచలోహంపుయుంగరము
ఉరుతరంబైనట్టి యూర్థ్వపుండ్రంబుకరమొప్ప
వలకేలి కరకకాయలును బెరయపచ్చడముతో
పెనపడ సంధిసరగనుపట్టు బాహచపు స్తకము
బనుపడలో గుణపాఠంబు చదివికొనుచు యూలికలు
దిక్కుల చూచికొనుచు అన్నగరననుండునరదేగుదెంచె
(ప యో విలాసం—పు౹ 460)

అరోజుల్లో కాసెవారు (ఇండ్లుకట్టువారు) ఇలా ఉండేవారట

"కలయనాచార్యుల కాసేలనపుకు పిలిపింపవారలు
పెనుఇన్నిదములు చంకల శిల్పిశాస్త్ర పుస్తకములు
వంకవోజుట్టిన వలుదపాగలును కొలదిరేఖలు
వడికోసినయట్టి యెలమించి వలకేలి యినుప
కమ్ములును చేరువనిలిచిరి" (ప యో విలాసము పుట 548)

ఇంకొక్కచో ఆరోజుల్లోని దొంగలు వారి సాధనాలగురించి ఈ విధంగావ్రాశాడు

"చేయన ్మ ఎకవారు చెప్పులు రాగిచాయము దేప
నచ్చపుఁలిదట్టి కెలవంకియును ఇసుము కన్నపు
గత్తి యెడదట్టిలోన పొసగిన దివ్యార్పుబ్రుఖవ్వల
కోవితలముఖ్ను బొక్కు నిద్దపుదద్దగోరుబలపంబు
బదనికల్ బంతిక త్తెరయు"

వారు దొంగితనం చేసేవిధానం ఇలా తెలియజేశాడు

"గురుహేంబింబంబు గొలుసునఁగట్టి కదలింప
నాసన్న గనిదివారలది యంమకుని యంతకతను
గ్రమ్మరను అలగొలుసున తొఁటియట్లనెన్నడును
బలసి చేకకొనంగ "

(ప యో విలాసము పుటలు 485 506)

పైన పేర్కొన్నవాటిని పరిశీలిస్తే తాళ్ళపాక తిరువేంగళనాధుడు ఎంతటి సరళమైన భాషలో వ్రాశాడో విశదమవుతుంది పైగా ఆనాటి భాష ఈనాడు మనం ఉపయోగించే వాడుక భాషను బాగా పోలివుండడం గమనార్హం

ఈ కాలానికి చెందిన మరొక ముఖ్యమైన కవిని ప్రస్తావించి ఈ ప్రకరణము ముగిద్దాం అతడే పిల్లలమర్రి పినవీరభద్రుడు శృంగార శాకుంతలము జెమినిభారతము వంటి ప్రఖ్యాత గ్రంథములు రచించినవాడు ఈతడు క్రీ శ 450- 480 ప్రాంతపువాడు ఈతని కావ్యాలు కూడా ప్రధానంగా పద్యాత్మకము లైనట్టివి అయినా శైలి ఎంతో మనోహరంగానూ సరళంగానూ ఉంయింది

ఈతడు రచించిన శృంగార శాకుంతలములోని దుష్యంతుడు శకుంతల సఖులైన అనసూయ ప్రియంవదలతో శకుంతలకి పుట్టు బాలుని సింధు రాజ్యాధినేతగా చేస్తానని ప్రమాణంచేసే ఘట్టం ఎంత మనోహరంగా చిత్రించబడిందో చూడండి

క॥ అనవుడు నవ్వినతంతోఁ
జనపతి యీపనికినేల సందేహము నా

వనలక్ష్మికిఁ గాశ్యపముని
మనుమనికంటెన్ మఱొకడు మాన్యుడు గలడే

సీ నిజముగా నీబోటి నెలతపైగూరిమి
గలుగు నాయంతరంగంబు సాక్షి
కలహంస కీరకోకిలములు గొలువనోలగమున్న
యీ వనలక్ష్మి సాక్షి
కుధర కన్యానాథ కోటీర రత్నంబు
చంద్రుండు మా కులస్వామిసాక్షి
యాలికలోచనమూర్తియైన కాశ్యప మహా
మౌనీంద్రు పాదపద్మముల సాక్షి

తే సారసత్య చరిత్రులు మీరుసాక్షి
యీలతాంగిక సుతు డుదయించుపుణ్య
మేనుజేసిన నతని నాయేలుసకల
సింధునేమికి యువరాజు జేయువాడ

వ అని యివ్విధంబున నవ్విశ్వంభరాభర్త విశ్వాసంబుచేసిన విశ్వామిత్ర పుత్రిందెచ్చి గాంధర్వం బమంత్రకంబుగావున నా రాజు హస్తంబునకు నారాజవదన కరసరోజంబిచ్చి శచియు శతమన్యుండు శరధి కన్యయు శార్ఙ్గపాణియు శైల రాజకన్యయు శశాంక శేఖరుండులు బోలె శశివదన శకుంతలయు శశికులావతంసంబు దుష్యంతుండును ననుకూల దాంపత్య సౌఖ్యంబు లవిచ్ఛిన్నప్రీతి ననుభవింపుదురుగాక యని యనసుయా ప్రియంవదలు దీవించి వాసనా ప్రసవముఖశంబుల నిరువురి శిర ంబులంజల్లి పల్లవ తల్పంబునకుఁ గొనిపోవునెడ

పైన పేర్కొన్న వానిలో సంస్కృత పదాలు ఎక్కువగా ఉన్నా అవి క్లిష్టంగా లేకపోవడం గమనించగలం పైగా అనుప్రాసలయందు ఈ కవికి గల మక్కువకూడా ద్యోతకమవుతుంది

ఇంక ఈ పీరభద్రకవి విరచితమైనదేయైన జైమిని భారతాన్ని గురించి కొంచెం ముచ్చటిద్దాం

పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు జైమిని భారతరచనకుగల కారణాన్ని ఈ విధంగా తెల్పాడు. ఈతని యేలిక సాళ్వ గుండయ నరసింగ భూపాలుడు

"ఆ రాజపరమేశ్వరుండొక్కనాఁడు కురుపకురు కరూశశక మగధ మారాళలాటభోట గాంధారాది సింధు పరివేష్టిత వసుంధరారమణీ కిరీటమణి గణకిరణజాల బాలాతపస్మేర రంజితతరుణ చరణారవిందుండునై, లీలావతీ కరకిసలయాలోల చామరవాల చామరసమీర చలితాంతరంగుండగుచు నాయికా మధురగాన తానమానవిరుద ప్రపంచ సంచితానంద కందళితమందస్మిత వికస్వర గండమండలుండును సభభవనాభి నవరత్నస్తంభచ్ఛాయ ప్రతిబింబిత మనోహరాకారుండునునై ఉర్వ్యాసన సహాసన్న రాజన్యశిర ప్రసవ వాసనా ముద్రితంబైన భద్రాసనంబునం బేరోలగంబుండి పురాణేతిహాస కథా ప్రసంగంబుల వినోదించుచు

కం॥ నామది నిరతము భారత రామాయణకథలం బ్రేమ రంజిలునందున్
జైమినిభారతమనగా భూమినపూర్వము పురాణముల గణియింపన్

గీ॥ ఆపురాణంబుగన దెనుగయ్యెనేని చెప్ప
నేర్చునకవియు ప్రసిద్ధుడేని
దెను గుకడికారమునమించు గనియెనేని
గంధనము కమ్మవలచిన చందమగుచు

వ॥ అని సభాసదుల మొగంబులుచూచి నవధరించిన నారాజసత్తము చిత్తంబెఱింగి వారిట్లని విన్నవించిరి.

(జై. భా. ప్ర. ఆ 6 17 8)

వ॥ ఆహవోత్సాహదోహలస్మృన నమ్మహీవిభుండు శతాంబమాతంగ తురంగ సుభటపుంగవ సంగతుండై పురంబు నిరమించి సమరభూమి సమీపంబున వచ్చి యా సమీపంబున యుగాంతకాల కాలుండునుంబోలె ప్రచండ గదాదండ మండిత భుజోద్దండుండై భండనంబున కేమరుచూచుచున్న వృకోదరు విలోకించి యలోకసామాన్యంబులగు నతనితేజో విశేషంబులకు నద్భుతంబు నొందుచు జన్యంబున సైన్యంబునెల్ల సమయించి సన్యస్తంభయుండై నిజధను॥

కోటివిన్యస్త హస్తుండై యున్న వృషకేతుం గనుంగొని శిర కంపంబుచేసి తన మనంబున

ఉ కంపిత దిగ్విభాగముగ గాసిలివచ్చిన నన్నొకింత వీ
క్షింప డు సైన్యమున్ సరకుసేయడు సింహకిశోరవృత్తిగ
క్షింపుచు నున్నవాడు మదిమృత్యుభయం బిసుమంతలేక యీ
తెంపరికర్మ పాశములుద్రెంప గ నిల్చినయోగికై వడిన్

గీ అని బలంబు- గర్గనందనునిమీ దః
బంపువిట్టినవాని సంభ్రమముచూచి
రోషతామ్రాక్షు డగుచు మారుతసుతుండు
ఘనగదాదండ మంత్రించి కదలుటయును
జైమిని భారతము అశ్వమేధ పద్యము–ద్వితీయశ్వాసం 45 46)

పైన పేర్కొన్న విషయములనుబట్టి మనం ఈ క్రింది విషయములు గ్రహించగలం

పరమయోగి విలాసంవంటి కావ్యములను రచించిన తాళ్ళపాక తిరు వేంగళనాథుడు వ-టి కవులు తానుదెనుగుపై గౌరవముతో అందు రచనలు చేస్తూ వచ్చారు.

సంస్కృత ప్రాబల్యం తెలుగుకావ్యాలపైద అంతకంతకి ఎక్కువ కాసాగింది బమ్మెర పోతనవంటి మహాకవి శ్రీరాముని ఆజ్ఞప్రకారమే భాగ వతాన్ని ఆంధ్రీకరించినా అందులో విస్తారంగ సంస్కృత పదాలుండడం ఇందుకు తార్కాణం

పిల్లలమఱ్ఱి పినవీరభద్రుని కావ్యాలలో వచనభాగం బాగా తగ్గి పోయింది సంస్కృతపదాలుబాగా విస్తారంగా వాడబడ్డాయి శృంగార శాకుంత లములో చిన్నచిన్న సంస్కృత సమాసాలు వాడిన ఈకవి జైమినీభారతంలో సుదీర్ఘ సమాసాలు ఉపయోగించడం గమనార్హం తర్వాత అనుప్రాసయందు ఇతనికికల అభిమానంకూడా జైమినీభారతంలో స్పష్టంగా గోచరిస్తుంది.

అంతకంతకూ ప్రబలుతున్నట్టి ఈ సంస్కృత ప్రభావం ముందు శతాబ్దంలో అంటే కృష్ణరాయల కాలంలో పరాకాష్ఠ నందుకుంది అట్లాగే కావ్యాలలో వచనభాగం కూడా అంతకంతకి తగ్గిపోసాగింది



# 11

## సాహిత్య స్వర్ణయుగం-కృష్ణదేవరాయలు

ఆ తెలుఁగదేలయన్న దేశంబుదెలు గేను
దెఱగువల్లభుండ దెలుఁగొకండ
యెల్లనృపులుగొలువ నెఱు గవేబాసాడి
దేశభాషలందఁ దెలు గులెస్స

(ఆముక్తమాల్యద – ఆ 1 ప 15)

స్వప్నములో ఆంధ్రవిష్ణువు సాక్షాత్కరించి ఆంధ్రభోజుడు - కవి కుల బాంధవుడైన శ్రీకృష్ణ దేవరాయలను కావ్యరచనకు ఆదేశించాడు ఆ ఆజ్ఞమేరకు రాయలవారు ఆముక్తమాల్యద మహాకావ్యాన్ని రచించారు దీనిని తెలుగులో వ్రాయడానికి కారణం వారు పై పద్యంలో పేర్కొన్నారు

ఈ ఆంధ్రభోజుడు కవులను ఆదరించుటేకాక తాను స్వయంగా ఆముక్తమాల్యద మహాకావ్యాన్ని రచించాడు మచ్చుకు ఇందులోని ఒక పద్యం చూద్దాం

క తదిదుత్సారితవణభృ
త్పటలి నిరన్నంబులయ్యెఁ దక్కవుబర్హుల్
నటన పరిహర్షహేతు
త్కటలాభంబిడునెమదికుధన్నిర్వ్యట్టున్

(ఆముక్తమాల్యద ఆ 4 ప 122)

వ విశేషించియు నప్పార్వతీయజలంబులోనం గూడుకొన్న రాజునకుఁ బ్రజాబాధ దఱు గదెట్లెని బెదరువాసి వారలంజేకూర్చుకొనవలయు నవిశ్వాసంబును విశ్వాసంబును నలుకయు నెలమియు నతివైరంబున సత్యానుకూల్యంబును నల్పులగుట నల్పంబుననయగు (ఆ మా ఆ 4–222)

పైన పేర్కొన్న ఉదాహరణలనుబట్టి రాయలవారిశైలి కదళీపాకంగా ఉంది పండితులకు మాత్రం రంజకముగా ఉండేటట్లనిపిస్తుంది

రాయలవారి ఆస్థానంలోని ఈ దిగువ ఎనిమిది మంది కవులూ అష్ట దిగ్గజాలని పేర్గాంచారు వారు ) అల్లసాని పెద్దన్న 2) నందితిమ్మన 3) ధూర్జటి 4) భట్టుమూర్తి 5) పింగళి సూరన 6) రామరాజ భూషణుడు 7) మాదయగారి మల్లన 8) తెనాలి రామకృష్ణుడు అనువారు వీరి రచనాశైలిని కొంచెంగా పరిశీలిద్దాం

అల్లసానిపెద్దన విరచితమైన "మనుచరితములో భాషాశైలిచూడండి హిమనగ సౌందర్యాన్ని ఇలా వర్ణించాడు

క ఉల్లల దలకాజలకణ
పల్లవితకదంబముకుళ పరిమళలహరీ
హల్లోహల మదబంభర
మల్లధ్వను లెస గవిసరి మరుదంకురముల్
మను ఆ 2 ప 6)

వ యుగనిగమ సమయసముద్భూత జీమూతపటలంబునంబోలె గైలాసగిరి నితంబప్రాంత కాంతార పర్యంతంబు నిరంతరంబై కాఱుకొన్న యొక్క గహనరేఖం గరాంగుళింజూపి భూపతికిట్లనియె "
(మనుచరిత్ర ఆ 4-వ 15)

ఈ కావ్యంలో వచనభాగం ఆరోవంతు మాత్రమే కావ్యమంతా కూడా పైన పేర్కొన్న శైలిలో నారికేళపాకంగా ఉంది కేవలం పండితులకు మాత్రం అర్థమయ్యేటట్లుంటుంది

కృష్ణరాయలు పెద్దన నారికేళ పాకంలో వ్రాసినా అష్టదిగ్గజాలలోని మిగిలినవారు సరళమైన శైలిలోనే వ్రాశారు

నందితిమ్మన వ్రాసిన పారిజాతాపహరణంలోని ఈ పద్యం చూడండి ఎంత మధురంగా ఉందో

సీ విరహులమై సోకి వేడియౌ వెన్నెలఁ
బచ్చివెన్నెల నులివెచ్చఁ జేసి
కలువపుప్పొళ్ళచే గసటైనవెన్నెల
నలిప న్నెలలోన వడిచితేర్చి
చంద్రకాంతపునీట జాఱైనవెన్నెల
ముదురువెన్నెల జుఱ్ఱు బదనుచేసి
సతులమైపూతఁ గాఁగి సాఁగించువెన్నెల
దనుపువెన్నెల రసాయనముగూర్చి

తే చిగురు ఫలకాని జాతంబు సేయఁ బూని
కొలముసామ్ములందఱఁ గూడ బెట్టి
వంతుగలయంగ బువ్వంపు బంతివిందు
పెట్టెనెలమి జకోరపుఁబేర టాండ్రు
(పారిజాతాపహరణము-ఆ ప 48)

వృషభ గతిరగడ

కొమ్మ వేగిరమేటికే కొనగోర గోర టవిరులుగిల్లు
తమ్మిపువ్వులమీద జలములు తారతారకయుంత జల్లుమా
మృగవిటుచనః మేనుచుట్టుకన మేలమేలతనిటులు వేయగ
వగవనేటికి జూడుమీ గోరవంకవంకఁ బ్రియుండుడాయగ
నలుగనేటికి ముద్దుపుమీ చెలువారవారిణయన? మొల్లలు
పొంటి? సైపవుమాకు నీకయిపోలు చోలలివడికల్లలు
(పారిజాతాపహరణము-ఆ 4- 6

పై ఉదాహరణలుచూస్తే తెలుగు భాషలోని సౌందర్యమంతా ఈతడు స్వంతం చేసుకున్నాడేమోననిపిస్తుంది

ఇప్పుడు ధూర్జటి రచించిన శ్రీకాళహస్తి మహాత్మ్యాన్ని పరిశీలిద్దాం

వ ఇట్లు ప్రతిదిన ప్రవర్ధమానంబులగు నతని గుణంబులు శివభక్తి లక్షణోపమానంబులు సమానంబులై చెలువొంద దందెయుఁబుళింద బృందార

కుందును నంచనుతిన్న దనంబున కానందకందళిత హృదయార విందులై తిన్న దని పేరుపెట్టిన నప్పుడావ్యక్తమధుర కల్యాంబగు బాల్యంబున,

సీ చిట్లపొట్లాకాయ సిరిసింగణావత్తి
గుడుగుడుగుంచాలు, కుందెనగుడి,
డా గిళ్ళి ముచ్చులాటలు గ్రచ్చకాయలు,
వెన్నెలకుప్పలు, తన్నుబిల్ల,
తూరన తుంకాలు, గీరనగింజలు,
పిల్లదీపాలంకి బిల్లగోడు
బిడుగుదువ్వలపోటీ, చెండుగట్టినబోటి,
యల్లి యుప్పన బట్టి లప్పళాలు.

గీ చిక్కనాబిల్ల లోటిళ్ళు చిందజాడి
యైన శైశవ కీడా విహారసరణిఁ
జెంచుకొమరులతోడనుద్ధించుకాడుఁ
దిన్న డభినవబాల్యసంపన్నుడగుచు
(కాళహస్తి మహాత్మ్యం – ఆ 8–81 88)

ధూర్జటిశైలి సరళంగా ఉండడమే కాకుండా ఆనాడు వాడుకలో ఉన్నట్టే అనేక బాల్యక్రీడలను తెలియజేస్తోంది. ఇదే విధంగా ఈ కావ్యంలో ఆనాటి సాంఘిక వ్యవస్థను తెలిపే విశేషాలు ఎన్నో ఉన్నాయి

ఇంక తెనాలిరామకృష్ణుని పాండురంగ మహాత్మ్యము లోని విశేషాల్ని గమనిద్దాం

గృహస్థు సుఖవంతమైన జీవితాన్ని ఎప్పుడు గడపగలడో చక్కగా తెలియజేశాడు రామకృష్ణ కవి

సీ పరిణీతయగునింతి ప్రతికూలగాదేని
తనయుండు తనయాజ్ఞదాట డేని,
నిజసహోదరులు వినీతులై మనిరేని
కొదలోరపుదక్కి గొణగదేని

కః తురీలువున దుఃగొడవచూపదయేని,
ఋణమను పాతకం బెనయదేని
తేజోగరిమ పరాధీనత జెడదేని
సిందాంధకారంబు నెరయదేని,

తే న్యాయమున మొల్లములపెల్లుదాయునేన్ని,
యతిథి సంతర్పణంబింట నమరునేన్ని
సముచితాచారమును గొనసాగునేని,
కలదె గృహమేధి ధర్మంబు కంటెమేలు?

(పాండురంగ మహాత్మ్యము—ఆ 5-166)

వ॥ నాతోడం గూడియాడు వడుగులు బడుగులయ్యును వడిచెదరక కరకమెఱపి యేము సంకల్పించి మున్నే తేర నమకట్టిన పొందరి కంబునకుఁ బాండురంగసేవా సావధానులై చనిరి, నేనుగూడి వీరితోడు దప్పినశెఱంగున నిచ్చటం దడసితి

(పా మ ఆ 4-వ 58)

ఈతని శైలి ఎంత సులభగ్రాహ్యంగా ఉందో గమనించండి.

ఇప్పుడు మాదయ్యగారి మల్లన ప్రణీతమైన 'రాజశేఖర చరిత్రము లోని కొన్ని భాగాలను పరిశీలిద్దాం

సీ కనకావనీధర కార్ముకవరలబ్ధుఁ
డను పెంపుగాంచినయతఁడితండు
మునితవ ష్షష్ఠాంశమునకుఁ బాత్రుడునాగ
నవనియంతయు నేలునతడితండు
అఖిలకంటకుఁడై న యంవిశంకటడైత్యు
నదటుపోకార్చినయతడితండు
పులినోరికందయై పోయినమనభాను
మరిఁగ్రమ్మఱించిన యతఁడితండు

గీ చూడరమ్మ? మనోహర శుభచరిత్రు
భువననయన చకోరికా పూర్ణచంద్రు
సజ్జనావనదాక్షిణ్య జన్మభూమి
యనుచు బొగడుచు దీవింప నాదరమున
(రాజశేఖర చరిత్రము-ఆ 2 - ప 2

వ మఱియు నంతకంతకు జెన్ను మిగులవెన్నెల మున్నీరుబెట్టు నిట్ట వొడిచినందొట్టి ప్రపగలింటి చందంబున నందంబై కనుపట్టినప్పుడప్పురిల్లు విరహపరితాపంబుల జీకాకులగుచుం దెగి మనశోకంబులగు చక్రనాకంబులును సరవిరిసి నెఱసి చెంగలించు చెంగల్వ విరులకచ్చుల మెచ్చుం క్రొత్తనెత్తావి మొత్తంబులు నెత్తుకొని హత్తుకొని మెత్తమెత్తనందిరుగు జిలిబిలి వలికరుదలి బలంబులును నిండు నెలమగండు గండు మెఱసియేతేర దేటిచూచిన తౌగ మరువ విరుల నిగనిగగుడంజూపు జాలపంజాలి యందంద యందలి మధుర మధుర సకలవివరంబు లెసకమెస గం గ్రోలిమై ఎఱతఅంచుపఱుచు తుమ్మెద కొదమ పదుపులును (రా చ ఆ 3 వ 42)

రగడ

"పట్టు పట్టుమనిపడ తుకచెంగున నెట్టుదాటినే
ముది పెలుచంగన
నలిపివై వకే నపకవికావలి యలినీలాలక
యది మా కావలి
పోద బికమున్నది వోమున్నాదకు
నది బెదిరించిన నటునన్నాదకు
పొగడ్రబా లియేపోనేలే వడి
నిగురుతోడి కౌవెంతయులేవడి

(రా చ ఆ 2- 50

పై ఉదాహరణల ద్వారా మల్లనకవికి కూడా అనుప్రాసలు వంటి రచనా విశేషముల మీద అభిమానమని తెలుస్తోంది ఈతని శైలికూడా సులభ

గ్రాహ్యంగా ఉండడం గమనించదగ్గది తర్వాత రామరాజభూషణుని గురించి తెలుసుకుందాం ఈతడు రచించిన వసుచరిత్ర అత్యుత్తమ ప్రబంధాలలో ఒకటిగా భావించబడుతోంది ఈ కవి హరిశ్చంద్ర నలోపాఖ్యానము అనే ద్వ్యర్థి కావ్యాన్నికూడావ్రాశాడు ఇందులో ప్రతిపద్యమూ అటు హరిశ్చంద్రుని కథను ఇటు నలచరిత్రనూ తెలుపుతోంది దీనిని సారస్వతగారడి అనవచ్చు

ఈతని వసుచరిత్రము లోని కొన్ని భాగాలను పరిశీలించి ఇతని శైలిని అవగాహన చేసుకొందాం

సీ మోహోపదేశ తమోముద్రితములైన
కను దమ్ముల హిమంబులనిపరాదు
శ్రమబిందు తారకాగమభిన్నకుచచక్రాక
ములఁజంద్రనామంబు దల పరాదు
శీర్యదాశావృంత శిధిలితాసులతాంత
మసియాడపీవనల్విసరరాదు
పటుతాపపుటపాకపరిహీణతను హేమ
మింకఁబల్లవపుటార్చిద గరాదు

తే॥ లలనకాసంగకీలికీలా కలాప -
సంతతాలీఢహృదయపాత్రాంతరాళ
పూరితస్నేహపూరంబు పొంగిపొరలఁ
జల్లని పటీరసలిలంబుఁ జల్లరాదు (వసుచరిత్ర-అ 8- 80)

ఇది అన్నివిధాలా తెలుగు సారస్వతములోనే అద్వితీయమైన పద్యమని పండితులంటారు

క వీనులవిందై యమృతపు
సోనలపొందై యమందసుమచలదళిసీ
గానము క్రందై యాస్వనన
మానందబ్రహ్మమైన నధిపతివల్కెన్ (వసుచరిత్ర-అ 2-14)

వ ఇట్లు జంభారి కుంభినీపతి క ప్రతిమాన విమానంబు సమర్పించి సుఖంబుండుమని చనుటయు నపరిమిత కుతూహలంబున నచటి తపసుకాన్నృపతి కపుడు పరిచర నామధేయం బు కించి సంకీర్తనంబు గావించి రనంతరంబ యనంత విజయకీర్తి లాభసౌభాగ్య ధన్యుండగు నారాజు ళ్యండు

వసుచరిత్ర ఆ 8– 8)

వృషభ గతిరగడ

బాల బాలరసాలమిది పికపాలిపాలిటి యమరసాలవిగేలి గేలిడి గుచ్ఛ గడు రాగిల్లుగిల్లుము తత్ప్రవాళముకొమ్మ కోమ్మ గదల్చిన సగై కొనకక న కదియేలనిక్కెదు రమ్మురమ్మన మోపుగురువక రాజరాజిలు నెంతపొక్కెదు నాతి గాతిచిరప్రసూత ననంటినంటి కదల్పనేటికి నీతి నీతింకంబు వలపులు నించునించుక చూచుచోటికి

(వసుచరిత్రము ఆ 8– 49)

ఈ వసుచరిత్ర మహనీయభావ గాంభీర్యమునుబట్టిగాని అసమాన శ్లేషాది మాధుర్యమునుబట్టి చూడగా ఇంతటి యుత్తమ ప్రబంధము బహుశా ప్రపంచములోని మరేభాషలోనూ లేదు అనిపిస్తుంది రామరాజభూషణుడు ఈ కావ్యంలో, అక్షరాలచేత సర్కసు విద్యలు గారడీలు చేయించి ఆంధ్రభాష కంతకీ అధినేత అనిపించుకోగలిగాడు ఇటువంటి మహనీయుడు మనలో పుట్టడం మన ఆంధ్రుల అదృష్టం ఈ వసుచరిత్రలో వచనభాగం పదియవ వంతైనా సంస్కృత పదాలు కోకొల్లలుగా ఉన్నా సుబోధకంగా ఉంది చదువరులచేత ఒక్కబిగిని చదివిస్తుంది

ఇప్పుడు మరొక గ్వ్యర్థి కావ్యకర్తయయిన పింగళి సూరన్నని గురించి మ చ్చటిద్దాం "ఈతడు రాఘవ పాండవీయం" అనే ద్వ్యర్థకావ్యాన్ని రచించాడు ఇందులో ప్రతిపద్యమూ రామాయణ భారత అర్థాలు రెండింటినీ ఇస్తుంది

ఇతడు కళాపూర్ణోదయము అనే స్వతంత్ర కావ్యాన్ని రచించాడు ఇది దేనికీ అనువాదంకాదు కేవలం కవి కల్పితమైన స్వతంత్ర కావ్యం అందు

వల్ల దీనిని తెలుగులో వెలువడిన మొట్టమొదటి నవల అనికూడా అంటారు పండితులు ఇందులోని కొన్ని భాగాలను పరిశీలించి రచయితయొక్క శైలిని గమనిద్దాం

ఆనాటి స్త్రీల అలంకరణములను ఈ విధంగా పేర్కొన్నాడుసూరన

తలుకుబిల్లాండ్లు బచ్చిలికాయలును
మట్టియలు పీరమద్దెలు సందియలును మొలనూళ్ళు
నొడ్డాణములు నేవళంబు బుంజాలదండయు
చిన్నసరము మొగపుదీగయు నాణీముత్తెపు
పేర్లు సందిదండలు సూడిగములు గౌదసరములును
కడియాలు పెక్కుటీకల యుంగరములు
ముంగరము గోలాటంపు గమ్మజోడు
చెవులపూవులు బవిరలు చేరుచుక్క
కొప్పువలయును సవరించికొప్పుమీద
భూషణములకు తానొక భూషణమయి
పడతియపుడొప్పె కన్నుల పండువగుచు"
(కళాపూర్ణోదయము-ఆ 7-66)

ఇందులో చాలావాటి పేర్లు మనకి తెలియవు అలాగే ఆ కాలపు పిల్లల ఆటలనుకూడా ఈ విధంగా ముచ్చటించాడు

"పెనముల్ కొన్ని చనంగనంతకదునర్దిన్ బొమ్మ పెండ్లిండ్లు గు
జ్జెనగూళ్ళచ్చనగండ్లు పింపిళులు కుచ్చిల్ గీరనగింజ లు
మనగుంటల్ కనుమూసి గంతనలు కంబాలటలోనైన ఖే
లనముల్ మీరగబోంట్లతో నలరెబాలారత్న మెల్లప్పుడున్"
(క పూ ఆ 6-202)

ఇందులోనూ మనకి కొన్ని ఆటలు తెలియవు ఆతని కొన్ని వచన భాగాలను చూద్దాం

"బిక్కటిల్లుచు ప్రక్కలింప నొక్కరొక్కరి మిక్కుటపు విక్రమంబున పెక్కువ లెక్కగొనిన యక్కజపు చేరుక్వమిక్కిలి "
(క పూ ఆ 8–277)

"నొద్దారించుచు గద్దుఱుకనీయద్దంబుగా నొద్దుకొనియెదు"
(ఆ 8–2‹7

"పురోవర్తి శాఖా సమాసంజిత సమంజస రత్న పంజరంబున నున్న నన్నుం జూచి"
(ఆ 5–20

"జొన్నలకు మూగుచు బొండుమల్లెలకు నేగుచు సంపెంగలకు డాయుచు జాతి కుదుంగంబుల రోయుచు మల్లెలకు నిగుడుచు మరువంబులకు మగుడుచు
(ఆ 6–224)

"ఖంగుఖంగున నొందొం దింపాకుచు దడబడు బెడిదంపు టడిదంబుల వెడలు మిడుగుఱుల వలనను సాటోపంబులైన యూటపోటులచేత గాఎంపు పెల్లున జిల్లుబిల్లున వెడలు నుల్కాలజ్వాలా మాలికలు
(ఆ 8–11

ఇవన్నీ సూరన సరళశైలినీ అతనికి అనుప్రాస యమకములపై గల మక్కువని తెలుపుతాయి

ఇంక అష్టదిగ్గజాలలోమిగిలిన భట్టుమూర్తిని గురించి తెలుసుకుందాం ఈతనికే మూర్తికవి అని పేరుకూడా ఉంది ఇతడూ రామరాజభూషణుడూ ఒక్కరేనని కొందరు పరిశోధకుల అభిప్రాయం కాని ఈ వాదనతో చాలామంది పండితులు ఏకీభవించుటలేదు

భట్టుమూర్తి రచించిన సరస భూపాలీయము లో కొన్ని భాగాలు పరిశీలించి అతని కవితారీతులు తెలుసుకుందాం

సీ॥ వనజారికళలచేఁ దనివినొందించిన
నిలఖేచరుదు ప్రాణమిత్తుననిన
వనదంబు తనదు జీవనమెల్ల నొసగిన
నెమ్మేను శిబికోసికొమ్మటన్న

సిగ్గ్రమానే సౌమ్ములిచ్చిన సు॰మణి
మిన్నందితల పులో మెలు గుచున్న॰
చేరిపాదము బలి శిరసావహించిన
బాధో ధ దానెంత భంగపడిన

తే వారినెవ్వారిఁగాదని వసుధనేర
నిక్కముగ గీర్తిగామిని నీవుదక్క
నీవు వైదగ్ధ్యగుణము వర్ణింపదరమె
నరసు లాటోప తోరగండి నరసభూప

ఇంక ఈతని రచనా శైలిని కొంచెం పరిశీలిద్దాం

ఉ॥ వెండియుం బ్రచండభుజాదండ తాండవ మండలాగ్ర ఖండితా రాతి మండలుండును నఖండ వఖండ పృథ్వీమండల ధురాధరణ పరాభూత ఖండ పరశుకుండలుండును నజాండకరండ పిచండిల యశః పూర కర్పూర హారుండును సరస్వతీ మనోభ దార చౌర్యకారుండును సమరసమయ సము జృంభిత జ లారిదోస్తంభ సముత్తంభిత ధంభోళి ధారావిదారిత మహాభీలశైలాళి విశాలరవ కోలాహల లీలాహళహళికా సమారంభ సుభగంభావుక గంభీర విజయ భేరీ భయంకర భాంకార సంకర సముట్టకిత దిగ్విటంకుండును
(నరసభూపాలీయము ఆ - 2

ఈతని రచనలో అధికభాగం క్లిష్ట సంస్కృత పదభూయిష్టమై నారికేళపాకం లాగున ఉండడం మనం గమనించగలం అయినా శ్రుతి మధురంగా ఉంటుంది

16 వ శతాబ్దంలో బహమనీ సుల్తానుల ప్రాబల్యం ఎక్కువగా ఉండింది అందువల్ల అనేక పారసీ అరబ్బీ పదములు నాటికవుల రచనలలో అప్పుడప్పుడు తొంగిచూస్తుంటాయి. వాటిని ఈ దిగువ పరిశీలిద్దాం

క్రీ శ 1660 ప్రాంతంవాడైన రామరాజు రంగప్ప అనే కవి సాంబోపాఖ్యానం అనే కావ్యాన్ని రచించాడు అందులో మహమ్మదీయులు రంజాను పండుగ దినాలలో ఉండే రోజాను (ఉపోషాలు) ఈవిధంగా వర్ణించాడు

"చనుపకముల లావిగొనక
రోజాలుండి తేడిమలకమల్లె తెల్లవిరుల
చందు చూచివిరహాజయ కాంక్షయై
ఓగానా యొనర్చె ను తరాయణమున (1– 08)

ఇందులో క్రింద గీతగీసిన పదాలు ఉర్దూవి ఈ కవి వచనశైలి చూదాం

"సిద్ధాంత దర్పణుండను గురుడు హస్తినాపురానికి పోయి భీష్మ ద్రోణవిదురాదులను పంచ సంస్కార సంస్కృతులను గావించి శరణాగత ధర్మంబుల భాగవత వాత్సల్యంబును తెలిపి వారికథాశ్రవణము కావించి అష్టవిధ భక్తి పకారంబును నవవిధభక్తి యుక్తులను తిరువారాధనా మర్యాదలను ఆదిగాగల పరమ వైష్ణవ సిద్ధాంతంబు బుద్ధి గోచరంబుగ జేయుచుండె"
(సాంటోపాఖ్యానము–ఆ 4– 52

ఇతడు సులభ సంస్కృతపదాలనే ఉపయోగించడంవల్ల శైలిసులభ గ్రాహకంగానే ఉంది

క్రీ శ. 1485 నాటి' వాడైన చదలవాడ మల్లయకవి వ్రాసిన విప్రనారాయణ చరిత్ర లో కూడా మహమ్మదీయుల ప్రస్తావన ఉంది

"కర్తారుండను చుం దురుష్కులు
మొదల్గాగొల్వ ప్రత్యక్షమై
మీర్తాండుం దుదయించె
నర్థితటసీమ ప్రాశితార్వాక్కృతిన్"
(విప్రనారాయణ చరిత్రము–ఆ 8–60)

ఇందులో కర్తారుడు' అంటే ఏ దేవుడో తెలియదు ఈ 6వ శతాబ్దంలోకూడా జాను దెనుగులో రచనలు జరిగాయనడానికి ఎల్లన కవి రచించిన రాధామాధవం తార్కాణం ఈ కవి ఈ శతాబ్దపు ప్రథమ భాగంలో ఉన్నట్టివాడు

ఆ రోజుల్లో కుడ్యములపై ఎటువంటి చిత్రములు రచింపజేసేవారో ఎల్లన ఇలా పేర్కొన్నాడు

"ఆదినారాయణుడమృతాబ్ధి మధియించి యబ్జవాసిని పెండ్లియైనకథలు చంద్రశేఖరుడు పుష్పరాశసనుగెల్చి హిమాచలతనయ బెండ్లియినకథలు శ్రీరామచంద్రుడు శివధనర్భంజన మదరించి సీత బెండ్లియినకథలు నలచక్రవర్తి వేల్పులు సిగ్గువడగ భీమాధీశకన్య బెండ్లియిన కథలు చిత్రభవకేళిబంధ విచిత్రగతులు హంసకలరవకీర రథాంగగతులు వ్రాసి రలవడ తత్స్వయంవర మహాస్థలాంతికి స్వర్ణసౌధ కుడ్యములనెల్ల (రాధామాధవం–ఆ 1– 48)

పైనపేర్కొన్న 16వ శతాబ్దపు రచనలన్నీ పరిశీలిస్తే ఈ క్రింది విషయాలు అవగతమవుతాయి

జాను తెనుగులో వ్రాసేకావ్యాలకు ఆదరణతగ్గి అట్టిరచనలు ఇంచుమించు ఏవిలేనంతగా తగ్గిపోయాయి

2 కావ్యాలలో సంస్కృత పదాల ప్రాబల్యం బాగా ఎక్కువైంది అయినా చాలా కావ్యాలు సుగ్రాహ్యంగానే ఉంటూ వచ్చాయి

3 సంస్కృతంలోని క్లిష్టపదాలతో ఏరికూర్చిన దీర్ఘసమాసాలు కావ్యాలలో ప్రవేశించసాగాయి. ఇది అల్లసాని పెద్దన్న మనుచరిత్రములోనూ కృష్ణరాయల ఆముక్త మాల్యదలోనూ పరాకాష్ఠనందుకుంది

4 కావ్యాలలో వచనభాగం అంతకంతకీ తగ్గింది

5 రగడల వంటి సాహిత్య చమత్కారాలూ సారస్వత గారడీలు వెలికి వచ్చాయి

6 ద్వ్యర్థి కావ్య రచనలు జరిగాయి.

7 అన్ని కాలాలలోనూ అన్ని దేశాలలోనూ అన్ని భాషలలోనూ అత్యుత్తమకోవకు చెందిన వసుచరిత్ర కళాపూర్ణోదయం పారిజాతాపహరణం వంటి కావ్యాలు అవతరించాయి

8 ఏమైనా ఈ శతాబ్దం ఆంధ్రభాషా చరిత్రలో స్వర్ణయుగం అని చెప్పాలి

***

# 12

## 17 వ శతాబ్దపు రచనలు—కదిరీపతి

ఈ శతాబ్దపు రచనలలో ప్రథమంగా సారంగు తమ్మయ్య కవి రచించిన వైజయంతీ విలాసం కావ్యాన్ని పరిశీలిద్దాం- ఈతడు ఈ శతాబ్ది ప్రథమంలో ఉన్నవాడు

ఆ కాలంనాటి తలారులను ఈ కవి ఇలావర్ణించాడు.

"చలదయ పత్రికోజ్జ్వల దండకాండముల్
మల్లుమల్లనుచు ముంగలచేల గ
నునుపారిచికిలి చేసినవిచ్చుకత్తులు
తపనదీప్తుల తలత్తళయనంగ
హనుమదాకృతులు వ్రాసిన కంచుటరిగలు
ఖాళించు రవళిబేదాలు మించ
అదరుక్రోవులమ్రోత కదరినల్దిక్కుల
నార్తరావముల వాయనములరుగ
ముందటను కంచుకొమ్ము మిన్నంది మొదయ
జారచోరుల గుండియల్ ఝల్లనంగ
వెడలికోలాహలంబుగా వేశ్యవాటిజేరి
యపట్టణము తలవారిగారచే

(వైజయంతీ విలాసము-ఆ-4-78)

విప్రనారాయణునికి శిక్షనుగూర్చి చర్చ "ధనముగొనుటయొండె తల గొరుగుట యొండె నాలయంబు వెడల నడుచుటొండె అని విజ్ఞానేశ్వరుని వచన మున్నదిగాని నట్టి శాస్త్రియొకటి యీ యన కొనరింపదంగు నయ్యానువున జేయుంచి

పంపనగు నొందెడకున్ ధనము నెరయలేదు తలమున్నె గొరిగించుకొన్నవాడు
గాన నన్న తలుపుఁడిగి సీమవెడలనడుచుచె శాస్త్రోక్తశిక్ష యతనికట్లు సేయు
దనుచు సభవారేకోక్తిగా నాడిరి

(వైజయంతీ విలాసము - ఆ - 4 - 62 - 128)

ఈ కవిశైలి సులభంగా ఉండడం గమనించగలం

క్రీ శ 1600 ప్రాంతమువాడేయైన తరిగొప్పుల మల్లన విరచితమైన చంద్రభాను చరిత్రములో కూడా సరళమైన తెలుగుభాష ఆనాటి సాంఘిక వ్యవస్థనూ గమనించగలం ఆ కాలంలో తిరుపతికి వెళ్ళే భక్తులు పాడుతుండే పాట్లను ఈ కవి ఎంత వివరంగా తెలిపాడో చూడండి

"అనశనవ్రతముచే నతులకార్శ్యంబున
గనుపట్టునోరి బీగములవారు
మొక్కుదీర్చుటకునై మూకమూకలుగూడి
యేతెంచుతలమోపు టిండ్లవారు
ప్రాణముల్ పిశికిఁబట్టుక యిట్టట్టు
దెమలని శిరసుకోడములవారు
దైహికాయాసంబు దలవకదొర్లుచు
నడతెంచు పొరలు దండములవారు
నామటామట మ్రొక్కువారడుగు నడుగు
దండములవారు మిగులసందడి యునర్ప
నదరి పన్నగసార్వభౌమాచలేంద్రుగొలువ
కోటానుకోట్లు పెన్నూట మరిగె"

(చంద్రభాను చరిత్రం-ఆ 5-40-85)

ఇదే కాలానికి చెందిన పెదపాటి యెర్రన రచించిన "మల్హణ చరిత్రము"లో కూడా సులభమైన శైలి సాంఘిక వ్యవస్థ వివరాలు ఉన్నాయి

ఆ కాలంలో భోగస్త్రీలు తొలిసారిగా దైవసన్నిధి నాట్యముచేసి ఆ తర్వాత నాట్యమును వృత్తిగా స్వీకరించేవారు

"తోలువినికి సభవుమందట నలికుంతల
పుష్పిగంధియాడెకు ననుచున్
కలయంగపురములోపల పొంతుక
చాటించెకోలలు బోరునగలగన్"

(మల్హాణ చరిత్రము—పుట 38)

అనాటి నృత్యరీతులను కవి ఇలా వివరించారు

"చారణదాగర చర్చరీబహురూప దండలాసాదిక ఖాండికములు
కందుకకోలాటకా నాట్యతాసఖ ప్రేరణకుదలి ప్రేక్షణములు
సూతములు పుహదకశుద్ధపద్ధతి చిత్రపద్ధతి మనదేశ పద్ధతులను
కైలాటలంబిక కరకై కతాళికోలాసాదిగీత వాల్లిసకములు
నాదిగాగల్గు నృత్యనృత్తైకక్యముఖ్యనాట్యవిదములు
సూచించి నయమెలర్ప
జనులకిల్లను లోచనోత్సవముగాగ
నాడి నాయందు ముఖికొనియాడె గగము.

(మల్హాణ చరిత్రము—పుట 40) ఇందులోకూడా కొన్ని పదాలు తెలియవు

క్రి శ 1620 ప్రాంతమువాడైన సంకుసాల రుద్రకవి నిరంకుశో పాఖ్యానమనే కావ్యాన్ని వ్రాశాడు. అందులో నిరంకుశుడు గుడిలోని విగ్రహముతో జూదమాడి తానే గెలిచి శివుని తన పందెం చెల్లించమని అడుగుతాడు విగ్రహము పలుకకపోతే ఈ విధంగా అంటాడు

"తగునె పన్నిదమీక యీగతిదప్పు మౌనము దాల్పగా
తగవునీకును నాకు బెద్దలదండ బెట్టిదజుండినై
గగనకేశ యటంచు జందురకావిసేలు గళంబునన్
పొగడదండ యొనర్చినా విటభూసురా గణిదిట్టయై"

(నిరంకుశోపాఖ్యానము-ఆ-3-ప 26)

మెడకు కాళ్ళు చేతులకు కలిపి పొగడదండ వేస్తారట అంటే అది జనపగొలుసులతో అప్పులవాళ్ళకి కట్టి శిక్షించే పద్ధతి అన్నమాట

ఈ కావ్యములో కూడా సరళమైన శైలితోపాటు ఆ నాటి సాంఘిక పరిస్థితులను తెలిపే విషయాలు చాలా ఉన్నాయి

తర్వాత క్రీ శ 680 నాటి వాడైన కుమారధూర్జటి కవి రచించిన కృష్ణరాయ విజయం లోని రెండు పద్యాలను పరిశీలిద్దాం ఈతడు రాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాలలో ఒకడైన దూర్జటికవి మనుమడని ఒక ప్రతీతి ఉంది కాని అది సరికాదని పండితుల అభిప్రాయం

సీ॥ రఢితఢి క్తటనటత్ప్రేటపెటార్భటులతో
ఘోరమైన తుపాకిగుండ్లచేత
దవ్వుదవ్వనహెచ్చి రివ్వురివ్వున వచ్చి
పసరించు రాచూరిబాణములను
పెల్లుగావేసి చిత్తజల్లుగా వెదజల్లి
పెంపరుల్ పెంపారు నంపగముల
ధాటీగతనటింప మాటికి సూటిగా
నాటుకొన్ బల్లెంపుటీటెగముల

అరిమి తరిమిన భయమున విరిగి జరిగి
నిజబలంబులథాకకు నిలువలేక
శరణుజొచ్చిన వారల కరుణజూచి
యచటి దుర్గస్థలంబుల నాక్రమించె
(కృష్ణరాయ విజయం – ఆ 8 – 6)

పై పద్యములో శ్రీకృష్ణదేవరాయలవారి జైత్రయాత్ర మనోహరంగా వర్ణించబడింది.

కృష్ణరాయల సైన్యాన్ని చూసి తురకలు ఇలా అనుకొన్నారుట

"ఏనుగులువేయి బొందిలీలెంచిచూడలక్ష
పెందారునొకలక్ష లక్షతురక
లిచటి బలమూ న్న పాలునకెంచ భటులు నారులక్షలు,
హరులర్వదారువేలు,

పరఘకరులోక రెండువేలసిచూడ
రాజులను వెల్మలను కమ్మప్రజలు ఘనులు
కలుగు రాయలతో పోరిగెలువ
మనకు వశమెయైనఖుదాయున్నవాటంచు
(కృ రా విజయము-ఆ 8- 6)

పై పద్యాన్నిబట్టి రాయలవారిసైన్యములో రాజపుత్రులు (బొందిలీలు తురకలుకూడా లక్షల సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది

కుమార ధూర్జటి శైలికూడా ఇందు సులభంగా ఉండడమే కాకుండా పరిశోధకులకు పనికివచ్చే విషయాలు ఇందులో ఎన్నో ఉన్నాయి

గడిచిన ప్రకరణాలలో పాల్కురికి సోమనాధుని తర్వాత అనగా (8 వ శతాబ్దంనుంచి జానుదెనుగు రచనలుతగ్గి సంస్కృత ప్రాబల్యం అంత కంతకూ ఎక్కువకావడం గురించి చర్చించడం జరిగింది ఈ సంస్కృత ప్రాబల్యం రాయలకాలం నాటికి (6 వ శతాబ్దము) పరాకాష్టనందుకొని అత్యధికభాగం సంస్కృత పదాలతో నిండిన కావ్యాల రచనలోకి పరిణమించింది కాని కృష్ణరాయల అనంతరం సాహిత్యానికి ఆదరణ తగ్గింది తర్వాత 7 వ శతాబ్దములో సులభగ్రాహ్యమైన శైలిలో కావ్యాలు రాయడం జరిగింది ఈ మార్పును ఈ ప్రకరణంలో పైన పేర్కొన్న కావ్యాలలో గమనించగలం

అపైన తిరిగి నాలుగు వందల సంవత్సరాల తర్వాత నన్నెచోడుడు పాల్కురికి సోమనాథుల పక్కలో జాను తెనుగులో రచనలు తిరిగి ప్రారంభ మయ్యాయి ఈ శతాబ్దంలో ఇది పరాకాష్టనందుకోవడం కదిరీపతి రచించిన శుకసప్తతి లో గమనించవచ్చు సాహిత్య గమనంలో ఈ కవి మరొక మలుపుకి కారణభూతుడయ్యాడు కనుక ఈ శతాబ్దంలో ఇతడు ముఖ్యుడుగా భావించి ఈ ప్రకరణము శీర్షికలో అతని పేరుంచడం జరిగింది

ఈ కదిరీపతి వ్రాసిన శుకసప్తతి లోని కొన్ని భాగాలను పరిశీలిద్దాం

"ఉత్సవాలోక నాయాత నానాజనవ్రాతంబులో తమతమ జనంబుల గానక కాందిశీకులైన వారల మీవారింజూపెదమని తోడుకొనిపోయి విజనస్థలం

బల నొసంబడకుంసిన (యుపతులను పురమించబడవై చి యూలువుకొని విడచిన గ్రమ్మరి తమ్మన్వేషించుచు న త్తమామల గలిసికొని తెయికుట్టిన దొంగలంటోతె మెలంగు ముగ్ధాంగనలును మరియు కటిమటి శాస్త్రి వసంఖండంబులతో బొర్ల దండంబు విడు వారలకు గడితంబు పచ్చడంబులల్లెవల వడు వునంబట్టువారును నిట్టసిగల భాగవతులకు వ్యాజవీజంబుల వీచువారును ఆగంతుకు శీతలో దకంబులం బానకంబులను సీరుమజ్జిగయు దెచ్చి గైకొనుడని ప్రార్థించియిచ్చు వారును అందుండిరి " (శుకస ప్తతి-ఆ-2)

ఆ రోజులలో తురకజవానుల వేషం ఎలాగుండేదో ఈ క్రింది పద్యంలో వర్ణించబడింది.

"మెలిపెట్టిచుట్టిన తెలిపరంగిసుదాసుపై
 లపేటాదబ్బు పసు-జెలగు
బంగారు వ్రాతల పట్టుహిజారు,
 కంబక చీనిని మతానిపాదుపొసలు
తనుకాంతిగనుపింప దసదునంగీజాడు
 వలిపెంపుశాలువపల్లెవాటు
పదుదలలోన దాబాకత్తి
 వదలపాపోసులు గోరంటబొలుచుగోళ్ళు
నడుమసిలున్న తోలుడాల్ బెదగుచూప
 అభయముగ వెంటసరుదెచు నభరువాడు
అమరుముస్తైదుతేజితో నరుగుదెంచె
 దారుణాకారుడైన యద్దారుడొకడు
వచ్చియయ్యారి వెలుపలరచ్చరావిక్రేన
 దుర్వారుపై తలారికి బలావు ధగిడికే'
యనుమాటకు తలకిరెడ్డితోడి వారలతో
 చేనిత్రోవబట్టె (శుకసప్తతి ఆ 4-27-23

ఆనాటి రెడ్డివేషాలు ఇలా ఉండేవట

"మొలకు సగంబును తలకు సగంబుగా
గట్టినయయగారి కరచీర

పైనల్లకమ్మల పచ్చడంబును తోలుపాళీయు
చేతిలోబట్టుకర్ర కత్తెరగడ్డంబు కరుకు
జుంజురుమీసములు రోమశంబైనపలక
రొమ్ము మొలయుంగరము వ్రేలి వలముగా
దీర్చిన నాభినామము బీసపరములమరు
గడుసుపిక్కలు గలిగిన మడిమలమర
వెంటనిరువంక పెంపుడు వేవుఁజరుగ
కెలనదగు నెద్దుకేట్ట మీక్షించుకొనుచు
నిండివెలుపలి తిన్నయ కేగుదెంచె" (శుకసప్తతి-ఆ 2-4 3)

ఆ రోజులలో బ్రాహ్మణుల ఇళ్ళు ఎలాగు ఉండేవో ఈ విధంగా తెలియజేశాడు

"అలికి ముగ్గులుపెట్టినట్టి తిన్నెలు కంచు
బోరు తలుపులు పాఁపోసి చాలయూర్చవచ్చు
నన గ నొసర దావడి తాళువారంబు
చిన్నగ వాకమలరు పంచకొట్టము చిలువాన
మించిన విద్ద సట్టెమంచముతోడి పడుకటిలు
పడసాల ముంగిలిపందిరి పసిగాకి కాయధాన్యము
లున్న కణజములన పెరటిలో నారికేళ జంబీర
ముఖ్య నిఖిల ఫలవృక్షములు మంచి నీళ్ళబావి
నమర నయ్యింట నిత్యకళ్యాణములును పచ్చ
తోరణములుమించ బరుగు నతడు (శుకసప్తతి-ఆ 3-470

అనాటి బ్రాహ్మన భూస్వాముల వైభవం గురించి ఇలా తెలియ జేశారు

"గాదెల గొలుచు పుక్కారు బండెకు మళ్ళు
అత్తోపు నడబావు లండదొడ్డి ఆకుతోటల
గుంపు పోఁ ప్రమానులు గుత్తబేలు గొర్రెల
కదు పాలమంద చెఱకుగానుగ మొదలై

దక వర్ధిలునేర్పు బానిసెల్ పడవాళ్ళు
బంటు పైదపారిగోదలు గొప్ప పడసాల
మేల్మచ్చు గారముంగిలి వింతగాని పొరుగు
రాగిగలు సవాదారరతియ దేవపూజ
నిత్యాన్నదానంబు పూసబొట్టు చిదురు
ఒల్లిన తులసెమ్మ చిన్ని తిన్నె కలిగి
కనుపట్టు నాతని కాపురంబు"          ( శుకసప్తతి—ఆ౹ 2–145 )

ఈ శతాబ్దములో పరశాంధ్రభాషా కావ్యాలకు ప్రచారము తిరిగి లభించినదానికి క్రీ శ 656 ప్రాంతంవాడైన కాకునూరి అప్పకవి వ్రాసిన అప్పకవీయములోని కొన్ని వాక్యాలను ఉదహరిస్తాను

వినయమునపలికి తెలుగున గనకావ్యం బొకటి సేయగా
2 శ్రేయసమబ్బు నీకు నికసిద్ధము నన్నయ భక్త్యయంత్రముం
జేయుము
3 గన పక్త్యందెనుగుజేయగా నెట్లగు నాకనవలదు
4 సూత్రసంపాదన లేమిచే దెనుగుపఱ్ఱ మరొక్కటి
5 బాల సరస్వతులకు సతడోలి
తెనుగుటీక దాని కొప్పగజేసెన్
6 దెనుగింపగ నీకుతోడు నేనిప్పుడు అగుదున్
7 విస్తరముగ తెనుగింపకున్నతరమే తెలియున్
8 గేవలాంధ్రులు కానరాత్రోపసీవు
9 సూత్రములు దక్క వేరొక విధంబున నాంధ్రము యజే
జాంబిన్
10 క్షమ దెనుగింప దీన నవి సర్వము జేయు ఫలంబు నీకగున్
11 నీ తెనుగుల లక్షణం బొకించుక తెలియన్
12 మది సంశయంబు తెలుగు కవులు
13. దీని దెనుగు గావింపకుంటే శోభనము కలదే
( అప్పకవీయము - పీఠిక )

"ఆంధ్రవచో వ్యాకరణసూత్రతతి దేనగింతున్"
"సౌరభాషకు శబ్దశాస్త్రంబు పగిది తెనుగుకావశ్యకంబు"
"దెనుగున బ్రబంధమనునది తనరుకృష్ణ"
( అప్పకవీయము - భాషాపరిచ్ఛేదము - ప్రథమాశ్వాసం 2 9, 86 )

"నెలకొను సంస్కృత తత్సమ
ములు దొరలక తజ్జదేశ్యముల మాటను సం
ఢిలి కేవల మాంధ్రములు నా
దలరు కృతుల నచ్చతెనగులంద్రు తెలుగునన్"
( అప్పకవీయము - పద్యము 10 )

"తెలుగు మరుంగులు ప్రాచేను
గులు తద్భవదేశ్యములనుగూర్చి మృదుపదం
బులు గాక నచ్చ తెలుగులు
మెలకువతో జెప్పదగు శమీప్రాంతగృహా
( అప్పకవీయము - పద్యము 11 )

అప్పకవీయములోని పైన పేర్కొన్న భాగాలన్నీ పరిశీలిస్తే ఆ శతాబ్దంలో వ్యావహారిక భాషలో గ్రంథాలువ్రాసే నూతనోత్సాహం జనించిన దృష్ట్యా అట్టి వ్యవహారిక భాషా కవులకు ఉపయోగంగానుండే నిమిత్తమే ఈ అప్పకవియం కాకునూరి అప్పకవి వ్రాసినట్లు అనిపిస్తుంది

ఈ శతాబ్దానికే చెందిన యోగిపుంగవుడు పోతులూరి వీరబ్రహ్మం గారు కూడా పామరులకుకూడా అర్థమయ్యేటువంటి "కాలజ్ఞానము" గ్రంథాన్ని వ్రాయడం గమనార్హం

ఈ 17వ శతాబ్దంలో వ్యావహారిక భాషలో రచనలు చేయాలనేది నూతనోత్సాహం విజయవిలాస ప్రబంధ కర్తయైన చేమకూర వెంకటకవి ( 16 4 - 88 ) వంటి మహాకవిపైకూడా ఎలా తన ప్రభావాన్ని చూపిందో చూడండి,

ఈ ఈతడు రచించిన సారంగధర చరిత్రము లోని ఈ క్రింది పద్యములు చూడండి

ఆ అల్ల నీళ్ళలోని ముల్లయినది యిది
యిట్టులనుచు నిశ్చయింపరాదు
కప్పిపుచ్చరాదు ఖండించి యాదరా
దేమిసేయువాడ నింకననుచు

( సారంగధర చరిత్రము – ఆ 2-256 )

ఇది రాజరాజ నరేంద్రుని మనోసంఘర్షనాన్ని వర్ణించే పద్యం ఇందులో క్రింద గీతగీసిన కేవలం రెండు మాటలే సంస్కృతానివి

క "ఎక్కడి సుతు లెక్కడి సతు
లెక్కడి తలిదండ్రు లెవరి కెవ్వరు ? కొన్నా
ళక్కఱపడి తిరుగాడుదు
రక్కట యిది యంత మాయ యని యెఱుంగవుగా"

( సా చ ఆ 3–251 )

ఇది రాజరాజ నరేంద్రునికి ఆకాశవాని చేసిన తత్వబోధ ఇందులో క్రింద గీతగీసిన మూడు పదాలు మాత్రమే సంస్కృతానివి

ఈ క్రిందిపద్యం చూడండి– ఒక్కటికూడా అచ్చ సంస్కృతపదం లేకుండా చెంచుల స్వాభావిక భాషణాన్ని ఎంతచక్కగా పద్యములో రూపొందించారో

శీ॥ "సామీ వింజపు గొంద కాఱడవి
పజ్జన్ గూడెములుగట్టి మీ
సేమంబే పతమిచ్చగోరి
బలుపైసిన్ బాగ్గమున్ గల్గి యా
భూమిన్ వేఁటలఁ దోటలం
దిరిగి మీ పున్నెన మా కచ్చికం
బేమిన్లేక సుగాననుండుదుము
నీవే దిక్కుగా నెమ్మదిన్" ( సా చ ఆ 1-65 )

ఇంక జాతీయాలని దేశీ క్తులని ఈ కవి ఎంత చక్కగా ఉపయోగించాడో చూడండి

క "ఇట పూజింతము నేర్చిన
యటులు గిరీశు నొకయూకు నలమున గొందం
తటి దేవరకును గొందం
తటి పత్రికి పెట్టువారు ధరణిం గలరే
( సా చ ఆ -16 )

"కుత్తుక విషము – నాలుక బెల్లము" ( –23 ,
"ఏనుగుపోవువీధి – సింహము మెడగంట" ( – 00 )
"గాలిగలయప్పుడె తూరుపు పాఱ బట్టు" ( 2- 69 )
"తల ప్రాణము తోకకువచ్చె" ( 2- 76 )
"పిచ్చుకుంటుమీద భాగీరథి" ( 3- 77 )
"మెత్తని చోటనే గుద్దలివా డి" ( 2-88 )
"కులానికి సొద్దంటే చిన్నప్పుడే వేకుపడ్డానన్నట్లు" ( 2- 09 )

ఈ విధంగా ఎన్నో జాతీయాలు కోకొల్లలుగా ఉన్నాయి ఈ గ్రంథమంతటా

ఈ విధంగా 7వ శతాబ్దంలో పునరుజ్జీవం చెందిన వ్యావహారికాంధ్రభాష నూతనోత్సాహంతో పరువులెత్తి తర్వాత శతాబ్దాలలో తంజావూరు రాజుల కాలంలో మూడు పువ్వులు ఆరుకాయలుగ విస్తరించింది అప్పటినుంచి ఈ స్రవంతి నిత్య చైతన్యంగా సాగిపోతూ సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతోంది

ఈ శతాబ్దమువాడే భద్రాచల రామదాసు ఈ మహనీయుని కీర్తనలలో భాష చెఱుకుపానీయంవలె ఉంటుంది భావం సూటిగా హృదయానికి హత్తుకొనేటట్లుంటుంది ఈతనిభాష నేడు మనం వాడుతున్న భాషనే పోలి ఉంటుంది రామదాసు కీర్తనలు బహుళప్రచారంలో ఉన్నట్టివి కనుక వాటిని ప్రత్యేకంగా ఉదహరించడంలేదు

ఏమైనా ఈ 7 వ శతాబ్దము వ్యావహారికాంధ్ర భాషకు శుక్లపక్షము అని చెప్పవచ్చు

# 13

## మధుర తంజావూర్లకు వలసపోయిన ఆంధ్రసరస్వతి

క్రీ శ 1630 లో విజయనగర సామ్రాజ్యం పతనమైంది అక్కడితో ఆంధ్ర సరస్వతి దిక్కులేనిదయింది అయితే స్వదేశంలో ఆమెకు నిలువ నీడలేకపోయినా తమిళదేశానికిపోయి అక్కడ చక్కని ఆశ్రయాన్ని స్థాపించుకోగలిగింది అది ఈవిధంగా జరిగింది

క్రీ శ 565లో తల్లికోట యుద్ధం జరిగింది అందులో దక్కన్ సుల్తానులందరూ ఏకమై రామరాజును చంపి అతని సైన్యాన్ని చెల్లాచెదరుచేసి విజయనగరాన్ని ఆక్రమించుకొని ఆ పట్టణాన్ని అదేపనిగా ఆరునెలలపాటు విధ్వంసంచేశారు విజయనగర పతనంతో తిరుమల దేవరాయలు పెనుగొండను రాజధానిగా చేసుకొని కొంతకాలం రాజ్యంచేశాడు తర్వాతవాడైన శ్రీరంగ రాయలు రాజధానిని చంద్రగిరికి మార్చాడు

ఇదిలావుండగా విజయనగర పతనానంతరం విజయనగర రాజవంశపు ఒకశాఖ మహమ్మదీయుల బెడదలేని తమిళదేశానికి వలసపోయి మధుర తంజావూరులను రాజధానిగా చేసుకొని పాలించసాగారు అక్కడ రాజ్యస్థాపన చేసినది విశ్వనాథ నాయకుడు వారే నాయకరాజులుగా పేరొందారు వీరందరూ తెలుగుభాషాభిమానులు కావడంతో పాలించేది తమిళదేశమైనా తెలుగునే రాజభాషగాచేసి తెలుగు కవిత్వాన్నే ప్రధానంగా పోషించారు . తెలుగు కవులకే గౌరవము- తెలుగు కవిత్వానికే ఆదరము విచిత్రమేమిటంటే నాయకరాజుల తర్వాత తంజావూరునే మన మహారాష్ట్రరాజులుకూడా తెలుగునే రాజభాషగానూ కావ్యభాషగానూ పోషించరు ఈ విధంగా నాయక మహారాష్ట్రరాజుల ప్రాపకంలో తంజావూరు మధురలో ఆంధ్రసారస్వతి ఎన్నో అలంకారాలను అమర్చుకుంది

ఈ నాయక రాజుల కాలంలో దక్షిణాదిని వెలసిన తొలి గ్రంథం భారత సంగ్రాహము ఇది పూర్తిగా వచనకావ్యం దీనిని ప్రధానంగా రచించినవాడు కళువె వీరరాజు ఈ వచన భారత రచనలో ఇతనికి తుపాకుల అనంతభూపాలుడు నారాయణయ్య మొదలైనవారు సహాయపడ్డారు ఈ వీరరాజు కవి శైలిని కొంచెం పరిశీలిద్దాం

"దుశ్యంతుడు తన వృత్తాంతము నెరింగించిన యనంతరము—శకుంతల "సకలరాజపూజితుండగు నీకు మేమేమి యుపకరించగలవారము" అనెను

దుష్యంతుడు— "ఎను రాజర్షియగు పూరుని వంశంబునం జనించిన వాండ నా మనంబు రాజకన్య యదంగాని తగులనొల్ల దట్లయున్నను నీయంద యిపుండు లగ్నంబై యున్న యది బుషుల కన్యలయందును నితర కన్నెల యందును తవులనొల్లని నా హృదయంబు నీయెడ దవులుటంజేసి నీ వవశ్యం బును క్షత్రియకన్యగావలయు "

సముద్రాన్ని ఈ విధంగా వర్ణించాడు

"మహత్తరంబగు జలధారంబ్బును మహాఘోషణ భీషణంబును తిమితిమింగల ప్రముఖ సలిల జంతుసంతాన సంకీర్ణంబును అఖిల రత్నంబుల కాకరంబ్బును వరుణునకు నాలయంబును అప్రమేయంబ్బున నచింత్యంబును—అద్భుత జల ప్రపూర్ణంబును ఆవర్త శతసమాకీర్ణంబునై మహానిల సంక్షోభం బునంబొదము తరంగహస్తంబుల నృత్యంబుచేయు చందంబునం దురంగ వించుచు కుముద బాంధవుని వృద్ధిక్షయంబులు కారణంబుగ తానును వృద్ధి క్షయంబులు గనుచు

పైన పేర్కొన్నదానినిబట్టి ఈతనిశైలి సులభగ్రాహ్యంగా ఉన్నట్లు గమనించగలం ఈ గ్రంథం 659 ప్రాంతంలో రచింపబడ్డది

ఇంతకుముందు ప్రస్తావించిన తుపాకుల అనంతభూపాలుని రచనలను గురించి తెలుసుకుందాం ఈతడు కళువె వీరరాజు ప్రారంభించిన వచన

భారతంలో ఆదిపర్వంలో కొంతభాగము భీష్మపర్వము- అందులో భగవద్గీత లను రచించాడు ఈతని శైలి తెలుపుటకు ఇతడు రచించిన భగవద్గీతలోని కొన్ని వాక్యాలను చూద్దాం

భూరి కరుణావిలాస శ్రీరాజిత సుగుణజాల శ్రీగోపాలా అవధరింపుము భవదీయ చరిత్రాతిశయము బైన శ్రీ మహాభారతంబునందు కౌరవ శ్రేష్ఠుడైన ధృతరాష్ట్రుండు వ్యాసవరప్రసాదలబ్ధ దివ్యజ్ఞాన సంపన్నుండగు సంజయు వలన భూగోళ విస్తారంబును జంబూఖండ వినిర్మాణంబును చప్పంగ్న దేశ ప్రవర్తనంబులును విని కురుక్షేత్రంబునందు యుద్ధ సన్నద్ధులై యున్న మన వారును పాండవులును ఏమిగావించిరని యడిగిన ధృతరాష్ట్రుంజూచి సంజయుం డిట్లనియె-"

ఈ అనంతభూపాలుడే విష్ణుపురాణాన్ని కూడా వచనంగా రచించాడు ఇందలి శైలికూడా మృదు మధురంగానే ఉంటుంది

కళువె వీరరాజు కుమారుడు నంజరాజు- ఇతడు మైసూరు మహారాజుకు ప్రధానమంత్రిగా ఉండేవాడు ఇతడు హాలాస్యమహాత్మ్యము మధురాపురీ మహాత్మ్యము మొదలైన గ్రంథాలను రచించాడు అభినవ కాళిదాసు బిరుదాంకితుడైన నృసింహకవి నంజరాజ యశోభూషణ మనే కావ్యాన్ని రచించి నంజరాజుకి అంకితమిచ్చాడు అలాగే ఆయారి తిరుమలకవికి అభినవ భవభూతి అనే బిరుదుండేది

శ్రీకృష్ణదేవరాయలు కవులను పోషించినట్లె నాయకరాజులలో విజయరంగ చొక్కనాథుడు అనేక కవిపండితులను పోషించాడు ఇతడు క్రీ. శ. 1704 నుండి 1731 వరకు రాజ్యంచేశాడు ఈతడు కవిపోషకుడేకాక కృష్ణరాయలవలె స్వయంగా కవికూడా ఇతడు శ్రీరంగమహాత్మ్యము మాఘమాహాత్మ్యము వైశాఖమాహాత్మ్యము మొదలైన వచనకావ్యాలను రచించాడు ఈతని శైలిని కొంచెం పరిశీలిద్దాం

"అక్కుమారులంజూచి ( బలరామకృష్ణులనుచూచి ) సాంద్రీపని సంతసించి నాల్గువేదంబులున్ ఆరు శాస్త్రంబులు ఉపనిషత్తుల రహస్యంబులున్

లక్షణంబులు ధనుర్వేదంబును ధర్మశాస్త్రంబులు నీతిశాస్త్రంబులు తర్కవిద్య దండనీతి మొదలైన అరువదినాలుగు విద్యలు అరువదినాలుగు దినంబులలో చెప్పిన వార లొక్కొక్కసారి చెప్పినమాత్రాననే గ్రహించుటయు సాంద్రీపని ఆశ్చర్యంబునొందె "

మాఘమాహాత్మ్యము- 8వ అధ్యాయము )

తిరుమల నాయకుడు మధురనేలిన రాజులలో చాలా ప్రముఖుడు ఈతని మంత్రియైన సముఖము మీనాక్షినాయకుని కుమారుడు సముఖము వేంకటకృష్ణప్పనాయకుడు ఈతడు జైమినిభారతము ను వచనముగా రచించి విజయరంగ చొక్కనాథునికి అంకితమిచ్చాడు ఈతడు సారంగధర చరిత్రము అహల్యా సంక్రందనము రాధికా సాంత్వనము అను గ్రంధాలను కూడా రచించాడు ఇతని జైమిని భారతము ఎంతో చక్కని గంధము ఇందులో హాస్యరసంకూడా చక్కగా ఒప్పించాడు ఈతని రచనావిశేషాలను పరిశీలిద్దాం

మేఘవర్ణుడు జలముత్రాగడానికి వెళ్ళిన యజ్ఞాశ్వమును పట్టితెచ్చిన విధం ఈవిధంగా వర్ణించాడు

"సేనలనెల్లంజికాకుపఱచి పొట్టేటిపిల్లం బట్టిన తెఱంగున నశ్వంబు నాలుగు కాళ్ళుంబట్టి మూపునం బెట్టుకుని గగనమార్గంబున కెగసిన వియచ్చరు లచ్చెరువంది- యదెయదె దానవుండు హయంబుంబట్టి కొనిపోయె-బోయె" నని యెడు నెలుంగులు నింగిముట్ట ప్రశంసించి కృపాయత్తచిత్తులై మేఘవర్ణుని పయిం బుష్పవర్షంబులు వర్షించిరి "

ఈ జైమినిభారతంలో ఎంతోచక్కని హాస్యరచనలు పొందు పరచాడు కృష్ణప్పనాయకుడు అందులో కొన్ని పరిశీలిద్దాం

శ్రీకృష్ణ భీమసేనుల పరస్పర పరిహాసోక్తులు "కృష్ణుడు మున్నుగ బుద్ధిమత్కృత్యంబగు భోజనంబు నా కంత పరిపూర్తిగ గావింపుము నీ కరణి బహుభక్షకు లగ స్త్యకుంభకర్ణాదులు కొందఱు గలరు నీ వేమిటికి సిగ్గుపడెదవు?" అనుటయు భీముండు మందస్మితుండై "కడుపారం దల్లిపాలుద్రావి తృప్తిలేక పూతన చనుపాలును త్రావి దానిని సంహరించితివి జననిపెట్టిన యగ్గుతో తృప్తిపడక వ్రేపల్లెలో వెన్నలు పాలు నిచ్చ నివ్వలు ముచ్చిలించితివి

యశోదమ్మ పొత్తున భుజించియు నాకలి యడంగమి నింద్రయాగ విఘాతంబు సల్పి యతనికై యుంచిన యన్నరాసులన్నియు నీవే భక్షించితివి మాత యొసంగు నేతికజ్జాయంబులు దాంక కుచేలుని చేతియటుకులు నాలికొవి మెసవితివి నీ యుదరంబులో బ్రహ్మాండకోటులుఁ గూడుకొనియుండిన నరకొఱతయుగాని తృప్తిలేదు మెండైన దీపనంబుగల నీపొత్తున నాకుం భుజింప పొసగునె ?" ( అన్నాడు భీముడు ).

( కృష్ణప్పనాయకి వచన జైమిని భారతము—పుట 69 )

"(కృష్ణుడు) జనుపనారంబోలు తల వెంట్రుకలు గాలికల్లాడ వెలిచిన చెవ్వాకులు కరదింబులపీద రొంటిమీద కట్టిన ముదుకచేలంబుయాడ నాడాడ నల్లుంద్రజూచి బలకరించి పిలచు వృద్ధ వారకాంతలంగని నవ్వుచు బావా వీరి పొట్టలు నీ పొట్టకు సమానంబై జూపట్టు స్థూలాకారంబుల నీకు సమానులైన యీ వృద్ధవేశ్యల పరిగ్రహింపుము" అని శ్రీకృష్ణుడు బరిహసింప భీముండు ఫక్కుననవ్వి "మున్ను మధురాపురంబున మువ్వంక గూనిదాని నొక్కటెం జక్కబెట్టితివి నీ పాదపద్మ పరాగంబుచే పాషాణంబును యోషారత్నముం జేసితివి ఇట్టి కొఱమాలిన జంతువులనెల్ల దిద్దుకొనుట నీ భారంబు కాని మాకుం దరంబౌనే ?" అని మారుపల్కెను ( 6 )

-గొల్లలుపాలు పెరుగు వెన్న నెయ్యి మొదలైనవి కావిళ్ళలో తెచ్చి శ్రీకృష్ణునకిచ్చి ఈ విధంగా పలకరించారట

"ఓరి కిసనా నీయప్పటి కంబళి యేడనేసితివి ? కొండగోగు పూచాయ కంబళి యెవరిచ్చిరి ? చుక్కలందెచ్చి గుచ్చినట్లున్న యీ తెల్ల గురిగింజపేర లేడ సంపాదించితివి ? చంద్రనిప్పులవలె నొప్పులుగులుకు నీ గాజుపూస లేడ తెచ్చుకుంటివి ?"

భోజనప్రియుండగు భీముడు యాగము చూడవచ్చిన జనులకు పిండి వంటలు వడ్డించుచు నక్కడివారికి వాని వివరము లిట్లు తెలియజెప్పాడుట

"ఇవి ఖండశర్కరామయంబులైన మండెలు— చింపిన నార చీర లనుకొని పొరబడవద్దు ఇవి వింతలైన గోధుమ పూజంతికెలు— తెగిన జందెంబు

అనుకొని భ్రమపడవలదు ఇవి మేలి పూర్ణపు కుడుములు- నమలిచూడుడు- ఉమ్మెత్తకాయలనుకుని పారవేయవలదు అవి రుచికరంబులైన పేణీయలు- ఏవో తెల్లనరుగులని తప్పుగా చూడవలదు "అని యొరంబడ చెప్పుచుండెను"

( వచన జైమిని భారతము - పుట 824 )

అగ్నిదేవుని వరించి ఆతనిని వివాహమాడ నిశ్చయించిన స్వాహాదేవితో ఆమె చెలికత్తెలు ఈ విధంగా హాస్యాలాడారుట

"ఏమనికోరితివమ్మా రాజుచుండెడి మొగంబేమి నిప్పులు కుప్పించు నడకలేమి సర్వభక్షకత్వంబేమి ? యెచ్చటికి వచ్చినను గాల్చుటయేమి ? పోయిన మార్గంబెల్ల మలినంబగుటేమి ? ఇట్టివానిం బెండ్లాడు నాడువారుం గలరె? అదియునుంగాక రెండు తలలతోడి మూడుకాళ్ళ ముదుసలిని వరియింపదగవగునే

( 85 )

పార్వతి పరమేశ్వరునితో ఈ విధంగా పరిహాసమాడిందట

"మీకు అత్యంత వికారంబులైన యంగంబులుం గనుపట్టు భృంగి పరమభృత్యుండు పిశాచంబులు సఖులు మంచంబు కొడుకై దువు ఇంటింట బిచ్చంబెకూడు పునుకలేపేరుహారంబు ముదియెద్దుపడివాగెతేజి ఇన్ని మంగళంబులు గలమీకు సంగర జయంబబ్బుట కేమియాశ్చర్యంబు" ( పుట 88 )

పైనపేర్కొన్న ఉదాహరణలద్వారా కృష్ణప్పనాయకునిశైలి సరళంగా ఉండి రచన ఎంత మనోహరంగా ఉంటుందో అర్థమవుతుంది పైగా సుమారు మూడువందల ఏళ్ళనాటి ఈ గ్రంథంలోని భాష పిండివంటల పేర్లతో సహా ఈనాడు మనం వాడుతున్న భాషని పోలడం గమనార్హం

క్రీ శ 6 4 – 1633 సం లలో తంజావూరు నేలిన రఘునాథ రాయలు రఘునాథరామాయణాన్ని వ్రాశాడు అదికూడా ద్రాక్షాపాకంగానే ఉంటుంది మచ్చుకి అందులోని ఒకపద్యం చూద్దాం

అనాటి రెడ్డిదొరలగురించి ఈ విధంగా పేర్కొన్నాడు

"కప్పురభోగివంటకము కమ్మగనే
వడియున్ భుజించి మేల్

చుప్పుము లట్లు మీరగల తోరపు
    బచ్చటముల్ చెలంగగా
గొప్పక దానిపైడి జిగిగుత్తపు
    టుంగరముల్ కరంబులన్
ద్రిప్పుచు రచ్చచేయుదురు
    రెడ్డిదొరల్ తమిహెచ్చనచ్చటన్

( రఘునాధరామాయణం )

ఈ నాయకరాజుల కాలంలోనే తంజావూరు రంగాజమ్మ మన్నారు దాసవిలాసం ముద్దు పళని రాధికా స్వాంతనం వంటి ఎన్నో ఉత్తమగ్రంధాలు వెలువడ్డాయి

మనదేశంలో మొట్టమొదటి తెలుగు పుస్తకమైన తెలుగు వ్యాకరణం 1807 సం లో ముద్రితమైంది ఆ తర్వాత అచ్చు త్వరితంగా విస్తరించింది దానితో ఎన్నో గ్రంధాలు రచింపబడి ముద్రితమవసాగాయి అయితే విజయ నగర పతనం తర్వాత ( 1680 ) ముద్రణ వచ్చేవరకూ మన ఆంధ్రదేశంలో చెప్పుకోదగ్గ రచనలు జరగలేదు జరిగినవి తమిళదేశంలో జరిగాయి వాటిని గురించి ఇంతవరకూ చర్చించుకున్నాం ఈ తంజావూరి రాజులకాలంలో ఎన్నో యక్షగానాలు రచింపబడ్డాయి వాటిని గురించి 17వ ప్రకరణంలో చర్చించు కుందాం

ఇంతవరకు శాసనాలు శాసనపత్రాలు కావ్యాలద్వారా గతంలో తెలుగు వ్యావహారిక స్వరూపం ఎలా ఉంటుండిందో ఏయే శతాబ్దాలలో ఏరూపంలో ఉంటూ వచ్చిందో తెలుసుకోడానికి ప్రయత్నించాము వచ్చే ప్రకరణలో 16వ శతాబ్దంవాడైన అన్నమాచార్యులవారి కీర్తనలను గురించి ప్రస్తావిద్దాం

—o—

# 14

## అన్నమాచార్య కీర్తనలు

కీర్తనలు భగవంతునిపై భక్తితో చేసేటటువంటివి అందువల్ల ప్రజలు వాటిని కూర్చినప్పుడున్న పద్ధతిలోనే పరంపరగా పాడుకుంటుంటారు ఉదాహరణకి- రామదాసు కీర్తనలు త్యాగరాజు కీర్తనలు- శతాబ్దాలు గడిచినా వాటి పదములలోగాని వరుసలలోగాని మార్పు కలగలేదు- కలగదుకూడా కనుక మనం ఇట్టి కీర్తనలను పరిశీలిస్తే అవి కూర్చబడిన కాలంలో మనభాష ఎలా ఉండేదో సులభంగా తెలుస్తుంది పైగా ఇవి భక్త్యావేశంతో రచింపబడేవి కనుక వీటిలో శబ్దాడంబరానికి ప్రాధాన్యం ఉండదు- భావానికే ప్రాముఖ్యం ఉంటుంది. అందువల్ల అవి ఆనాటి వాడుకభాషలోనే రచింపబడి ఉంటాయి కనుక వీటి పరిశోధన భాషా పరిశోధకులకి ఎంతగానో ఉపయోగిస్తుంది

మనకి ఉన్నవాటిల్లో అన్నమాచార్యులవారి కీర్తనలు అత్యంత ప్రాచీనములై ఉన్నాయి ఈయన 15వ శతాబ్దం ఉత్తరభాగంనుంచి 16వ శతాబ్దం పూర్వభాగం వరకు ఉన్నట్టివాడు॰ కనుక ఈయన కీర్తనలను పరిశీలించి మనం 15 16 శతాబ్దాలలో వాడుకలోనున్న తెలుగుభాషాస్వరూపాన్ని తెలుసుకోవచ్చు

శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తుడైన తాళ్ళపాక అన్నమాచార్యులవారు స్వామిపై రోజుకొక కీర్తన రచించి ఏనాటికానాడు దానిని రాగిరేకుపై చెక్కించేవారట ఈయన 30 వేలకి పైగా కీర్తనలు రచించాడని ప్రతీతి ఈయన కుమారుడు పెద తిరుమలాచార్యులు కూడా ఎన్నోవేల కీర్తనలు రచించాడట

అన్నమాచార్యులు వారు ముప్పదివేలకుపైగా కీర్తనలు రచించినా 1947 వరకూ అందులో కొన్నిపందలు మాత్రమే గానంచేయబడుతుండేవి

తిరుమలమీద శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అన్నమాచార్యుల సంకీర్తన భండాగారం అనేది ఒకటుండేది దీనినే "అన్నమాచార్యులవారి అర" అని కూడా పిలుస్తుండేవారు ఈ భండాగారంలో రేకులున్నాయని అనడమేగాని దానిలోకి వెళ్ళి చూడాలని ఎవరూ ప్రయత్నించలేదు ఎందుకంటే అదొక గుహలాగ పాడుబడిన బావిలా కనిపించేది

చివరకి అటువంటి సాహసం బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చేశారు ఆయన తిరుపతిలో పనిచేస్తున్నప్పుడు శిష్యులతో కొండమీదికి వెళ్ళి ఆ సంకీర్తన భాండాగారాన్ని శోధించాలనుకున్నారు అలాగే అక్కడికివెళ్ళి టార్చిలైట్లతోను దివిటీలను వెలిగించి లోనచూశారు లోపల గాఢాంధకారం— గబ్బిలాల కంపు దుమ్ము చెత్తాచెదారంతో నిండివున్న దబ్బలలాటివేమో కనిపించాయి ఆయన శిష్యుడు శ్రీ అర్చకం శ్రీనివాసాచార్యులు ధైర్యంచేసి లోనికి వెళ్ళాడు ఫలితంగా కొన్నివేల పదాలున్న కొన్నివేల రాగిరేకులు వెలుగులోకి వచ్చాయి ప్రభాకరశాస్త్రిగారు ఈ ప్రయత్నం చేయకపోయివుంటే అవి ఇంకా ఎంతకాలం అలా మరుగునపడి ఉండేవో

అన్నమాచార్యులవారి రచనా పద్ధతిని పరిశీలించడానికి ఆయన రాగిరేకుపై వ్రాసిన ఒక కీర్తన పూర్తిపాఠం ఈ క్రింద ఇవ్వబడింది

"శుభమసు శ్రీమతే రామానుజాయనమః"

శ్రీ జయాభ్యుదయశాలివాహన శక వరుషంబ్బులుల ౧౩౪౬ అగు నేటిక్రోధి సంవత్సరమంద్దు తాళపాక అన్నమాచార్యులు అవతరిచ్చిన పదారు యేండ్లకు తిరువేంగళనాధుండు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహన శక వరుషంబ్బులు ౧౪౨౪ అగు నేటి దుంద్దుభి సంవత్సర ఫాల్గుణ బ ౧౨ నిరుధానకు తిరువేంగళనాధుని మీంద్దను అంకితముగాను తాళపాక అన్నమాచార్యులు విన్నపము చేశిన శృంగ్గార సంకీర్త్తనలు

— శ్రీ వేంకటేశాయనమ

శ్రీరాగం పల్లవి

యేవూరు కేవూరు యెక్కడికి నెక్కడ
నీవుమాకునింక నేలనిజమైనాం జెప్పరా
ఒద్దమరాతిరి దాంకా నంద్దు వింద్దు నుండ్డి వచ్చి
వొద్దువోరా నీకు నింత్త వొలశి నొల్లములు
నిద్దురగండికి లేక నీకు నుంద్దవారమా
వొద్దిక చాలనివార ముండ్డి నాకుండితిమి
వేంకమైన పరితాప వేదనం బొరలలేక
కాంక్ష పుట్టి తిరిగేవు కన్నుగానలేక
యేంకట దీరంగ నీకు నెంద్దరు గలరని
వొంకలపులుసు కలువులం బుచ్చవలెనా
అంద్దగాంద తిరువేంక్కటాద్రీశ పెక్కింద్ల
వింద్దలై నివొకతెపై వెచ్చందనమున్నదా
మంద్దెమేళమున నీతిమాటలాడితిగాక
కంద్దువ మన్నన చాలు కలకాల మెల్లనూ

బైరవి ॥ పల్లవి

గంద్దము పూసేవేళే కమ్మని మెనయీ
గంద్దము నీమేని తావి కంట్టే నెక్కుడా
అద్దము చూచేవేలే అప్పటికప్పటికిని
అద్దము నీమోము కంట్టే నపురూపమా
వొద్దికతామెర విరినొత్తేవు కన్నులునీ
గద్దరి కంన్నులకంటె కమలము ఘనమా
బంగ్గారు వెట్టివేళే పడంతి నీ మెయినింద్దా
బంగ్గారు నితను కాంత్తివలె వచ్చినా
వుంగ్గరాలేంటికి నీవొడికపువేళ్ళ
వెంగ్గలి మణులు నీవేలి గోరంబోలునా

పవరమేందికినే జడియు నీ నెరులకు ॥
సవరము నీకొప్పు సరివచ్చునా
యివలం జవులు నీకు నేలే వేంకటపతి
సవర నీ కెంమ్మోవి చవి కంటైనా

ఈ కీర్తనలోని భాష ఈనాడు మనం వాడుతున్న తెలుగు భాషకి అతి సమీపంగా ఉన్నట్లు గమనించగలం అయితే పై కీర్తనలో క్రింద గీత గీసిన పదములను పరిశీలించండి వరుషంబు (వర్షంబు) కంటైనా కంటేనా) వంటి పదాలు ఆ ఒత్తులక్రమం మనకి వింతగా ఉంటుంది

అలాగే నింక్ష వొంశినొల్లములు వొంకల పులుసువంటి పదాలు ఈనాటి మన భాషలో లేవు

ఏమైనా భక్తిభావంతో తొణికిసలాడే ఈ కీర్తనలు వేలసంఖ్యలో వుండడంతో ఇవి భాషాపరిశోధకులకు ఎంతగానో ఉపకరిస్తాయి

—o—

# 15

# క్షేత్రయ్య పదాలు

కృష్ణాజిల్లాలోని దివిసీమ మహత్తరమైనట్టిది ఇందులోని ఘంటశాల గ్రామం ఒకనాడు ప్రపంచ ప్రసిద్ధి వహించిన బౌద్ధకేంద్రం ఈ దివిసీమలోనే ఆంధ్రవిష్ణుకావాసమైన ఆంధ్ర శాతవాహనులకు రాజధాని అయినట్టి శ్రీకాకుళం ఉంది పైశాచీ భాషలోని బృహత్కథ ఇక్కడే రచింపబడింది ఈ దివిసీమలోని కూచిపూడి గ్రామంలోనే సిద్ధేంద్రయోగి ద్వారా కూచిపూడి నాట్యం ఆవిర్భవించి ఈనాడు ప్రపంచ ప్రఖ్యాతినిగాంచింది

అట్టి ఈ దివిసీమలో మువ్వ అనే గ్రామం ఉంది అది ఈనాడు మొవ్వ అని పిలవబడుతోంది ఈ గ్రామంలో వెలసిన దేవుడు శ్రీ వేణుగోపాలుడు 7వ శతాబ్దంలో ఈ గ్రామంలో ఉండిన క్షేత్రయ్య అనే మహాభక్తుడు మువ్వ వేణుగోపాలునిపై అసంఖ్యాకంగా పదాలు రచించాడు ఇవే మువ్వగోపాలపదాలుగా పేరుపొందాయి

క్షేత్రయ్య రచనలలో ఎక్కువవాటిలో శృంగారరసం ఎక్కువగా తొణికిసలాడుతుంటుంది ఆ కారణంచేతనే వీటిని పాడడానికి ప్రజలు సంకోచించిన కారణంచేత ఇవి చాలాకాలం వారకాంతలచేతనే పాడబడుతుండేవి

క్షేత్రయ్య కేవలం శృంగారమే వ్రాశాడనుకోవడం పొరబాటు శృంగారంలేని భక్తిరచనలు కూడా ఎన్నో ఉన్నాయి అందులో కొన్ని చూద్దాం

"యదుకుల కాంభోజిరాగం - ఆదితాళం"

ఎంత చక్కనివాడే నాసామి వీ - డెంతచక్కనివాడే
ఇంతి మువ్వగోపాలుడు సంతతము నామదికి సంతోషముచేసెనే
మొలకనవ్వులవాడే - ముద్దుమాటలవాడే
తళుకారు చెక్కుటద్దములవాడే
తలిరాకు జిగిదెగడ - దగుమోవిగలవాడే
తెలిదమ్మి రేకు క - న్నుల నమరువాడే ॥
చిరుత ప్రాయమువాడె - చెలువొందు విదియ చం
దురు గేరునొసలపచే - మెరయువాడే
చెరకు విల్తునిగన్న - దొరవలెనున్నాడే
మెరుగు దామెనచాయ - మేనమరు వాడే
పొదలు కెందామరల పెం - పొనపు పదములవాడే
కొదమ సింగపు నడుము - కొమరమరువాడే
మదకరికరముల - మరవు చేతులవాడే
సుదతి మువ్వగోపాలుడెంత - సొగసుగలవాడే

"పంతువరాళి రాగము - చాపుతాళము"

ఇంతకెంటె దాననేమి చేసేని - యింక గొంతయున్నదో
పంతము తో మువ్వగోపాలరాయడా - పదతియింటనుండి
ఆసతో నే గౌగలించుకోబోతేను - అక్కడ యుండుమనెను
యాసులేక మోవిదేనెలీరా యంటి - నెంగిలయ్యెననెను
కాసంత యెంచక నోటివిడమిమ్మంటి - కసరి లేదనెను
నాసరివారిలో నీయుదాసీనము - నలినాక్షిరో చాలదా
ఇందుండి యాకు జుట్టిచ్చెదనంటే - హితవు గా దనెను
అందుండి మోమైన గనుల జూచెదనంటే నందుకు వద్దనెను
పొందుగ బాదములొత్తెదనంటే వచ్చి ప్రొద్దాయె బొమ్మనెను
మందయానరో నీమీద మమత - మరచితి ననెను ॥
వీధివారితోడ నామీది మనసు విరిగినదనెను
ఆదరించి నాతో మాటలాడునంట - నానలిగుకొనెను

వాదించి నీపొందు వద్దని గట్టిగ - వక్కలాకు లిచ్చెను
మోదముతో నన్నేలిన చక్కని - మువ్వగోపాలుడు ॥

పై పదాలను పరిశీలిస్తే అవి భక్తి శృంగార భావములతో తొణికిసలాడుతూ అతి సరళమైన భాషలో ఉండడం గమనించవచ్చు అంతేకాదు- అన్నమాచార్యుల కాలంలో ( 15వ శతాబ్దం వరెలేకుండా కేవలం ఈనాడు మనం వాడుతున్న పద్ధతిలో ఉండడం గమనించగలం ఆపైన మాటలు కూడా ఈనాటి వాడుక భాషలోనే ఉండడం కూడా గమనించగలం

—o—

# 16

## ఆంధ్ర వాగ్గేయకారులు

ఆంధ్ర వాగ్గేయకారులలో అన్నమాచార్యులు క్షేత్రయ్యలను గురించి ఇంతకు ముందే తెలుసుకున్నాం సంగీతమూర్తిత్రయం అని పేరుగాంచిన శ్యామ శాస్త్రి ముత్తుస్వామి దీక్షితులు త్యాగరాజులవారిని గురించి తెలియనివా రుండరు వీరు ముగ్గురూ తమిళదేశంలో పుట్టిపెరిగినవారే తమ గానామృతంతో ఆ దేశాన్ని పునీతంచేసినవారే వీరందరు తెలుగుభాషలోనే ప్రధానంగా కీర్తనలు చేసినవారే

వీరి ముగ్గురిలో మొదటివాడు శ్యామశాస్త్రి ఈయన తీయని తెలుగులో ఎన్నో చక్కని కీర్తనలు రచించాడు ఆయన ఆరాధ్యదైవం కామాక్షీదేవి ఆమెపై మరివేరే దిక్కెవరమ్మా వంటి అనేక బహుళ ప్రచారం పొందిన రచనలు చేశాడు

తర్వాతివాడు ముత్తుస్వామి దీక్షితులు ఈయనకూడా తెలుగులో ఎన్నో కీర్తనలు రచించినప్పటికీ ప్రధానంగా సంస్కృతంలోనే చేశాడని చెప్పాలి వాతాపి గణపతింభజే వంటి వీరి కీర్తనలు బహుళ ప్రసిద్ధములు ఈయన సంస్కృత కీర్తనలకు లభించినంతటి ప్రచారం తెలుగు కీర్తనలకు లభించలేదు

ఆ తర్వాతివాడైన త్యాగరాజు సాక్షాత్తూ సంగీతసరస్వతి అవతారం ఈయన 24000 కీర్తనలు రచించారని ప్రతీతి అయితే ఇందులో కొన్ని వేలు మించి లభ్యంకాలేదు క్రీ శ 1759 నుండి 1847 వరకు జీవించిన వీరు ప్రధానంగా తెలుగులో– అతిసరళమైన అతిమధురమైన తెలుగుభాషలో రచనలు

ఒశారు అందుకనే ఇవి పండిత పామరులందరి హృదయాలకూ హత్తుకో గలిగాయి పీరి రచనలు తెలుగు ప్రజలలోనేకాక తమిళ కేరళ కర్నాటక దేశాలలో కూడా విశేష ప్రచారంలో ఉన్నాయి నిజానికి పీరి రచనలకి ఇంతటి ప్రచారం వారికీర్తనలపట్ల తమిళులకు గల భక్తిగౌరవాలవల్ల కలిగింది

త్యాగబ్రహ్మగారి కీర్తనలలో భక్తితోపాటు లౌకిక సత్యాల ప్రశంస కూడా కానవస్తుంది ఉదాహరణకి "శాంతమూ లేక సౌఖ్యమూ లేదు" వంటివి ఇట్టివి అందరికీ అన్నికాలాలకీ వర్తించే నిత్యసత్యాలు ఈ వాగ్గేయ కారులందరి కీర్తనలూ బహుళ ప్రచారంలో ఉన్నవవడంవల్ల వాసిని ప్రత్యేకంగా ఉదహరించడంలేదు

ఈ వాగ్గేయకారుల సంగీతానికి కర్నాటక సంగీతమని పేరు తెలుగు భాషలో ఉన్న ఈ సంగీతానికి కర్నాటక సంగీతమని పేరు ఏమిటని సందేహం రావచ్చు. మనం కర్నాటక సంగీతం అని పిలిచే ఈ దాక్షిణాత్య సంగీతానికి మూలపురుషుడు పురందరదాసు ఈతడు కన్నడుడు ఇతడు కీర్తనలు కన్నడంలోనే రచించాడు తర్వాత వచ్చిన వాగ్గేయకారులందరూ శ్యామశాస్త్రి ముత్తుస్వామి దీక్షితులు త్యాగరాజులతోసహా ఈ బాణినే అనుసరించారు పురందరదాసు కర్నాటక ప్రాంతానికి చెందడంవల్ల ఆతని సంగీతం కర్నాటక సంగీతమయింది అంతేకాదు- ఆంధ్ర కర్నాటక ప్రాంతాలు రెండూకూడా చాళుక్యుల కాలంలోనూ కాకతీయుల కాలంలోనూ విజయనగర రాజుల కాలంలోనూ- శతాబ్దాలుగా ఒకే ఏలుబడిలో ఉండేవి పైగా తెలుగు కన్నడ భాషలు రెండూ లిపిలోనూ భాషలలోనూ కూడా కవలపిల్లలవంటివి ఈ అన్ని కారణాలచేత ఆంధ్ర కర్నాటక పదాలు రెండూ పర్యాయ పదాలుగా చలామణీ అవుతుండేవి ఇది సత్యమని తెలియజేసే సాక్ష్యం మనకుంది 14వ శతాబ్దము వాడైన శ్రీనాథుని రచనలలోని ఈ భాగాలను చూడండి

కాశీఖండములో శ్రీనాథు డిలా అన్నాడు-

"ప్రాయమింతకు మిగుల గైవాలకుండ
కాశికా ఖండమను మహాగ్రంథ మేను
తెనుగు జేసెద గర్నాట దేశకటక
పద్మవనహేళి శ్రీనాథభట్ట సుకవి"

శ్రీనాథునిది కర్ణాటక దేశమైతే గ్రంథాన్ని తెనుగు చేయవలసిన అవసరం ఏముంది ? కర్నాటకుల భాష కన్నడమైతే కన్నడంలో చేయాలికాని తెలుగులో ఎందుకు ? కనుక కర్నాటకదేశము అంటే తెలుగుదేశముకూడా అయ్యుండాలి- అక్కడి భాష తెలుగు అయుండాలి

శ్రీనాథుని ఈ క్రింది వాక్యంలో ఇది నిర్ధారణ అవుతుంది

"కర్ణాటాంధ్రాధిప సాంపరాయన తెలుగాధీశ నీకు దీర్ఘాయువే"

దీనినిబట్టి మనకు తెలిసేదేమిటంటే కర్నాట ఆంధ్ర- అనేవి రెండు ప్రాంతాలు- ఈ రెంటిలో మాట్లాడే భాష తెలుగు కనుకనే సాంపరాయని తెలుగాధీశా అని సంబోధించాడు

నాడు అనే పదం తెలుగుదేశంలో బాగా వాడుకలో ఉన్నట్టిది ఇది ప్రాంతాన్ని సూచిస్తుంది ఉదా - పల్నాడు ( గుంటూరు మండలము ) వేంగినాడు ( గోదావరి మండలము ) రేనాడు ( కడప మండలము ) ఇవన్నీ తెలుగుదేశంలోని వివిధప్రాంతాలు నాడులు ) అలాగే కరి + నాడు = కర్నాడు - అదే కర్ణాట దేశం- అక్కడి ప్రజలు కర్నాటకులు ఇది ఆంధ్ర దేశానికి పశ్చిమంగానూ నైఋతిగానూ కన్నడప్రాంతానికి ఆనుకొని ఉండినట్టిది ఆ కాలంలో ఈ కర్నాడు తెలుగుప్రాంతంకూడా అయితే కాలక్రమేపీ అది కన్నడ దేశంలో కలిసిపోయింది ఇప్పటి బళ్ళారిలాగా అందువల్ల కర్నాట కులు అంటే కన్నడులు మాత్రమే అనుకోవడం పొరబాటు

ఇటువంటిదే మరొక ఉదాహరణ చెబుతాను ఈ రోజుల్లో కళింగ అంటే ఓఢ్రదేశం- ఒరిస్సా అని చెప్పడం జరుగుతోంది కాని ఇది పొరబాటు కళింగదేశం పూర్తిగా తెలుగుదేశం ఒకనాడు తెలుగుదేశం ఉత్తరాన మహానది వరకూ ఉండేది మహానది- గోదావరి మధ్యప్రదేశానికి కళింగదేశమని గోదా వరికి దిగువప్రాంతాన్ని ఆంధ్రదేశమని అనేవారు అందుకనే కళింగాంధ్రాలు తెలుగుదేశానికి పర్యాయ పదాలుగా ఉండేవి ఈ కారణంచేతనే తెలుగు రాయడైన కృష్ణరాయలు తెలుగుదేశాన్నంతా తన ఆధీనంలోకి తెచ్చుకోవడంకోసం కటకంని జయించాడు అదేకనక కేవలం రాజ్యాకాంక్షతో జరిగిఉంటే సమీపం

లోనే ఉన్న మహారాష్ట్ర దేశాన్ని విదర్భ దేశాన్ని తప్పక జయించేవాడు అలా చేయకుండా కేవలం కటకంమీదికి దాడివెడలడం ఆంధ్రభూమినంతా ఏకంచేసే ఉద్దేశంతో మాత్రమే కాలక్రమేణా కళింగంలో సగభాగం పైగా ఓఢ్రదేశంలో కలిసిపోయింది అప్పటినుంచి కళింగదేశం అంటే ఓఢ్రదేశం అని వాడుకలోకి వచ్చింది నిజానికి ఓఢ్రదేశాన్ని ఉత్కళదేశం అనేవారు అది మహానదికి ఎగువన ఉన్నట్టిది ఏమైనా మన ఆంధ్రులు కర్నాట, కళింగదేశాలు ఒకనాడు వారిదేశంలోనివై వారిభాషని మాట్లాడ తుండినట్టి ప్రాంతాలని తెలుసుకోక పోవడం విచారకరం

మళ్ళీ కర్నాట చర్చకివద్దాం ఈ క్రిందిపద్యంలో శ్రీనాథుడు కర్నాటభాష గురించి స్పష్టంగా చెప్పాడు

" ప్రౌఢి పరింప సంస్కృతభాషయండ్రు
పలుకు నుడికారమున ఆంధ్రభాషయండ్రు
నెవ్వరేమన్న నండ్రు నాకేమికొరత
నా కవిత్వము నిజము కర్ణాటభాష "

శ్రీనాథుడు వ్రాసినదానిలో అధికభాగం వ్యావహారిక ఆంధ్రభాషలో సరళమైన తెలుగు భాషలో ఉన్నాయి అటువంటప్పుడు మరి తాను కర్ణాట భాషలో కవిత్వం వ్రాశానని శ్రీనాథుడు అన్నాడంటే దానికి ఒక్కటేసమాధానం ఆరోజుల్లో కర్ణాటభాష అంటే తెలుగుభాషే- వ్యావహారికంలో ఉన్న తెలుగు అన్నమాట ఈ రెండుపదాలు ( కర్నాట-ఆంధ్ర లేక తెలుగు ) కేవలం పర్యాయపదాలన్నమాట

కర్నాటకదేశం ఆంధ్రదేశంలో- తెలుగు ప్రాంతంలోనిదేనని తెలిపే ఒక్క చారిత్రకాధారాన్ని చూపిస్తాను కృష్ణానది దక్షిణాన కంచివరకు ఉండిన దేశాన్ని ఇంగ్లీషువారు రాకముందు నవాబులు పరిపాలించేవారు వారు ఏ నవాబులో తెలుసా కర్ణాటక నవాబులు వారు పాలించిన ప్రాంతంలో అంగుళం మేరైనా కన్నడం మాట్లాడేప్రాంతంలేదు అదంతా పూర్తిగా తెలుగుభూమి మరి కర్ణాటక అంటే కన్నడ అయే మాటయితే వారు కర్ణాటక నవాబులు ఎలా అయ్యారు ? దీనికి ఒక్కటే సమాధానం— ఆ రోజుల్లో కర్ణాటక అంటే కన్నడం కాదు అది తెలుగుదేశంలోని ఒక ప్రాంతానికి పేరు

ఈ సత్యాలన్నీ తెలియని ఉత్తర హిందూస్థానంవారు కర్ణాటక సంగీతం అంటే కన్నడ సంగీతం అని కొందరూ శ్యామశాస్త్రి త్యాగరాజువంటి వారు తమిళదేశంలో పుట్టి పెరిగి అక్కడే రచనలు చేయడం– ఈ నాటికీ ఎక్కువగా తమిళులే ఆ కీర్తనలను గానం చేస్తుండడమువల్ల అదంతా తమిళ సంగీత మని మరి కొందరూ భావిస్తుండడము విచారకరము ఈ విషయాలు మన తెలుగువారికే చాలామందికి తెలియనప్పుడు ఇతరుల ననుకొని ప్రయోజన మేముంది ?

కర్ణాటక సంగీత ప్రభావం ( తెలుగు సంగీత ప్రభావం ) దక్షిణ దేశంలోనున్న తమిళ కన్నడ కేరళదేశాలన్నిటిపైనా గాఢ గా ముద్రవేసు కుంది పట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్ వంటి తమిళులూ మైసూర్ వాసు దేవాచార్ వంటి కన్నడులూ స్వాతి తిరునాల్ వంటి కేరళీయులూ ఎందరో మహానుభావులు వందలకొద్దీ మధురాతి మధురమైన కీర్తనలను తెలుగుభాషలో రచించి గానంచేసి ఆనందించి ఇతరులను ఆనందింపజేసూ తెలుగు భాషామతల్లికి నిత్యనూత నాభరణాలను సమకూరుస్తూ చరితార్థులవుతున్నారు సంస్కృతం తర్వాత భారతదేశంలో అంతటి గౌరవాన్ని స్థానాన్ని పొందిన భాష తెలుగుతప్ప మరొకటిలేదు దక్షిణాపథాన్నంతటినీ ఏకచ్ఛత్రంగా ఏలినది తెలుగుభాష– సంగీతంద్వారా ఇప్పటికీ ఏలుతున్నట్టిది తెలుగుభాషే ఇట్టి తెలుగుభాషా తనయులమై పుట్టడం మన మహద్భాగ్య విశేషము

మహా గాయకులందరూ తెలుగులోనే పాడడం వాగ్గేయకారులంతా తెలుగులోనే కీర్తనలను రచించడానికి కారణం తెలుగుభాషలోని మాధుర్యం సంగీతానికి ఈ భాష అనువైనంతగా మరొకటి లేదు సంస్కృతంలోని సొంపులన్నీ తన సొంతం చేసుకుని తన ప్రత్యేకరూపం మార్చుకోకుండా అలంకరించుకోగలిగింది తెలుగుభాష అందుకే దానికింత గౌరవం దక్షిణ దేశంలోని ప్రతి ఇంట వినిపించే సంగీతలక్ష్మి ఈమెయే

ఈ వాగ్గేయకారుల రచనలలోని తెలుగుభాష క్షేత్రయ్య పదాలలో వలెనే అతి మృదుమధురంగా ఉంది ఈనాడు మనం వాడుకున్నట్టి తెలుగునే పోలివుంటుంది ఈ వాగ్గేయకారుల రచనలన్నీ వ్యావహారిక తెలుగుభాషా వికాసానికి ఎంతగానో దోహదంచేశాయి

—o—

# 17

## తంజావూరు యక్షగానాలు

17వ శతాబ్దంనాటికి అంతవరకూ వివిధ శతాబ్దాలలో వివిధ రూపాలలో ఉంటూ వచ్చిన తెలుగుభాష ఒక స్థిరరూపాన్ని ఏర్పరచుకుందనీ అప్పటినించి ఇప్పటివరకు మన భాషలో చెప్పుకోదగ్గ మార్పులు చెందలేదని తెలుసుకున్నాం 17వ శతాబ్దనుంచి వ్యావహారిక తెలుగు భాషలో ఎన్నో యక్ష గానాలు వర్ణాలు కృతులు మొదలైనవి వ్రాయబడ్డాయి

ద్రావిడదేశాన్ని పాలించిన నాయకరాజులు తంజావూరును పాలించిన మహారాష్ట్రరాజులు అందరూ కూడా తెలుగుని అభిమానించి దానిని రాజభాషగా కావ భాషగా గౌరవించారని ఇంతకుముందే పేర్కొనడం జరిగింది నిజానికి ఆకాలంలో ఉత్తరాన మహానదినుంచి దక్షిణాన సేతువువరకు తెలుగుభాషే ప్రచారంలో ఉండేది

తంజావూరుని పాలించిన మహారాష్ట్రరాజైన శివాజి మహారాజు కళా పోషకుడు ఆయన ఆదరణలో అనేకమైన చక్కని వర్ణాలు యక్షగానాలు రచింపబడ్డాయి వాటన్నిటిలోకీ ముఖ్యమైన వర్ణం దానికె తగు జాణర అనేది దానిని గురించి తెలుసుకునేముందు దాని రచనకి కారణభూతమైన హృద్యంగమైన సంఘటనను గురించి తెలుసుకుందాం

ఒకసారి శివాజి మహారాజుకి తన పట్టపురాణిమీద ఎందుకో కోపం వచ్చి ఆమెను చూడడం ఆమెతో మాట్లాడడం మానివేశాడు రాణిగారి దిగులు ఆస్థాన నాట్యాచార్యుడైన పొన్నయ్యకి ఆస్థాన నర్తకియైన తంజనాయకికీ తెలిసింది వాళ్ళిద్దరూ రాజదంపతులకు తిరిగి సఖ్యత కూర్చాలని తీవ్రంగా

ఆలోచించసాగారు. అంతలో రాజావారి పుట్టినరోజున పండుగ వచ్చింది. పొన్నయ్య రాజావారికి కానుకగా సమర్పించేందుకు ఒక నూతన వర్ణాన్ని రాజదంపతుల ప్రణయకలహం సరిదిద్దే ఉద్దేశంతో రచించాడు.

రాజావారి పుట్టినరోజున పొన్నయ్య పాడుతుండగా తంజనాయకి అద్భుతంగా ఆడింది. రాజు పరమానందభరితుడై వారిద్దరినీ సన్మానించదలచి ధనం, ఆభరణాలూ వస్త్రాలూ తెప్పించాడు. కాని వారు అది స్వీకరించక "స్వామీ మాదొక విన్నపము" అంటూ రాజావారికి ఒక దంతపు పేటిక అందించారు. అది తెరచిచూసి రాజావారు చిరునవ్వుతో తలపంకించారు. పొన్నయ్య, తంజానాయకి పరమానందముతో వెళ్ళిపోయారు కానుకలు తీసుకోకుండానే. ఆ దంతపు పేటికలో "స్వామీ తమరు రాణీవారు తిరిగి సఖ్యముగా ఉండడమే మేము కోరేకానుక" అని ఉంది. అప్పటినుంచి రాజదంపతులు తిరిగి సఖ్యంగా ఉండసాగారు. ఈ కథద్వారా ఆనాటి ఆస్థాన విద్వాంసుల రాజభక్తి శివాజీ మహారాజుకి కళలయందుగల అభిమానం ప్రస్ఫుటంగా గోచరిస్తాయి.

దానికే తగు జాణరా అనే ఈ తోడిపద వర్ణము అనతికాలంలో ప్రఖ్యాతిచెంది అన్ని సంస్థానాలలో ఆస్థానాలలో ఆడి పాడి అభినయించబడి ఆనందించబడింది. ఆ రచన ఎంతమధురంగా ఉందో చూడండి.

"శ్రీనిధే నీవేరా శివాజీమహారాజేంద్ర-
మానఘనుడైన శ్రీమహాదేవుని పూజించు
శ్రీనిధే నీవేరా శివాజీమహారాజేంద్ర –
దానికే తగుజాణర
నీవు దయయుంచర యీవేళ –
దానితపి దాచదుర
దాని సరిదాన భువిలోన
దొరకదు దొరయని దొరికెను
యికను కలియుటకు సమయము
వదర యిపుడు వదనమునకు

అరమరలిక శాయితగునా
మనవి చేకుము దాని ॥
కామని కేళికై నా భామను చేరరారా
గారవించ వేగిరార గారడంబుశాయ తగునా ॥
మారు పలుకదరా మంచి గుణనిధిరా
వేరుదలచకురా నీ వింతలకు తగిన సరిరా
కోసల కులాబ్ధి పతి నీవేయని తా
వలచియున్నది సదా వినుము
కరుణతో కౌగలించరా
మనద నీకైన జాణరా
రతులంప మేటిగదరా
వితరణశాలి అదెరా
ఎంతో పొగడిన ఇంతికై తగును
స్వాంతమున దాని చింతలుదీర్చర
ఏలర బేలర చాలుర జాలము
ఏలర శీలర వేశర యిపుడు

ఈ వర్ణంలోని భాష ఎంత సరళంగా, మృదుమధురంగా ఉందో పామరజననికి కూడా అర్థమయ్యేట్లు ఎంత చక్కగా ఉ దో గమనించండి


దక్షిణదేశంలోనే కందుకూరి రుద్రకవి ( 568 ప్రాంతం ) రచించిన సుగ్రీవ విజయం వంటి ఎన్నో ఉత్తమ యక్షగానాలు ఆవిర్భవించాయి నిజంగా అ కాలం ఆంధ్ర జకాలక్ష్మి క్రొత్తక్రొత్త గజ్జెలు కట్టుకుంటూ దక్షిణ దేశమందంతటా నాట్యంచేసిన బంగారు కాలం తిరిగి ఈనాడు ఆ ప్రాభవాన్ని కూచిపూడి నాట్యం తీసుకవస్తోంది

# 18

## జమీందార్ల కళాపోషణ

తంజావూరిలో మహారాష్ట్ర రాయలు ఆంధ్రకళాసరస్వతిని ఆరాధిస్తున్న రోజుల్లోనే ఆంధ్రదేశంలోని అనేక జమీందారీ సంస్థానాలలో సాహిత్యానికి కళలకు ఆదరణ లభించసాగింది  నృత్యకళాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడిన వాటిల్లో కాళహస్తి వెంకటగిరి కొల్లాపురము పిఠాపురము బొబ్బిలి మొదలైన వెలమ సంస్థానాలు కార్వేటినగరం పెద్దాపురం విజయనగరం మొదలైన క్షత్రియ సంస్థానాలు గద్వాల వనపర్తి మొదలైన రెడ్డిరాజుల సంస్థానాలు ముఖ్యమైనవి  తంజావూరు నాయకరాజుల తరువాత కార్వేటినగర ప్రభువులు విజయనగర గజపతిరాజులు నృత్యకళాభివృద్ధికి అనేక విధాల తోడ్పడ్డారు వీరికాలంలో అనేక నూతన రచనలు జరిగాయి  అందులో ముఖ్యమైనవి కార్వేటి నగర ప్రభువు వెంకట పెరుమాళ్ళ రాజేంద్రుని కాలంలో గోవింద సామయ్యచే రచింపబడిన మోహన నవరోజు కేదారగౌళ గౌళ భైరవి అనే ఐదు పెద్ద వర్ణములు  మండూక భరతము అనేది ఆనంద గజపతికాలంలో రచింపబడింది  ఈ రచనలను సంగీత కళకు అలంకారాలుగ పరిగణిస్తారు నృత్యకళావేత్తలు

వర్ణములలో కెల్ల అసమానమైనదిగానూ నర్తకుల కళాకౌశలానికి గీటు రాయిగానూ భావింపబడే మోహన వర్ణం గురించీ— దానిని రచించిన గోవింద సామయ్యను గురించీ తెలుసుకుందాం  ఇది సుమారు రెండువందల సంవత్సరాల క్రిందటి చరిత్ర




గోవిందసామయ్య కళారాధకుల కుటుంబంలో పుట్టాడు  చిన్నతనంలోనే సంగీత సాహిత్యాలలో అసమాన ప్రతిభ కనబరచాడు  అతడు కొత్త వర్ణాల నెన్నిటినో రచించాడు

వెంకటగిరి సంస్థాన వెలమదొరలు సంగీత సాహిత్య పోషకులని తెలిసి గోవింద సామయ్య అక్కడకు వెళ్ళాడు

రాజుగారు సభతీర్చియుండగా "ఐరావతమును తెచ్చినాను రాజుగారు ఆదరింతురా " అని అడిగాడు

"ఐరావతమును మా కోటలోనే కట్టివేశాము" అని రాజాస్థానకవి సమాధానం ఇచ్చాడు

కాళహస్తికి వెళ్ళాడు గోవిందసామయ్య అక్కడినుండి ఆ రాజు గారినికూడా అదేరీతిగా ప్రశ్నించగా-

"ఐరావతమును భరించలేము ఒక ఉత్తమాశ్వాన్ని దయచేయండి" అన్నారా ప్రభువులు అప్పుడు గోవిందసామయ్య ఆ సంస్థానాధీశునిపై ఆశువుగా కానడరాగంలో ఒక స్వరజతిని చెప్పాడు అది ఆ రాజుగారి దర్బారులు ముగిసే వరకూ కూడా ఆ సంస్థాన సాంప్రదాయ నృత్యము తెలిసిన ప్రతిన ర్తకులూ ఆడేవారు

కాళహస్తి రాజావారి సన్మానాలు పొందాక గోవిందసామయ్య కార్వేటి నగరం వెళ్ళాడు అప్పటి కార్వేటి నగరాన్ని ఏలుతున్న శ్రీ వేంకట పెరుమాళ్ళు రాజేం దులవారు ఆయన సంగీత సాహిత్య నృత్యాది కళలను విశేషంగా పోషించిన మహనీయుడు

రాజుగారు కొలువుదీర్చగానే గోవిందసామయ్య "ఐరావతమును గొనివచ్చినాను ఆదరించెదరా ?" అని అడిగాడు

"ఆదరించుటఏమి- ఆరాధించెదము" అని రాజావారు స్వామి నర్చించిన పూజాపుష్పములు తులసి గోవిందసామయ్య చేతిలో ఉంచారు

అప్పటినుండి గోవిందసామయ్య కార్వేటి నగర ఆస్థానంలో ఉండి పోయాడు ఒక్క నెలలోపలే ఆయన సంగీత సాహిత్యములకు నిగ్గు అనదగ్గ మోహన పెద్దవర్ణమును ను రచించాడు దానిని సంస్థానములోని నర్తకి గాయని వాద్యకులకు నేర్పాడు

గోవిందసామయ్య కోరికననుసరించి కార్వేటినగరంలో ప్రత్యేకంగా ఉత్సవాలు జరుపబడ్డాయి వాటిని చూడడానికి వెంకటగిరి కాళహస్తిరాజులు ఎందరెందరో మహా విద్వాంసులు వచ్చారు

అనాటి నాట్య ప్రదర్శనంలో ఒక అందమైన నూతన నర్తకి మోహనవర్ణాన్ని అద్భుతంగా నృత్యం చేసింది ఆమె అభినయానికి ఆ వర్ణ మాధుర్యా కి ప్రేక్షకులు అమితానందభరితులయ్యారు

అ నర్తకిని సన్మానించదలిచి రాజావారు నాలుగువేల బంగారు నాణాలను పళ్ళెములో పోయించి దానిని స్వీకరించడానికి ఆ నర్తకిని ఆహ్వానించారు సుమారు 30 సం ల వయసు ఉన్న గోవిందసామయ్య వచ్చి ఆ సన్మానాన్ని స్వీకరిస్తుంటే ఆ నర్తకి వేషంవేసింది అతనేనని తెలుసుకుని అందరూ అమితాశ్చర్యంచెందారు రచనలోనూ అభినయంలోనూ అతనికి గల ప్రజ్ఞకు వారు చకితులయ్యారు

ఆనాటినుంచీ ఈనాటివరకూ కూడా ఆ మోహన వర్ణం ప్రఖ్యాత నర్తకులందరిచేతా ప్రదర్శింపబడుతోంది ఆ వర్ణ రచనలోని సెంపుచూద్దాం

రాగము - మోహన ( రేగుప్తి ) తాళము-ఆది

ప సరిగా దానిపై నెనరుంచి నీ సరసకు రమ్మనరా

అ సరసాగ్రేసర సద్గుణ సాంద
సామి వేంకట పెరుమాళ రాజేంద్ర

విరిబోణి నెనయమిక చెలిమిమీర విటరాయవేర
చనువొసగవేర కరుణించి కౌగిలీర
చిలుకతేజిపైగాని నెరవడిగ చెరుకువింటిదొర
నెనరుమాని కనరుబూని కరకరిని నురువడిగ
మరిమరిలకోరులు రయాననేయగ
వరారోహ నెరామోహ భరంబుచే వెరచినిను
శరణనిన విచారింపవపుర యెంత పిలిచినను
పలుకవదేమి సామి నెరతనమా ? దొరతనమా

పలుకవలదు చలము తగదు నీయడల నది
నిరపరాధిరా ధరాపురందరా పరసకరా
రసకరా సకరా కర పరాకేమి దెలుపరా
వలపు నిలుప దిదే సమయమిక
చెలువుడ మునుపటివలెనే సరిగా

1 గారవించి యేలుకోరా

2 రారా ఆరడిగా వడిగా పరాకీ
మరాకీ మరుశరాకీ చెలిబాలి విరాకీజేసెను గార

3 వేమరు మదిలో మరులజపజాల
ధళికుల వేణికి వెన్న వేడిమి వేదన
వేగము సయిపదు ॥ గార

4 మించుబోణి నలయించయేగాదంచునే విన్నవించిన
నాపలు కించుకైన నాలించి వినవు మన్నించరా
లాలించరా నెనరుంచరా నీవంచనలిక చాలించు
మంచి దొరవంచు నిన్ను కామించిన చెలినిర
సించుట తగదల చంచలాక్షి బోధించుపడులు
నిజమంచు మదినెంచవలదుర రాగ

5 మిగుల తొగల సొగల వగల నగ గల
మిగుల తగు సొగసు గులుకు నీదు
కనుగవను మగువను గనుగొని ॥ గార

6 దినదిన మనుమానము మానవు మానిత మా బాలికామణి
తేనె వాతెర సౌరధి చక్కనరా కదరా కనరా ఇక
మాటిమాటిక చలయేటికిలబోటి మాట గై కొనరా
వినరా ధరావరా నను విడువనని మును చెలికొసగిన
నమ్మికలు నీకేతెలియవా చెలువుడ ॥ గార ॥

అనాదివలె మానవతీమణిపై కరుణింపుము
వేనోళ్ళను కొనియాడెదగదరా అదేరా
చెలిమేనెల్ల సగమాయెనుగదరా దానికిటు నీపైని
గలతమి ఇంతని దెలుపగ
నాతరమా ? భరమాయెర మావరమానినిక శేషా
కనక భూషణము లురమున పెనుగొను
సరములు విడియముల కుపయోగించును గౌర

ఇదికూడా దానికె తగు జాణర వర్ణంవలె భావయుక్తంగానూ మృదుమధురంగానూ సరళమైన వాడుక భాషలో ఉండడం గమనించవచ్చు

రాజ్యాలు పోయాయి రాజరికాలు అంతరించాయి జమీన్లుపోయాయి జమీందార్లుపోయారు వారితోనే కళాపోషణ కూడా అంతరించింది

సాహిత్యపరంగా చూసుకున్నా సంగీత పరంగా చూపినా కళాత్మకంగానైనా 16వ శతాబ్దంనుంచి 19వ శతాబ్దం వరకు ఆంధ్రభాషకు ఆంధ్రులకు స్వర్ణయుగం అని భావించవచ్చు ఆతర్వాత వెన్నెల తదుపరి చీకటివలె ఆంధ్రులకు యశోచంద్రుడు కూడా కృష్ణపక్షంలో ప్రవేశించాడు

—o—

# 19

## శతకములు

శతకములు అనేవి ముఖ్యముగా రెండురకాలు ఒకటి– పెద్దలు చెప్పిన సుద్దులు– వేమన సుమతి వంటివి రెండు– భగవస్తోత్రాలు– దాశరధి శతకంవంటివి ఇటువంటి శతకాలను ప్రతి శతాబ్దంలోను ఎందరో మహానుభావులు ఎన్నెన్నో చేశారు శతకం అంటే నిజానికి అందులో నూరు పద్యాలు ఉండాలి కాని శతాధిక సంఖ్యగల శతకాలే ఎక్కువ ఉదాహరణకు వేమన 2000 పద్యాలు చెప్పారు వివిధ శతాబ్దాలలోని శతక రచనా రీతులను పరిశీలించి ఆనాటి భాష సాంఘిక వ్యవస్థలను అవగాహన చేసుకొనే అవకాశం ఉంది కనుక వివిధ శతాబ్దాలలో వెలసిన కొన్ని శతకాలను గూర్చి ప్రస్తావిద్దాం

వేమనకి ముందు అంటే 6వ శతాబ్దానికిముందు ఎటువంటి శతకాలు ఉండేవో తెలియదు కనుక వేమన శతకంతో ప్రారంభిద్దాం

ముందు భోగిగానుండి ఆ తర్వాత మహాయోగిగా మారిన వేమన క్రీ శ 4 2 లో జన్మించారని చెప్తారు ఇతని కాలం గురించి అనేక వివాదాలున్నాయి ఈతని పద్యాలు పామర జనులలో కూడా విస్తారంగా ప్రచారం పొందాయి కనుక కేవలం మూడు నాలుగు మాత్రమే ఉదాహరిస్తాను ఇవి ఎంత మధురంగా ఉండి లౌకిక సత్యాలను ఎంతచక్కగా బయటపెడ్తాయో చూడండి

ఆ–వె "తప్పులెన్నువారు తండోపతండ ము
ఉర్వి జనులకెల్ల నుండుతప్పు
తప్పులెన్నువారు తమతప్పులెఱుగరు
విశ్వదాభిరామ వినురవేమ"

ఆ-వె అనగ నన‌గ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యగనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ "

"నీళ్ళలోన మొసలినిగిడి ఏనుగుపట్టు
బయటకుక్కచేత భంగపడును
స్థానబలిమికాని తనబలిమికాదయా
విశ్వదాభిరామ వినురవేమ "

"ఎంత చదువుచదివి ఎన్ని విన్ననుగాని
హీనుడవ గుణంబు మానలేడు
బొగ్గు పాలకడగబోవునా మలినంబు
విశ్వదాభిరామ వినురవేమ

ఇంక సుమతి శతక పద్యాలు కొన్ని చూద్దాం-

తనకోపమె తనశత్రువు
తనశాంతమె తనకురక్ష దయచుట్టంబౌ
తనసంతోషమె స్వర్గము
తన దుఃఖము నరకమండ్రు తథ్యము సుమతీ "

"కూరిమి కల దినములలో
నేరము లెన్నడును కలుగనేరవు మఱి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిత్యము సుమతీ

"ఎప్పుడు సంపద కలిగిన
అప్పుడు బంధువులు వత్తురది ఎట్లన్నన్
తెప్పలుగ చెఱువునిండిన
కప్పలు పదియారువేలు గదరా సుమతీ

"తలనుండు విషము ఫణికిని
వెలయంగ తోకనుండు వృశ్చికమునకు
తలతోక అనక ఉండును
ఖలునకు నిలువెల్ల విషము కదరా సుమతీ "

ఈ శతకకారుడెవరో ఎప్పటివాడో తెలియదు కొందరు సుమతి అనేది శతక కర్తపేరు అని మరికొందరు అది కేవలము సుమతికి అనగా మంచిబుద్ధిగలవానికి చేసిన సంబోధన అని అంటారు యదార్థమేమో ఇప్పటికీ తెలియదు

క్రీ శ 650 – 700 ప్రాంతమువాడైన యొక కవి చంద్రశేఖర శతకాన్ని రచించాడు అందులో పూర్తి గ్రామభాషఉండడం గమనార్హం

"రాతిరిసూస్తి యేసములు రమ్మెముగా గురులాన మొన్న
భాగోతులు పత్తెబా మ యనగూడని తాపముతెల్లసేసె మా
పాతకురాలురాద వలపచ్చమ రుక్మిణిసుద్దికిష్ట మం
చే తెరగానదంచు వచియించును మూర్ఖుడు చంద్రశేఖరా "

"మెడ్డుగ రొమ్మ రెక్కగనమించిన యిద్దెమ రేదలేదు నా
తెడ్డొకటాప విద్దెని తిట్టును మూర్ఖుడు చంద్రశేఖరా "

ఈ కవిని గురించి వివరాలు తెలియవు

దాశరథి శతకం రచించిన భద్రాద్రి రామదాసు పద్యాలు బాగా పేరు పొందినట్టివి ఇవి ప్రధానంగా దైవసంకీర్తనలు ఇందులోని మచ్చుకు రెండు చూద్దాం

"చరణము సోకినట్టి శిలజవ్వనిరూపగు టొక్కవింతను
స్థిరముగ నీటిపై గిరులుదేలిన టొక్కటివింత కాని మీ
స్మరణ తనర్పు మానవులు సద్గతిజెందుట దెంతవింత ఈ
ధరను ధరాత్మజారమణ దాశరథీ కరుణాపయోనిధీ "

"హలికునకున్ హలాగ్రమున నర్థముసేతురు భంగి దప్పిచే
నలసట జెందువానికి సురాపగలో జలమబ్బునట్లు దు
ర్మలిన మనోవికారినగు మర్త్యుని నన్నొడగూర్చి నీపయిం
తలపు ఘటింపచేసితివి దాశరథీ కరుణాపయోనిధీ "

రామదాసు కీర్తనలవలెనే ఈ దాశరథి శతకములోని పద్యాలుకూడా మనోహరంగా ఉంటాయి

క్రీ శ 1700 ప్రాంతమునాటిదైన భాస్కర శతకంలోని పద్యాలు రెండు పరిశీలిద్దాం

"కులమున నక్కడక్కడ నకుంఠితధార్మికు డొక్కడొక్కడే
కలిగెడుగాక పెందలుచు గల్గగనేరరు చెట్టుచెట్టునన్
గలుగగనేర్చునే గొడుగుకాయలు చూడగ నాడనాడ నిం
పలరగ నొక్కటొక్కటి నయంబున జేకురుగాక భాస్కర

"ఇంచుకనేర్పు చాలక విహీనత జెందిన నా కవిత్వమున్
మించువహించె నీకతన మిక్కిలి యెటన తోలుబొమ్మలన్
మంచి వివేకివాని తెరమాటుననుండ ప్రశస్తరీతి నా
డించిన వారవే జనులడెందము నింపవె ప్రీతి భాస్కరా

క్రీ శ 1700 ప్రాంతం నాటిదైన వేణుగోపాల శతకంలో ఆనాటి పరిస్థితులు తెలియజేయబడ్డాయి

"అవనీశ్వరుడు మందుడయిన నర్థులకియ్యవద్దని వద్ద దివానుచెప్పు
మనిషియొకడుచెప్పు బకిషియొక్కడుచెప్పు తరువాత
నాముజాందారుచెప్పు
తలద్రిప్పుచును శిరస్తాచెప్పు వెంటనెకేలుమొగిడ్చి వకీలుచెప్పు
దేశపాండ్యాతాను తినవలెననిచెప్పు మఠపద్దిచెవిలోన మొనసిచెప్పు

ఈ పద్యంలో లంచాలు తీసుకునేవారిని బాగా విమర్శించాడు కవి ఇందులో ఉర్దూపదాలు ఎక్కువగా ఉండడం గమనార్హం

క్రీ శ 750 తర్వాతివాడైన కూచిమంచి తిమ్మకవి తన కుక్కు టేశ్వర శతకంలో దేశంలోని మార్పులపై ఈ విధంగా బాధపడ్డాడు

"వేదశాస్త్ర పురాణవిద్య లక్కరగావు పరిహాసవిద్యలు పనికివచ్చు
గద్యపద్య విచిత్రకవితలు కొరగావు గొల్లసుద్దుల కథల్
పెల్లుమీరు
దేశీయ భాషలతీరు వేమియుగావు పారసీకోక్తుల ప్రబలి కెక్కు
శైవవైష్ణవ మతాచారంబులొప్పవు పాషండ మతములు
పాళిపలరు

క్రీ శ 1700- 750 నాటి గోగులపాటి కూర్మనాథుడు సింహాద్రి నారసింహ శతకము ను రచించాడు విశాఖ మండలములో తురకలదండు బీభత్సములు చేస్తుంటే సహించలేక ఈ కవి సింహాద్రినారసింహుని ఈ శతకంలో నానావిధాల తిట్టాడు

"ఎలమితో సోమయాజుల పెద్దయూరీలు
గుడిగుడీలుగా జేసికొనెడివారు
యజ్ఞవాటికలలో నగ్నిహోత్రంబుల
ధూమపానము చేసి త్రుళ్ళువారు
యాగపాత్రలుతెచ్చి హౌసుగా వడిలుడికి
చిప్పలుగ జేసికొరువారు
స్రుక్స్రువముఖ్యదారు మయోపకరణముల్
గొని వంటపోయి నిడుకొనెడివారు
నగుచు యవనులు విప్రుల దెగడుచుండ
సకన భోక్తవు నీవిట్లు సైపదగునె
దిన దినగ గారెలైనను కనరుచేయు
వైరిహరరంభ సింహాద్రి నారసింహ

క్రీ శ 750 ప్రాంతంవాడైన భద్రాచల ప్రాంతపు భల్లా పేరవి తన భద్రగిరి శతకములో, తురకల దుండగాలను ఇలా వర్ణించాడు

"అచ్ఛిద్రకర్మల యాజ్ఞనుండగలేక
తురకల కెదురుగా నరుగలేక
చేరి ఖానులకు తాజీములీయగలేక
మును నమాజు ధ్వనుల్ వినగలేక
కాడుచేసిరికదా కల్యాణమండపాగార
వాహన గృహన గృహాంగణములెల్ల
సంస్కృతాంధ్రోక్తుం సారంయిలుకివోయె
నపసవ్యభాషల నమరె జగము
సత్రశాలాంగణల్ చలువపందిరులు
బబ్బొట ఖానుల చప్పరములయ్యె
పారిపోవగనైన పట్టెలు నాకక
విడుతురే వైష్ణవ వితతినెల్ల"

9 వ శతాబ్దపు ప్రథమభాగంలోనివాడైన అడిదము సూరకవి తన రామలింగేశ్వరశతకములో తురకలు, ప్రెంచివారు (పరాసులు) ఇంగ్లీషు వారు చేసిన దుండగాలను ఇలా వర్ణించాడు

"పచ్చిమాంసము కల్లు భక్షించి మత్తెక్కి
రాణించి తిరుగు పరాసులైన
గంజాయిగుండ హక్కాలడికి డి సీప్రుత్రాగి
మ్రాన్పడెడు తురుష్కులైన
గోవులపడమొత్తి కొసిముక్కలుమెక్కు
సమదాంధులగు కొండపవరులైన
తెరవాట్లు కొట్టి కత్తెరదొంగలై
చాలసాలించి తిరుగు చండాలురైన

ఘాతుకత్వంబుసేయు ముష్కరులు గలరె

క్రీ శ 800– 850 నాటి వాడైన గువ్వల చెన్నడనే గొల్లడు తన గువ్వల చెన్న శతకంలో ఇలా వ్రాశాడు

"గొల్లింట గోవుదింటను తల్లియు దండ్రియు వసిం దాను వకీర్తై
కీళ్ళమదమెక్కి నతనికి గుత్నైనం గానరావు గువ్వలచెన్నా "

"వెల్లుల్లిబెట్టి పొగచిన పుల్లని గోంగూర రుచిని బొగడగవశమా
మొల్లముగ నూవి వేసుక కొల్లగ భుజియింపవలయు
గువ్వలచెన్నా

ఇంకా కృష్ణ శతకము కుమార శతకము కాళహస్తీశ్వర శతకం నరసింహ శతకం వంటి ఎన్నో శతకాలున్నాయి అలాగే దండకాలూ స్తోత్రాలూ విన్నపాలు ఎన్నెన్నో ఉన్నాయి వీటన్నిటిలోనూ సూక్తులు లౌకిక పరిస్థితులు భక్తిభావము మొదలైన వెన్నో సరళమైన భాషలో కనిపిస్తాయి



# 20

## పల్లెపదాలు – జానపద గీతాలు

ముందు ప్రకరణాలలో మనం చర్చించినవన్నీ లిఖితమైనట్టివాటిని గురించి ఏవిధంగానూ లిఖితంగాకుండా కేవలం అనుశ్రుతంగా వస్తున్నట్టివి కొన్ని ఉన్నాయి అవి పల్లెపాటలు- జానపదగీతాలు- బుర్రకథలు స్త్రీలపాటలు సామెతలవంటివి ఇవన్నీకూడా శుద్ధ వ్యావహారిక భాషలో ఉన్నాయి అయితే వీటిలో చాలామటుకు ఎవరిచేత ఏ కాలంలో రచింపబడినవో లేక చెప్పబడినవో తెలుసుకోదగ్గ ఆధారాలు చాలా తక్కువ ఉన్న కొద్ది చారిత్రకాధారాలలోనూ ముఖ్యమైనవాటిని ముందుచూద్దాం

1వ శతాబ్దంవాడైన నన్నెచోడుడు తన కుమారసంభవం లో ఆ రోజుల్లో ప్రజలు ఊయలపాటలు గౌడుగీతములు పాడుకుంటుండేవారని వ్రాశాడు ( కు స 4-89 6-45

పాల్కురికి సోమనాథుడు ( క్రీ శ 170 - 220 ) రచించిన పండితారాధ్య చరిత్ర లో నన్నయకు పూర్వమే తెలుగుదేశంలో ప్రచారంలో ఉండిన తుమ్మెదపదాలు పర్వతపదాలు శంకరపదాలు నివాళిపదాలు వాలేశు పదాలు వెన్నెలపదాలువంటి వాటిని గురించి ప్రస్తావించాడు ఈతడు తన బసవపురాణం లో రోకటి పాటలు జాజరపాటలు ఉన్నట్లు వ్రాశాడు

( బసవపురాణం పుటలు 24 2 6

తెలంగాణాలో అనుశ్రుతంగా పాడబడుతున్న ఒక జాజులపాటను చూద్దాం

"జాజీరి జాజీరి జాజీరిపాపా
జాజూలాడవె గాజులపాపా
తూర్పునుండి వచ్చెరా తుప్పతలనక్కా
పడమటినుండి వచ్చెరా పర్వతాలనక్కా
ఆనక్క ఈనక్క తోడెరా బొక్క "

తెలంగాణాలోనిదే మరొకపాట-

"జోగయ్య నాకు కన్ని జొన్నగింజలిచ్చె
ఏటి యెడ్డున సేద్యంబు చేస్తే
ఈచ్చికొడితే ఇరవై పుట్లు
అర్చికొడితే అరవై పుట్లు
అన్ని కొంచబోయె అప్పయ్యదొరా
ఇసుకో ఉసుకో ఇద్దుమె వుంచే
తాలో తౌడో తిప్పెడవుంచే
మన్నో మైలో మానెంవుంచె
ఉప్పులేనిగంజి తాగితిమయ్యా
చాప్పకట్టలోలె చోలితిమయ్యా
కుక్కిమంచములో కూలితిమయ్యా
జాజీరి జాజీరి జాజీరిపాపా"

ఈ జాజరపాటల ఈనాటి స్వరూపం ఇలాఉంది మరి నన్నెచోడుడు పాల్కురికి సోమనాథుడు పేర్కొన్న వాటి ఆనాటి రూపం ఎలాగుండేదో

తర్వాత రెడ్డిరాజుల కాలంనాటి ( 14వ శ ) ఒక జానపదగీతం ఎలా ఉండిందో చూడండి

"రెడ్డొచ్చె రెడ్డొచ్చె రెడ్డొచ్చెనమ్మా
వీరభద్రారెడ్డి విచ్చేసెనమ్మా
ప్రొద్దున్నె మారెడ్డి పొరకూడిపించు

నిలువెల్ల నడివీధి నీరుజల్లించు
సందుగొందులలోన సొన్నుపోయించు
చేకట్ట పసుపుకుంక మా పూయించు
రంగవల్లులనూరు రాణింపజేయు
తోరణాపంక్తులా తులకింపజేయు
దివ్వెలను వెలిగించు దివ్యమార్గాలా
మాపల్లిపాలించు మంచిమార్గాలా
ఎండలో పండిళ్ళు వేయించుతాడూ
హొందుగా మారేళ్ళు కోయించుతాడూ
ఊరిబావులలోన ఉప్పుసున్నాలా
వెదజల్లునేదేట నిండుపున్నానా

ఈ పాట ఆనాటి రెడ్డిరాజుల పాలనలో ప్రజలు ఎంత సుఖిస్తుండే వారో తెలియజేస్తుంది

విజయనగర కాలంలోని ఒక సంఘటన తెలుపుతాను శ్రీకృష్ణ దేవరాయలు కటకంమీదికి దండయాత్రకి సంకల్పించుకున్నప్పుడు ఉపశ్రుతి విచారించుకున్నాడుట ఆనాడు తెల్లవారుఝామున ఒక చాకలి మైలబట్టలను బండపై ఉతుకుతూ అదేతాళంగా ఈ విధంగా పాడుకుంటూ ఉన్నాడట

"కొండవీడు మనదేరా - కొండపల్లి మనదేరా
కాదని వాదుకువస్తే - కటకందాకా మనదేరా"

వెంటనే రాయలవారు సైన్యాలతో కటక విజయయాత్రకు బయలుదేరి వెళ్ళారట

పై పాటలో కటకందాకా మనదేరా అనే భాగం 16వ ప్రకరణంలో తెలుగుప్రాంతం కటకంవరకు (మహానంది సరిహద్దు ఉ దేదని చెప్పిన విష యాన్ని ధృవపరుస్తోంది

ఈనాడు మనకి జానపదగీతాలు వందలకొద్దీ ఉన్నాయి అయితే ఇందులో చాలాభాగం 17వ శతాబ్దం తర్వాతవే అని చెప్పవచ్చు ఎందుకంటె

వీటిలోనిభాష ప్రాచీనకాలంలోని జాతీయాలు లేకుండా మన వ్యవహారిక భాషనే పోలి ఉంటుంది అయితే అంతకుముందు పల్లెపదాలు- జానపదగీతాలు లేవా అంటే తప్పక ఉన్నాయనే చెప్పాలి అందుకు ఉదాహరణగా పైన పేర్కొన్నవి తెలుపవచ్చు అయితే అప్పటి వాడుకభాషలో కొంతభాగం ఏవిధంగా కాలగర్భంలో కలిసిపోతూవచ్చిందో ఆదేవిధంగా ఇవికూడా అంతరించడమో లేక రూపుమార్చుకోవడమో జరుగుతూ వచ్చింది అయితే 7వ శతాబ్దం తర్వాత వ్యావహారికాంధ్రభాషకు ఒక స్థిరరూపం ఏర్పడినందువల్ల ఆ తర్వాత ఇవి స్థిరరూపంలోనే ఉండిపోగల్గాయి

ముందుగా నేడు వాడుకలో ఉన్న పల్లెపాటలు- లేక జానపదగీతాలను గురించి చర్చిద్దాం వీటికి కర్త ఎవరో తెలియదు కాని వీటిల్లో ఉన్నమృదుత్వం వల్ల మాధుర్యంవల్ల ఇవి అనుశ్రుతంగా పారంపర్యంగా ప్రజాబాహుళ్యంలో చలామణీ అవుతున్నాయి వీటితో అనేకం పరిస్థితులను అనుసరించి కట్టబడినవి కనుక వాటిల్లో ప్రాంతీయత గోచరిస్తూ ఉంటుంది ఇందులో అనేకం జిల్లా జిల్లాకి ప్రాంతం ప్రాంతానికి వాటివాటి ప్రత్యేకతను తెలియజేస్తూ ఉంటాయి

ఈ పల్లెపాటలను కిందవ్రాసిన విధంగా వర్గీకరించవచ్చు అయా పాటల మచ్చులు ఎంత సుందరంగా ఉంటాయో చూద్దాం

1 కర్షక గేయం

"వానల్లు కురవాలి వానదేముడా
    వరిచేలు పండాలి వానదేముడా
నల్లనల్ల మేఘాలు వానదేముడా
    జల్లుగా కురవాలి వానదేముడా
చేలన్ని పండాలి వానదేవుడా
    మేలంచు పొగడాలి వానదేవుడా
చెలువంత నిండాలి వానదేవుడా
    కలువంత పోవాలి వానదేవుడా
తప్పులకు పెళ్ళిళ్ళు వానదేముడా
    గొప్పగా చెయ్యాలి వానదేముడా

2 వృత్తి పాటలు (రోకటిపాట )

"అత్తలేనికోడ లుత్తమురాలు ఓలమ్మా
కోడల్లేనియత్త గుణవంతురాలూ
కోడలా కోడలా కొడుకుపెళ్ళామా ఓలమ్మా
పచ్చిపాలమీద మీగడేదమ్మా
వేడిపాలలోన వెన్న యేదమ్మా ?
అత్తా నీచేత అరశ్శెగానీ ఓలమ్మా
పచ్చిపాలమీద మీగడుంటుందా
వేడిపాలల్లోన వెన్న ఉంటుందా ?

పాట ఈ విధంగా సాగిపోతుంది

3 పండుగ పాటలు ( సంక్రాంతి దాసరిపాటలు )

ఏమయ్యాస్వామి శివశివా కైలాసవాసా
ఏమయాస్వామి సొమ్ము
లేమిలేక పోయెనయ్యా
పాములను ధరించుటెవరికోసమో శివశివా
వెర్రివాడవయ్యానీవు వెండికొండనుండలేక
వల్లకాడులను వసించు టెవరికోసమో శివా
రాచవాడవయ్యానీవు రాచపాడిలేకపోయె
గోచిపాతలను ధరించు టెవరికోసమో

4 శ్రామిక గేయాలు (రోడ్డుకూలీల పాట )

ఓ చిన్నదాన ఒగలమారిదాన
ఓ చిన్నదాన వొయ్యారిదాన
బందారు చిన్నదాన బాజాబందులదాన
బాజ బందూలమీద మోజెంతో లేదే
గుంటూరు చినదాన గులుకు మట్టెలదాన
నీ గులుకు మట్టెలపైన తలుకెంతదొరె

ఎఱ్ఱ ఎఱ్ఱనిదాన ఎత్తు పిఱ్ఱలదాన
ఎత్తు పిఱ్ఱలజూచి ఎగిరెగిరె మనసు

నల్లనల్లనిదాన నడుముసన్ననిదాన
కళ్ళకాటుకదాన సల్లంగరాయె

5 పెండ్లిపాటలు ( అప్పగింతల పాట )

సెలవిచ్చి మాయమ్మ – సెలవిచ్చినావమ్మ
చెలగి మీ అత్తింట బుద్ధిగా నుండమ్మ
యెవ్వరేమాడిన ఎదురాడకమ్మ
వీదిలో నిలుచుండి విరుల విరబోయకు

పలుమారు పడి దేకచి నవ్వబోకమ్మ
పరమాత్మతోగూడి పడతిసీవుండు

ఆకలీవుందేను అడుగబోకమ్మా
అత్తగారితోపోరు చేయబోకమ్మా
నాతోటి చేసిన మంకుపోరెల్ల
యెరుగని అత్తింట సేయబోకమ్మా ॥
ఆడదాని బ్రతుకు అరటాకువంటిది
అడకువతో అందరితో మెలగిరావమ్మ

6 పదములు (పల్నాటి ప్రాంతం)

ఓ గుత్తాల గోపిరెడ్డి
దాచేపల్లికి దహనమైతివా ॥
శేరుశేరు వెండి మురుగుల్
చేతులాకు చెట్టుకొని
కట్టనమీద వస్తావుంచే
కలకదే రనుకొంటిని కొడుకా
వయ్యారి కొడకా బంగారు కొడకా
దాచేపల్లికి దహనమైతివా

ఈపక్కను ఒకచేను ఆపక్కను ఒకచేను
నడుమలోన నాపచేను సందుననిన్ను
నలుగురుబట్టి నరికిరి కొడక వయ్యారి కొడక
ఎక్కేది ఎర్ర గఱ్ఱం కట్టేది కాయపంచ
సుక్కవంటి నీ సక్కదనము
సూడ కన్నులు లేవురకొడక
వయ్యారికొడక బంగారుకొడక
దాచేపల్లికి దహనమైతివా ॥

సమస్యలు — సామెతలు

స్త్రీ ఒకరికి చేయినిచ్చి ఒకరికి కాలునిచ్చి
ఒకరికి నడుమునిచ్చి కూకున్నానోయిరాజ

పు ఎవరికి చేయినిచ్చి ఎవరికి కాలునిచ్చి
ఎవరికి నడుమునిచ్చి కూకున్నావే పిల్ల
కూకున్నావేపిల్ల

స్త్రీ గాజులికి చేతులిచ్చి కడియాల్కి కాళ్ళనిచ్చి
వడ్డాణాన్కి నడుమునిచ్చి కూకున్నానోయి

ఈ విధంగా సాగిపోతుంది పాట

8 ఆటల పాటలు ( ఒప్పులకుప్ప )

ఒప్పులకుప్ప ఒయ్యారిభామ
సన్నబియ్యం చాయపప్పు
చిన్నమువ్వ సన్నగాజు
కొబ్బరికోరు బెల్లపచ్చు
గూట్లో రూపాయి నీ మొగుడు సిపాయి
రోట్లోతవుడు నీ మొగుడెవరు ?

9 హాస్యపు పాటలు ( అల్లునిహాస్యం )

అత్తవారింటికి కొత్తల్లుడొస్తేను
కొత్తసున్నంతెచ్చి మెత్తరమ్మ
కొత్తసున్నంతోను కోపంవస్తేను
నల్లేరు తెప్పించి నలవరమ్మ
నల్లేరుచేతను నసనపలాడితే
దూలగుండాకుతో దులపరమ్మా
దూలగుండ కుతో దు ఖమ్మువస్తేను
బజ్జపలుపులు దెచ్చి బాదరమ్మా
బజ్జపలుపులతోను బాధలు వస్తేను
కొరడాలు తెప్పించి కొట్టరమ్మా
అత్తారింటికి వస్తే సుఖమేమంటు
వచ్చినదారినే పట్టరమ్మా

0 లాలిపాటలు

రామలాలీ మేఘశ్యామలాలీ
తామరస నయన దశరథ తనయాలాలీ
అబ్జవదన ఆటలాడి అలసినావురా
బొజ్జలోని పాలరుగుగాని నిదురపోవరా
జోలలుబాడి జోకొట్టితే ఆలకించేవు
లాలించి మరియూరకుంటె సొజ్ఞచేసేవూ
ఎంతో యెత్తు మరగినావు ఏమిసేయరా
వింగగానికొండ మండి వీర రాఘవా

ఇంక నొక్కటి ఈ చిన్నపాట ఎంత అందంగానూ ఎంత అర్థవం
తంగానూ ఉంటుందో గమనించండి

"గడపలన్నింటిలోన ఏ గడపమేలు
మహాలక్ష్మి నివసించు మాగడపమేలు

అరుగులన్నిటిలోన ఏ అరుగుమేలు ?
పండితులు కూర్చుండు మా అరుగుమేలు
వీధులన్నింటిలోన ఏవీధిమేలు ?
విద్వాంసులున్నట్టి మావీధిమేలు
ఊళ్ళు అన్నిటిలోన ఏఊరుమేలు
పాడిపంటలుకల్గు మాఊరు మేలు "

ఈ విధంగా పల్లెపదాలు తేటతేలుగులో తేనెలొలికిస్తూ మనస్సుని రంజింపజేస్తుంటాయి

—o—

# 21
## స్త్రీల పాటలు

స్త్రీలపాటలు కూడా పల్లెపాటలు వలెనే జానపదుల చేత పాడబడుతూ అనుశ్రుతంగా వస్తున్నట్టివే వీటిని పల్లెపాటలలో చేర్చకపోవడానికి కారణం వీటి బాహుళ్యం ఇవన్నీ పురాణ కథలలో పాటలుగా మార్చినట్టివి వీటి పరిమాణం నాలుగునుంచి ఇరవైయయిదు పేజీల వరకూ కూడా వుంటుంది ఇందులో కొన్ని ముఖ్యమైనవి ఏవంటే శ్రీకృష్ణుని జననం శ్రీకృష్ణుని చల్దులు దక్షయజ్ఞం ధర్మరాజుజూదం లక్ష్మణదేవర మూర్ఛ లక్ష్మణదేవర నవ్వు గంగాగౌరీ సంవాదం లంకా యాగం సీత సమర్త సీతాదేవి వేవిళ్లు ఊర్మిళాదేవి నిద్ర మొదలైనవి

ఇవన్నీ గతంలో స్త్రీలు కాలక్షేపంకోసం కూడినప్పుడు పెళ్ళిళ్ళలో పేరంటాలలో పాడుకుంటూ ఉండేవారు ఆ కారణంగా ఇవన్నీ ఒకరిదగ్గర్నుంచి విని మరొకరు నేర్చుకున్నవే ఆ రోజుల్లో ఈ స్త్రీలపాటలు ఎవరికి ఎన్ని ఎక్కువవస్తే వారికి అంత గౌరవం వీటిల్లో భాషకూడా చాలా సరళంగా నేటి వ్యావహారిక పక్కిలో ఉంటుంది అందువల్ల ఇవికూడా 7వ శతాబ్ది తర్వాత పుట్టినవో లేక రూపం మార్చుకున్నవో అయుండాలి వీటిల్లో కొన్ని మచ్చుకు చూద్దాం

శ్రీకృష్ణుని జననము

" కస్తూరి రంగరంగా నాయన్న కావేటి రంగరంగా
శ్రీరంగరంగరంగా నినుబాసి యెట్లు నే మనసుందురా
కంసుని సంహరింప సద్గురుడు అవతారమెత్తినపుడు

దేవకి గర్భమునను విష్ణువు కృష్ణావతారమై జన్మించెను
ఏడురాత్రుళ్ళు ఒక్కరాత్రిగ యేకరాత్రిగ చేసెను
ఆదివారము పూటను అష్టమీ దినమందు జన్మించెను
తలతోటి జననమైతే తనకు బహుమోసంబు వచ్చుననుచు

రచన ఇలా సాగిపోతుంది

2 ధర్మరాజు జూదము

ధర్మరాజు జూదంలో ఓడిపోయినప్పుడు అతన్ని విడిచి వెళ్ళడానికి లక్ష్మి ఇలా ఏడ్చిందట

"అలికి విడచిన గడపదాటదే రాజు
నే ధర్మనందనుని ఎడబాసులేనె
దివ్వెలేనిగృహము జూడదేరాజు
వాల్చిన రోకలి దాటదేరాజు
ఇంట ముగులేక నడవదేరాజు
సీరాడలేనింట నిలువదేరాజు
కూరాడులేనింటగిడి కుడునదేరాజు
అడిమిగిలిన జలకమాడదేరాజు

ఈ విధంగా చేయకూడని పనులు చేయదగ్గపనులు లక్ష్మినోటివెంట చెప్పించాడు ఇది రచించిన కవి

ఇవిగాక ఆనంద పాటలు ( ఆనంద మానంద మాయెనే వంటివి ) తలుపుదగ్గిర పాటలు పవళింపు పాటలు మేలుకొలుపులు గంధము పూసే పాటలు నలుగు పాటలు వసంత పాటలు పెండ్లికూతురిమీద వదినలమీద పాటలు అప్పగింతల పాటలు జావళీలు మంగళహారతులు గుమ్మడు పాటలు మొదలైనవి కేవలం స్త్రీలకు సంబంధించిన కొన్ని పాటలు ఎన్నెన్నో వున్నాయ్ వాటిలోకొన్ని మచ్చుకు చూద్దాం

1 మేలుకొలుపు

"మేలుకొనవె దీనరక్షక
మేలుకొనవె సాధుపోషణ
మేలుకొనవె ద్వారకాపురి
మేదిని రమణా - కృష్ణా మేలుకొనవే ॥
కొక్కొరోయని కోడికూసెను
కొదమ తుమ్మెదలెల్ల వెడలెను
చుక్కలన్నియు తెల్లనాయెను
సొక్కకలువలును - కృష్ణా మేలుకో ॥
మక్కువతో చెలరేగి పక్షులు
మలయుచును రొదచేయదొడగెను
దిక్కులను అదిగె
వేంకటరమణా శ్రీకృష్ణ మేలుకో

పాట ఈ విధంగా సాగిపోతుంటుంది.

మంగళహారతి

రాజగోపాలునకు మంళం
రాధికాలోలునికి మంగళం
పూజిక రామునకు పుణ్యశరీరునకు
నరరాజసుతునకు మంగళం ॥ రా ॥
దోషరహితునకు బాధీమాధుర్యునికి
శేషశయనునకు మంగళం ॥ రా ॥
భూసుత రమణునకు
దశరథరూపునకు మంగళం ॥ రా ॥
మార జనకునకు
మంగళాకరునకు మందరధరునకు మంగళం ॥ రా ॥

జావళీలు ( బేహాగ్‌రాగం – చాపుతాళం )

చిన్నవయసుదానరా నే చెలిమికోరినానురా ॥ చి ॥
వన్నెకాడ నిన్నుజూచి వలచివచ్చినానురా చి ॥
కమ్మనీ కొత్తాపుతేనె లిమ్మనీ చవిచూడరా
తుమ్మెద వాసనచూదని కమ్మిజాడనుందరా ॥ చి ॥

దొండిమావి మంజరికలి దోచునేమొ నెంచరా
అందినయాసుఖమును భవమగు నెమ్మదినుంచరా ॥ చి ॥
ఈధర శింహాపురిరంగ వాధమా మనోహర
నాధ నీముఖేందుజూచి నాకందొగలారెరా ॥ చి

పవళింపుపాట

నీలావేణితో నీవు నిద్రించవయ్యా
బాలాముకుందా గోపాలశ్రీకృష్ణా నీ ॥
పగడంపు తరికోళ్ళ పట్టుపురులూ యీ
విరులపాన్పుపైన పవళించవయ్యా ॥ నీ ॥
పన్నీరు గంధము పణతిపుయ్యగను
పలుమారును రడీలు పట్టివిసరగను ॥ నీ ॥
చక్కెరచిలుకలు ఖర్జూరములను
చక్కని ఫలములు చాలా భుజించవయ్యా ॥ నీ ॥
చాలా ప్రొద్దాయె సరసమాడగను
మేలైన రతికేళి లోలలాడగను నీ ॥
కార్వాసపురవాస వేణుగోపాల
నేర్పుతో రుక్మిణిని యేలేటివేళా ॥ నీ ॥

గంధము పూసేపాట

గంధాము పుయ్యారే కలికిరో కృష్ణునికి
చందనాగంధు లానందముతోడుత ॥ గం ॥

అత్తారు గంధము అమర్చి గిన్నెలతో
సత్యభామాగంధం సరిసభాలోపూసే గం
చినదయ్యా భామ శ్రీకృష్ణా వినవయ్యా
పసిబిడ్డ భయమునొందు బాగామేల్కొనవయ్యా గం
మాణిక్యమ్మ పాట మరువకుడికమల
మరుపాకుడి మీరు మరి పాడుటి గం

వదినమీద పాట

వదినె చెడ్డది యెంతో వల్లమాలినది
వదినే చెల్లెలు మగుని వల్లాకున్నది
మిగిరిమొగము చికిరికళ్ళది వదినా
పల్లావరుసయు చాల పైకి యుప్పొంగె వ
పుల్లేడు గూనితో పొట్టాపయికొచ్చె
పొట్టాబుగ్గలవదినె సొగసుగా హెచ్చె
టక్కుటమారములు టక్కుని నేర్చె
మర్కాట చేష్టాలు మరిబాగనేర్చె వ

తలుపుదగ్గర పాటలు

అంగనమణినే మంగళగిరి నరసింగు ద
తలుపునుదీయవే మేను పొంగుమనుండెనే భామా
అంగుగ చెంచు అంగనదొరికే మాసంగతులు
నీకేమి - దాసిచెంగచనుండిమి స్వామి
నిక్కము నామది జిక్కెన నిపై మక్కువేది
శుకవాణినను పక్కజేర్చి పూబోణి
పక్కనుచేర్చే మిక్కిలి కూరిమి చక్కని
చెంచుది నాధా - నిటక్కులనవిచూచేదా

పాట ఈ విధంగా సాగిపోతుంటుంది

ఇలా ఎన్నెన్నో రకాల స్త్రీలపాటలు భావగాంభీర్యానికీ భాషామాధు ర్యానికీ మచ్చుతునకలై విలసిల్లు తున్నాయి

పల్లె ప్రజలలో బుర్రకథలు ( దేశింగురాజుకథ- మదనకామరాజుకథ వంటివి ) కలాపాలు ఎన్నెన్నో ఉన్నాయి వీటన్నిటిలోకూడా పల్లెప్రజల నిర్మలత్వము గోచరిస్తుంటుంది ఇట్లు పల్లెపదాలు- స్త్రీలపాటలు వంటివి తెలుగు భాషా వికాసానికి ఎంతో దోహదం చేశాయి

—o—

# 22
## సామెతలు

సామెతలు లని భాషా అంటూ ప్రపంచంలో ఏదీలేదు సామెతలు నిత్య సత్యాలు వాటిల్లో అధికభాగం ఉదాహరణలై యుండడంతో చెప్పదలచు కున్న విషయానికి సామెతని ఉపయోగించి చెప్పడంవల్ల బలం చేకూరి సులభ గ్రాహ్యమయి సూటిగా హృదయానికి హత్తుకునే అవకాశం ఉంటుంది

మన తెలుగు సామెతలలో స్వాభావికమైనవి వేలకొద్దీ ఉన్నాయి ఇవి గాక ఎన్నో సంస్కృత సామెతలను వాటి యథారూపంలో వాడుతుంటాము ఇతరభాషల సామెతలు కూడా ఎన్నో మన భాషలోకి వచ్చాయి అయితే ఈ సామెతలు కూడా ఎప్పుడు ఎవరిమూలంగా చెప్పబడ్డాయో తెలుసుకోడం సాధ్యంకాదు అయితే ఇవి చక్కని జాతీయ పదాలతో తొణికిసలాడు తుంటాయి కనుక భాషా పరిశోధకులకు ఎంతగానో ఉపయోగిస్తాయి కొన్ని సామెతలను పరిశీలిద్దాం

1 తన్ను మాలిన ధర్మము – మొదలు చెడ్డ బేరము
2 చెట్టులేనిచోట ఆముదపుచెట్టు మహావృక్షం
3 అడుసుత్రొక్కనేల - కాలుకడగనేల
4 పాలముంచినా నీటముంచినా నీదే భారము
5 పిట్ట కొంచెం కూత ఘనం
6 మేకుపీకిన కోతివలె
7 తన్నుగట్టత్రాళ్ళు తానే తెచ్చుకున్నట్లు

8 ఆవులిస్తే పేవులు లెక్కబెట్టుట

9 కుట్టితె తేలు - కుట్టకుండే కుమ్మరిపురుగు

0 గోటితోపోయేదానికి గొడ్డలి

విపత్తు వచ్చినప్పుడు వితాకు

12 నిండిన ఇంటిలో నిముషమైన నిలువరాదు

18 విధికి ఎదురీదబోవుట వెర్రి

4 వెన్నబారవై చి వేలునాకినవిధంగా

5 రత్నాలు పారవేసి రాళ్ళు ఏరుకున్నట్లు

16 చెఱపన చేట ఇంట ఉండరాదు

17 పారెడు బండ్లకు పాదములు సాచుకొనుట

8 పిడుగు పడినవానిని కొఱవిచూచినట్లు

19 రెంటికి చెడిన రేవడివలె

20 పాలు చక్కరవేసి పెంచిన వేపకు చేదుపోవునా

21 పిచ్చుకమీద బ్రహ్మాస్త్రము

22 పుడిసెడ నీళ్ళుచల్లితే అణిగిపోయే ధూళికి కాలమేఘం వర్షిందాలా ?

28 ఉఫ్ఫువేస్తే పడిపోయే దోమలమీదకు గరుత్మంతుడెత్తి వచ్చినట్లు

24 రేగుపండ్లకోసం ముత్యాలు వేలం వేసినట్లు

25 పోయేనాడు పూచికపుల్లైనా వెంటరాదు

26 రాచపీనుగు ఒంటరిగాపోదు

27 చచ్చినవాడి పెళ్ళికి వచ్చిందే కట్నం

28 దిక్కులేకపోతే అక్కమొగుడే దిక్కు

29 దిక్కులేనివారికి దేముడే దిక్కు

80 నారుపోసినవాడు నీరుపోయక మానడు

8 శివునాజ్ఞలేనిదే చీమైనాకుట్టదు

82 నీరుపల్లమెరుగు — నిజము దేవుడెరుగు

88 గాలిలో దీపంపెట్టి దేవుడా నీమహిమఅన్నట్లు

34 దేవునిసత్తా పూజారికెరుక

35 గొరెల గోత్రాలు గొల్లలకెరుక

36 రాముడె దేముడైతే కోతిసాయమెందుకు ?

37 చిత్తం శివునిమీద భక్తి చెప్పులమీద

38 చేసేవి శివునిపూజలు - దూరేవి దొమ్మరి గుడిసెలు

39 అందరూ శ్రీవైష్ణవులే - రొయ్యలబుట్టమాత్రం మాయమైంది

40 పిల్లికి రొయ్యల మొలతాడు

41 పిల్లిమెళ్లో గంటకట్టేదెవరు ?

42 పులికడుపున పిల్లిపుడుతుందా ?

43 తాచెడ్డకోతి వనమెల్ల చెరిచె

44 రూకలేనివాడు పోకచేయలేడు

45 రెక్కాడితేనేగాని డొక్కాడదు

46 కోటివిద్యలూ కూటికొరకే

47 మొహమాటానికిపోతే కడుపువచ్చినట్లు

48 కంచే-నుమేసినట్లు

49 అగ్గికిపోయి ఆర్నెల్లకడుపుతో వచ్చినట్లు

50 రాజు తలచుకుంటే దెబ్బలకు కొరవా ?

51 కోడలికి బుద్ధిచెప్పి అత్త గడ్డితిన్నట్లు

52 అయ్యోఅంటే ఆర్నెల్లపాపం

53 అరక్షణం భోగం - ఆర్నెల్లు రోగం

54 మింగ మెతుకులేదు మీసాలకు సంపెంగనూనె

55 కుత్తుక విషము - నాలిక బెల్లము

56 అరచేయిచూపి మోచేయివరకూ నాకించినట్లు

57 ఏనుగుపోవువీధి - సింహంమెళ్ళోగంట

58 కొండక్రిందగోల ఏమిటంటే కోమటోళ్ళ రహస్యం అన్నట్లు

59 అతిరహస్యం బట్టబయలు

60 గాలిగలయప్పుడె తూర్పారబెట్టు
6 దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి
62 తల ప్రాణం తోకకి వచ్చింది
63 మెత్తని చోటనే గుద్దలివాడి
64 కులానికి సొద్దంటే చిన్నప్పుడే వేరుపడ్డానన్నట్లు
65 అందని ద్రాక్షపళ్ళు పుల్లన
66 కోటివిద్యలు కూటికొరకే
67 ఎంతచెట్టు కంతగాలి
68 ఉరిమి ఉరిమి మంగలంమీద పడినట్లు
69 ఎద్దుపుండు కాకికి నెప్పా?
70 కాకిపిల్ల కాకికిముద్దు
71 అందరూ అందలమెక్కితే మోసేవారెవరు?
72 అంగట్లో అన్నీ ఉన్నాయి అల్లునినోట్లో శని
73 ఆడితప్పరాదు – పలికి బొంకరాదు
74 మొక్కై వంగనిది మ్రానయి వంగుతుందా
75 పులినిచూచి నక్క వాత పెట్టుకున్నట్లు
76 గ్రుడ్డికంటె మెల్ల మేలు
77 పేదవానికోపం పెదవికిచేటు
78 తానుపట్టిన కుందేటికి మూడేకాళ్ళు
79 కలిమిలేములు కావడికుండలు
80 ఇల్లార్పుతుంటే చుట్ట ముట్టించుకున్నాడట
81 మొగుడువచ్చి ముండఏడుస్తుంటే రంకుమగడువచ్చి రాళ్ళు వేశాడుట
82 చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవ
83 చిన్న నా పొట్టకు శ్రీరామరక్ష

ఈ క్రిందివి మనం వాడే సంస్కృత సామెతలు

వినాశకాలే విపరీతబుద్ధిః

2 అతిసర్వత్ర వర్జయేత్

3 అలస్యాత్ అమృతం విషం

4 శరీరమాద్యంఖలు ధర్మ సాధనం

5 స్త్రీబుద్ధిః ప్రళయాంతకః

6 యథారాజా తధాప్రజా

ఈ విధంగా ఎన్నో వేలకొద్దీ మనోహరమైన సామెతలు మన తెలుగు భాషలో ఉన్నాయి భాషాపరిశోధకులకు ఇవి ఎంతగానో ఉపయోగిస్తాయి



# 23

## తెలుగు నాటి ముద్రణ ప్రారంభం

తెలుగులో మొట్టమొదటి పుస్తకాలు అచ్చు అయింది ఆంధ్ర దేశంలో కాదు– భారతదేశంలో అంతకన్నాకాదు విదేశాలలో అంటే ఆశ్చర్యపడాలి

క్రీ శ 1746 లో కలకత్తాలోని శ్రీరామ్‌పూర్‌వద్ద డాక్టర్ మార్షమన్ డాక్టర్‌క్యారీ డాక్టర్ వార్డు అనే పాథరీలు శ్రీరామ్‌పూర్ మిషన్ అనే క్రైస్తవ మత సంస్థను స్థాపించారు వీరు తెలుగు తమిళం కన్నడ నాగరి వంటి ఏడెని మిది భాషల అక్షరాలు పోతపోయించారు బెంజమిన్ సూల్జ్ ( ఖల్జియస్ ) అనే పాదరీ 746 – 47 లలో క్రైస్తవమత విషయాలను తర్జుమాచేసి ప్రష్యాదేశంలోని మాగ్డిబర్గ మండలానికి చెందిన హాల్లీ అనే పట్టణంలో ముద్రిం చారు ఈయన సత్యమైన వేదంలో ఉండే జ్ఞాన ఉపదేశాలయొక్క సంక్షేపం మోక్షానికి కొంచ్చుపోయ్యే దోవ మొదలైన ఐదు పుస్తకాలు వ్రాశారు ఇవి శ్రీరాంపూర్ మిషన్ కళాశాల గ్రంథాలయంలో నేటికీ భద్రంగా ఉన్నాయి ఆయన వాడిన భాషలో తెలుగు "వుంద్దండ్డి" ( ఉందండి "అనుభవించ్చిం దండ్డి" ( అనుభవించిందండి ) వంటి మాటలలో ఉండి అన్నమాచార్యులనాటి తెలుగుని పోలివుండడం గమనార్హం

తర్వాత డాక్టర్ క్యారీ ప్రత్యేకంగా పండితులను రప్పించుకుని తెలుగు నేర్చుకుని తెలుగు వ్యాకరణం రచించారు బైబిల్– న్యూటెస్టుమెంటు– తెనుగులోకి అనువది చారు తెలుగులో ఉన్న అక్షరాలను కూడా కొత్తపద్ధ తిలో తయారుచేశారు ఈ అక్షరాలతో వ్యాకరణాన్ని "దేవునియొక్క సమస్తమైన వాక్యము" అనే పేరుతో న్యూటెస్టుమెంటును ముద్రించారు ఈ వ్యాకరణం 80 లో అచ్చయింది ఇదే మనదేశంలో ముద్రింపబడిన మొట్ట

మొదటి తెలుగు పుస్తకం రెండవపుస్తకం 18 2లో అచ్చయింది ఇవి రెండూ కూడా శ్రీరాంపూర్‌లోనే అచ్చయ్యాయి.

తర్వాత డాక్టర్‌క్యారీ మద్రాసు విశాఖపట్నం బళ్ళారి పట్టణాలకు మత ప్రచారకులను పంపి ముద్రణశాలలు నెలకొల్పారు తర్వాత 1817 లో సి పి బ్రౌన్ దొర తెలుగు వ్యాకరణం వ్రాసి దానికి ఉదాహరణంగా పంచ తంత్ర కథలు సరళమైన రచనంగా ఇచ్చారు అందులో ఆయనభాష మచ్చుకి ఎలా ఉండిందో చూడండి "వుపాయంచాత యేమి సాధించదగినదో అది పరాక్రమంచాత సాధించదగినదికాదు వొక చెట్టుమీద కాకి గుడ్లు పెట్టినప్పుడల్లా ఆ కిందపుట్టలోవుండే కృష్ణ సర్పం తినిపోతూవుండేది" ఇది నేటి భాషలాగానే ఉండడం గమనార్హం 50 సంవత్సరాలలో ఎంతమార్పు 1886లో రావిపాటి గురుమూర్తిశాస్త్రిగారి తెలుగు వ్యాకరణం అచ్చయింది 1890 ప్రాంతంలో గద్వాల వనపర్తిలలో తెలుగు ముద్రణాలయాలువెలిశాయి అప్పటినుంచి తెలుగులోని ముద్రణ అతి త్వరితంగా అభివృద్ధి చెందింది డాక్టర్ క్యారీకి మాత్రం ఆంధ్రులు సర్వదా కృతజ్ఞులై ఉండాలి

—o—

# 24

## తెలుగుభాషకి యూరోపియన్ల సేవ

ఆంధ్రులు ఆంగ్లేయులకి అనేక విధాలుగా కృతజ్ఞులై ఉండాలి. ఆంధ్రుల అద్భుత శిల్పకళాఖండాలను ఫెర్గూసన్ వంటివారు భద్రపరదారు. అనేక తాళపత్ర గ్రంధాలను సేకరించి జాగ్రత్తచేసింది మెకంజీ బ్రౌన్ వంటివారు. కృష్ణా గోదావరి నదులకు ఆనకట్టలుకట్టి కరువు కాటకాలతో కృశించి పోతుండే ఆంధ్రభూమిని అన్నపూర్ణగా మార్చింది కాటన్‌దొర. ఈ విధంగా వారు ఎన్నో రంగాలలో తెలుగు తల్లికి చేసిన సేవ ఇంతా అంతాకాదు.

డాక్టరు క్యారీ తెలుగులో ముద్రణని ప్రారంభించి తెలుగుభాషకి ఎంతటి మహోపకారంచేశారో గడచిన ప్రకరణంలో చర్చించుకున్నాం. ఇప్పుడు అనేక తాళపత్రగ్రంధాలను సేకరించిన మెకంజీదొర సేవలను గురించి తెలుసుకుందాం.

క్రీ శ 1807 ప్రాంతంలో కర్నల్ కాలిన్ మెకంజీ అనే ఆంగ్లేయుడు మద్రాసులో సర్వేయర్ జనరల్‌గా పనిచేస్తుండేవాడు. అయనక్రింద వెంకటరావు నారాయణరావు అనే ఇద్దరు ఉద్యోగులు బహుభాషావేత్తలు బహులిపివేత్తలు అయినట్టివారు పనిచేస్తుండేవారు. మెకంజీదొర ప్రోత్సాహంతో వీరు దక్షిణాపథమంతటా తిరిగి పెక్కు తామ్రశాసనాలు తాళపత్ర గ్రంథాలు సేకరించారు. మెకంజీ సేకరించిన ఈ తాళపత్రగ్రంథాల సంఖ్య ఎంత ఎక్కువంటే ఇవన్నీ భద్రపరచబడిన మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం ప్రపంచంలోనే పెద్దది. మెకంజీ సేవలు అంతటితో ఆగలేదు. Loca Records అనే స్థానిక చరిత్రలు వ్రాయించాడు. ఇవి 62 సంపుటాలు. ఇందులో తెలుగులోనే48 తమిళంలో 4 కన్నడంలో 2 కొన్ని సంస్కృతంలోనూ ఉన్నాయి.

ఒక్క తెలుగులోనే 48 ఉన్నాయంటే ఆ రోజుల్లో చెన్న రాజధానిలో తెలుగు భాషయొక్క ప్రాముఖ్యం ఎంతటిదో బోధపడుతుంది ఈ స్థానిక చరిత్రల ఆధారంగానే డిస్ట్రిక్టు గెజిటర్లు తయారు చేయబడ్డాయి

మెకంజీ తర్వాత సి పి బ్రౌన్ వచ్చాడు ఈతడు తెలుగుభాషని నేర్చుకొని దాని సౌందర్యానికి ముగ్ధుడై దానిని ఇటాలియన్ ఆఫ్ ది ఈస్టు అని వ్యవహరించాడు అంతేకాదు తెలుగు- ఇంగ్లీషు నిఘంటువును ఇంగ్లీషు-తెలుగు నిఘంటువులను రచించాడు వేమన పద్యాలను ఇంగ్లీషులోకి అనువదించాడు తెలుగులో కవిత్వంకూడా చెప్పగల సమర్థుడు ఒకసారి తన తీర్పును పద్యరూపంలో ఇచ్చాడట తెలుగు వ్యాకరణం వ్రాశాడు పంచతంత్ర కథలను సరళవచనంగా వ్రాశాడు మెకంజీ సేకరించిన స్థానిక చరిత్రలు నశించిపోకుండా దళసరి కాగితంమీద తిరిగి వ్రాయించాడు ఓరియంటల్ లైబ్రరీ ( మద్రాసు ) లో నున్న పుస్తకాలలో సగంపైగా ఇతడు సేకరించినవే

జె ఎ యేట్సు అనే ఆంగ్లేయుని ప్రోత్సాహంతో గిడుగు రామమూర్తి పంతులుగారు వ్యావహారిక భాషావాదాన్ని లేవదీశారు ఇది మరొక ప్రకరణంలో వివరంగా చర్చిద్దాం ఈ విధంగా యూరోపియన్లు ఆంధ్ర సరస్వతికి చేసిన సేవ నిరుపమానమైనది

—౦—

# 25

## పత్రికా శకారంభము

తెలుగుభాషలో ముద్రణ ప్రారంభము మరుగుపడిపోతున్న ఆంధ్రసాహిత్య చరిత్రలో తిరిగి మహోజ్వలమైన నూతనశకానికి ప్రస్తావన చేసింది ముద్రణ ప్రారంభమైన 19వ శతాబ్దంలోనే తెలుగులో అనేక పత్రికలు వెలువడ సాగాయి

తెలుగులో మొట్టమొదటి పత్రిక శ్రీయక్షిణి అనేది ఇది 1940 ప్రాంతంలో బళ్ళారిలో ప్రారంభించబడింది ఇది వారపత్రిక

తెలుగులో మొట్టమొదటి దినపత్రిక "వర్తమాన తరంగిణి" దీని పువ్వాడ వెంకటరావు 18•1 ప్రాంతంలో చెన్నపట్నంలో స్థాపించారు ఈ పత్రికలో రచనలు వ్యావహారికాంధ్రభాషలోనే ఉండేవి ఈ పత్రికయొక్క అనాటికాపీలు ఇప్పటికీ మద్రాసు ఓరియంటల్ లైబ్రరీలో ఉన్నాయి

ఆ తర్వాత చెప్పుకోతగ్గది–దేశాన్ని ఉర్రూతలూగించినట్టిది అయిన కృష్ణాపత్రిక మచిలీపట్నంలో స్థాపించబడింది 902లో స్థాపితమైన ఈ పత్రిక వారపత్రిక సరళమైన వ్యావహారికభాషలో ఇందులో ముట్నూరి కృష్ణారావుగారు వ్రాస్తుండిన సంపాదకీయముల వ్యాసములు ప్రజలను ఉత్సాత లూగిస్తుండేవి

ముట్నూరి కృష్ణారావుగారి శైలి చూడండి ఎంతమృదుమధురంగా ఉండేదో

నిర్మల చిత్తం

సోదరా నీవనుకుంటున్నావు నీమనస్సు ఎంతవేగంగా పనిచేస్తే నీవంత మేధావివి

అదివాలా పొరపాటు సుమీ నీమనస్సు అంత పలుచనై పోతోం దన్నమాట నీమనస్సు ఎంత చిక్కనైతే నీవంత మేధావివి అగుతావనేమాట జ్ఞాపకం ఉంచుకో

తుఫానులో వీచేగాలిలో చిక్కతనం ఉంటుందో లేక నిశ్చలంగా ఉండేవాయువు చిక్కగాఉంటుందో ప్రకృతిశాస్త్రజ్ఞుల నడిగి తెలుసుకో–లేదా బరాషె రులోచూచి కనుక్కో

నీవనుకొంటావు–తుఫానుగాలి ఝుంఝూమారుతంవలె ప్రచండంగా వీస్తుంది, వృక్షాల నామూలాగ్రంగా పెకలించివేస్తుంది మేడలను మిద్దెలను పడగొట్టుతుంది–అట్టితుఫాను గాలిలో బలం లేకపోతే కదలకుండా ఉండే గాలిలోనా బలం ఉండేది ఇదికాదు నీసంశయం?

సంచారంచేసే గాలిలోని బలం ఎక్కడిది? నిలకడగా ఉన్నప్పుడు తనలో దిట్టపరచుకొన్న బలంకదూ

అల్లాగే నీమనస్సూను మనస్సు సహజంగా అప్రయత్నంగానే కదులుతూ ఉంటుంది ఇంద్రియాల వెంబడి పరుగులుతీస్తూ ఉంటుంది కోరికల మధ్య ఉరకలెత్తుతుంది ఈ పరుగులు ఈ ఉరుకులు నీమనోబలాన్ని వ్యయ పరుస్తున్నాయన్నమాట

మనస్సులోని చిత్త వృత్తులు సుడిగుండాలు తిరగకుండా చేసుకో గల్గావా మనస్సును నిశ్చలంగా ఉంచుకున్నావా నీబుద్ధి తేజోవంతమై నీ పరిశ్రమ లేకుండానే సద్యస్ఫురణవల్ల లోకరహస్యమంతా గోచరిస్తుంది నీ మనస్సు నెప్పుడు మీమాంసలలోనూ తర్కవితర్కాలలోనూ భిన్నభిన్న మతాలలోనూపడవేసి రాపాడావా నీమనస్సు అంతా చికాకుపడి నిన్ను నిరంతరం డోలాయమాన మనుస్కునిగజేస్తుంది నీ ఆలోచనలే సత్యాన్ని మరుగుచేస్తాయి లోకమంతా నీకు అడ్డదిడ్డంగా కనబడుతుంది

సోదరా నీమనస్సునట్లా చీకాకుపెట్టుకోక నీ ఆలోచనలను తరిమి వేయి ద్వారాలను బంధించుంచు నీ మనోసరోవరం నిస్తరంగమై నిర్మలంకానీ

అప్పుడుచూడు నీమనస్సు ఎంత ప్రకాశమానమవుతుందో లోకాంలో నుండి వెలుగులు ప్రసరిస్తాయి సంశయాలు విడిపోతాయి నీకు సత్యోపలబ్ధి సిద్ధిస్తుంది

సూర్యబింబాన్ని నీవెందుకు చూడలేకుండాఉన్నావు సూర్యకిరణాల వల్ల అవి నీకంటిచూపును అవరోధం కల్పిస్తున్నాయి ఆ సూర్యకిరణాలను అడ్డంతీసివేసుకున్నావా సూర్యబింబం అమృతకరునివలె నీకు గోచరమగు తుంది

నీ చిత్తవృత్తులు కూడా సూర్య కిరణాలవలె నీకు సత్యబింబాన్ని గోచరింపకుండా చేస్తున్నాయి వానిని నిలిపివేశావా నీవే వెలుగై పోతావు నీ వెలుగు జగత్ప్రకాశము స్వయం ప్రకాశమూను

కృష్ణా పత్రిక జాతీయోద్యమములో ప్రముఖ పాత్రవహించి ప్రజలలో రాజకీయ చైతన్యం కలగజేసింది

1908 లో కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు బొంబాయినుంచి ఆంధ్ర పత్రికను వారపత్రికగా స్థాపించారు ఇది అచిరకాలంలోనే బాగా పేరు పొందడంలో దానిని 914 లో దిన పత్రికగా మద్రాసునుంచి వెలువరించ సాగారు ఆంధ్రుల అభ్యుదయానికి ఈ పత్రికకూడా ఎంతో కృషిచేసింది

వ్యావహారిక భాషావాదాన్ని లేవదీసిన శ్రీ గిడుగు రామమూర్తి పంతులు గారు 1919 లో రాజమండ్రి నుంచి తెలుగు అనే మాసపత్రికను స్థాపించారు అది నడచినది ఒక సంవత్సరమే యైనా వ్యావహారిక భాషావాదానికి హరిజనాభ్యుదయానికి అది ఎనలేని కృషి చేసింది

1924లో కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు గారే భారతి మాస పత్రికను మద్రాసు నుంచి ప్రారంభించారు సాహిత్యానికి చరిత్రకి పరిశోధనకి ఈ పత్రిక చేసిన సేవ ఇంతా అంతాకాదు

1928 అక్టోబరులోనే మచిలీపట్నం నుంచి కౌతా శ్రీరామశాస్త్రి, యన్ వి యల్ నరసింహారావు గార్ల ఆధ్వర్యంలో శారద అనే మాసపత్రిక స్థాపించబడినది ఇది కూడా సాహిత్య చరిత పరిశోధనలో అద్భుతమైన కృషి చేసింది కాని తర్వాత తర్వాత "భారతి" పోటీ తట్టుకో లేక నిలచి పోయింది

స్వదేశీ యోద్యమ ప్రారంభదశలో రాజమంత్రి నుంచి చిలుకూరి వీరభద్రరావు గారు నడపిన "ఆంధ్రకేసరి" చింతమర్తి లక్ష్మీనరసింహంగారి "దేశమాత" రాజకీయ సాహిత్య పరంగానూ కందుకూరి వీరేశలింగం గారి "వివేకవర్ధిని" సంఘ సంస్కార పరంగానూ ఎనలేని సేవ చేశాయి పైన ఉదహరించిన వన్నీ తెలుగు పత్రికా ప్రపంచంలో చరిత్రని సృష్టించినట్టివి గత శతాబ్దం నుంచి ఈ శతాబ్దం పూర్వభాగం వరకు వివిధ పట్టణాలనుండి వెలువడిన వివిధ పత్రికల జాబితా క్రింద ఇవ్వబడింది ఈ జాబితా సంపూర్ణం కాదు తెలిసినంత వరకు జ్ఞాపకం ఉన్నంతవరకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాను

చెన్నపురి దినవర్తమాని ఆంధ్రభాషా సంజీవని తత్వబోధిని ఆంధ్ర ప్రకాశిక శశిరేఖ త్రిలింగ సూర్యాలోకము సుజనరంజని ఆంధ్ర పత్రిక ఆంధ్ర వారపత్రిక భారతి ఆంధ్రప్రభ ఆంధ్ర వారప్రభ సాహిత్య పరిషత్ పత్రిక చిత్రగుప్త ఢంకా రూపవాణి ప్రజాబంధు యువ ఆంధ్రవాణి సంచారి తెలుగు సినిమా రూపవాణి ఆంధ్రజ్యోతి నళిని ఇత్యాది

నెల్లూరు భవాని కాగడా దేశబంధు ఇత్యాది

బళ్ళారి విజ్ఞానవర్ధిని సన్మార్గ బోధిని శ్రీయక్షిణి ఇత్యాది

గుంటూరు దేశాభిమాని దినపత్రిక జ్వాల ఇత్యాది

తెనాలి ధర్మ ప్రకాశిక జ్యోతి రేరాణి అభిసారిక

విజయవాడ స్వరాజ్య కృష్ణాపృత్రాంతిని విజయవాణి

ఏలూరు దేశోపకారి జ్ఞానోదయ మంజువాణి ఇండస్ట్రి దేవ దత్తము ముముక్షువు

పెనుగొండ కృషి

మచిలీపట్నం (బందరు) స్వధర్మ ప్రకాశిని శారద జ్ఞానోదయ బుధవిధేయ పురుషార్థ ప్రదాయిని భైరవి కష్టా పత్రిక వంటివి

రాజమండ్రి వివేకవర్ధని సునీతి కాంగ్రెస్ తెలుగు ఆకాశవాణి గోదావరి విద్యాప్రబోధిని ఆంధ్రకేసరి దేశమాత గోదావరి ఇత్యాది

విశాఖపట్నము సాహిత్య పత్రిక

విజయనగరము భారతమాత

శ్రీకాకుళము వివేకవల్లి మురళి

కాకినాడ సుధీరంజని రాజయోగి వాణిజ్య అనసూయ సరస్వతి

అనకాపల్లి సుశీల

ఎలమంచిలి తారక సందేశము పరోపకారి

గుడివాడ బుద్ధిప్రదాయిని

బరంపురం ఆంధ్రవాణి

హైద్రాబాద్ మీజాన్ గోల్కొండ పత్రిక

ఇంకా సామ్రాజ్య పదాయిని బాలసరస్వతి రాజహంస చంద్రిక వైఖానస పత్రిక హారతి సౌందర్యవల్లి బాలభారతి కృషీవల బాల బాల బంధు వంటి వివివిధ ప్రదేశాలలో గతంలో వెలువడ్డాయి

ఈనాడు ఆంధ్రజ్యోతి (వారపత్రిక దిన) విశాలాంధ్ర ప్రకతి జ్యోతి జయశ్రీ చందమామ బాలమిత్ర విజయచిత్ర చుక్కాని పొలికేక సినిమా సినిమారంగం సినీజనత ఆంధ్ర జనత ఆంధ్రభూమి స్వాతి విపుల చతుర ప్రభవ విజయ నీలిమ అనామిక ఆనందజ్యోతి హాస్యప్రభ అన్వేషణ అపరాధపరిశోధన విశ్వరచన జనసుధ మోహనజ్యోతి విశాఖ

ఇంకా ఎన్నెన్నో దిన వార మాస పత్రికలు ఎనెన్నో ఊళ్ళనుంచి ఎన్నో రకాలుగా వెలువడుతూ యథాశక్తి సాహిత్యసేవ చేస్తున్నాయి

ఈనాడు గ్రూప్ వారు విదేశాలలోని ఆంధ్రులకోసం "ఈనాడు తెలుగునాడు" అనే రమ్యమైన పక్ష పత్రికను కొద్ది నెలల పాటు నడిపారు అలాగే అమెరికాలోని ఆంధ్రులు "తెలుగు భాషా పత్రిక" అనే వైజ్ఞానిక త్రైమాస పత్రికను కొద్ది సంవత్సరాలు నడిపారు ఈనాడు పత్రికల్లో ఉపయోగించబడుతున్న భాష చక్కని వ్యవహారిక భాష ఈ శతాబ్దం ప్రారంభంలో గ్రాంధిక శైలి నుంచి వ్యవహారిక శైలి వైపు మళ్ళిన తెలుగు భాషా రచన ఎంతో వికాసం చెంది తన సమకాలీన భాషలతో పాటు త్వరితగతిని అభివృద్ధి చెందుతోంది

—o—

# 26

## గిడుగు రామమూర్తి పంతులు

ఈశతాబ్దంలో మన వ్యావహారిక తెలుగుభాష ఎంతగానో వికాసంచెంది అందు లోని కథా రచనకు అంతర్జాతీయ గుర్తింపుకూడా వచ్చిందంటే (పాలగుమ్మి పద్మరాజుగారి కథానిక గాలివాన న్యూయార్క్ హైమ్సు నడిపిన పోటీ అంతర్జాతీయంగా తృతీయ బహుమతిపొందింది అలాగే ఈ గ్రంథ రచయిత వ్రాసిన The God Fo saken అనే ఆంగ్ల కథానిక (తెలుగులో ఈ రచయిత వ్రాసిన "దైవోపహతులు" అన్న కథానిక మూలం) సియోల్ కొరియా) లోని ఆసియన్ లాంగ్వేజస్ ట్రాన్స్‌లేషన్ బీరో వారు 22 ఆశియా దేశాలనుంచి ఎంపికచేసి "ఆసియన్ లిటరేచర్" అన్న పేరిట ముద్రించిన గ్రంథంలో మరొక నాలుగు భారతీయ కథానికలతో గుజరాతీ కన్నడ మల యాళం హిందీ) పాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించబడింది ) ఆపుణ్యంలో ఎక్కువ భాగం స్వర్గీయ గిడుగు వెంకటరామమూర్తి పంతులు గారికి చెందుతుంది

ఈశతాబ్దం ప్రథమదశాబ్దంలో గిడుగురామమూర్తిగారు పర్లాకిమిడిలో (ప్రస్తుతం ఒరిస్సాలో ఉంది) కాలేజీ అధ్యాపకులుగా ఉంటూండేవారు వ్యావ హారిక భాషావాదంలోకి ఆయన తలవనితలంపుగా ప్రవేశించారు దానికి కారణ భూతమైన సంఘటన ఇది

మద్రాసు పచ్చైయప్ప కాలేజి ప్రిన్సిపాల్‌గా ఉండిన జె ఏ యేట్సు అనే ఆంగ్లేయుడు 90ంలో గంజాం విశాఖపట్నం గోదావరి జిల్లాలకు విద్యాధికారిగా నియమించబడ్డాడు అతని కార్యస్థానము విశాఖపట్నంలో ఉండేది తెలుగు జిల్లాలలో పనిచేయవలసివచ్చినందుకు గాను అతడు తెలుగు

నేర్చుకోడానికి, లాంగ్ మన్ తెలుగు వాచకము చదవడం మొదలుపెట్టాడు అంతేకాక సైకిలెక్కి కాలి దకన వీధులలో తిరగుతూ వచ్చీరాని తెలుగులో ప్రజలతో మాట్లాడుతుండేవాడు అతడు పుస్తకాలలో ఉండే కావ్యభాషను మాట్లాడుతుంటే విని ప్రజలు నవ్వుతూ వ్యావహారిక భాషలో సమాధానం చెప్తూ వుండేవారు అతనికి ఇదంతా విచిత్రంగా ఉండేది అతనికి తెలుగు నేర్పుతున్న మున్షీ మాత్రము కావ్య భాషలోనే ప్రసంగిస్తూ వీధుల్లో అతడు వింటున్న భాష గ్రామ్యమని పుస్తకాలలోని భాష సలక్షణమైనదనీ తెలియ జెప్పాడు

ఆ సంవత్సరములోనే ఒక సారి యేట్సుదొర విశాఖపట్నం కాలేజీకి వెళ్ళి అక్కడ మెట్రిక్ లేషన్ పిల్లలకు తెలుగు బోధిస్తున్న క్లాసుకువెళ్ళాడు స్కూల్ తెరచి రెండునెలలయినా పాఠ్యపుస్తకంలోని మొదటి పేజీలోని చివరి పద్యాన్నే అధ్యాపకుడు బోధించుతుండడంచూచి ఆశ్చర్యపోయి అందుకు కారణం అడిగాడు అందుకు ఆ ఉపాధ్యాయుడు తెలుగు పాఠ్యపుస్తకము లోని పాఠాలు కావ్యభాషలో సంస్కృత సమాసాలలో కఠినంగా ఉంటాయనీ వాటి పదవిభాగం ప్రతిపదార్థం అన్వయము తాత్పర్యము-వాటిల్లోని శబ్దా లంకారాలు అర్థాలంకారాలు ఇవన్నీ చెప్పడానికి ఒక్కొక్క పద్యానికి ఒక్కొక్క గంట పడుతుందని తెలియజేశాడు

"ఆరే ఇంగ్లీషులో గోల్డ్‌స్మిత్ రచించిన ట్రావెలర్ అనే పద్య కావ్యం గంటకు ముప్పయి నలభై పంక్తుల వరకు బోధిస్తాము-పరభాషలోనే అంత త్వరగా బోధించగలుగుతున్నప్పుడు మాతృభాషా బోధనం ఇంత తక్కువగా జరగడం ఆశ్చర్యంగా ఉంది అని ఆ విషయమై కాలేజీ ప్రిన్సిపాల్ అయిన పి టి శ్రీనివాస అయ్యంగారితో చర్చించాడు

అప్పుడు అయ్యంగారు "నేను తమిళుడను కనుక ఈ విషయంమీకు సరిగ్గా వివరించలేను విజయనగరంలో గురజాడ అప్పారావుగారిని పర్లాకిమిడిలో గిడుగు రామమూర్తిగారినీ కలుసుకుంటే వారుమీకు తృప్తిగా సమాధానం చెబుతారు" అని చెప్పాడు

ఆనెలలోనే యేట్సు అప్పారావుగారినీ రామమూర్తిగారినీ కలుసుకొని ఈ విషయమై చర్చించాడు కాని ఏమిచెయ్యడానికి ఎట్టినిర్ణయమూ తీసుకోలేదు

907లో విశాఖపట్నంలో ఉపాధ్యాయ పరిషత్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు యేట్సు అందులో రామమూర్తి గారు తమ వాదానికి నాందీ ప్రస్తావన చేశారు 9 8లో కూడా విశాఖపట్నంలో అట్టి సమావేశం జరిగింది అందులో రామమూర్తి గారు "భాషా చరిత్రలు తెలుగు భాషా చరిత్ర" అనే విషయం మీద ప్రసంగించి తమవాదాన్ని తొలి సారిగా బహిరంగ పరచారు

909– 0లో ప్రభుత్వ విద్యా విధానంలో పెద్ద మార్పులు తీసుకు రావాలని ప్రయత్నం చేయసాగింది ఈ సందర్భంలో 9 0 మే నెలలో యేట్సు మరోసారి ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేశారు ఆ సమావేశంలో రామమూర్తి గారు జనసామాన్యానికి అర్థంకాని కావ్య భాషలో గ్రంథాలు వ్రాయడం ఆ పాఠాలు బోధించడం ఆ భాషలో ఉపన్యసించడం ప్రయోజనం లేదని గట్టిగా ఉపన్యసించారు వీరి ఉపన్యాసం చాలా మంది గ్రాంథిక వాదులలో సంచలనం కలిగించినా దానిని ఎవరూ ఖండించడానికి సాహసించలేదు విజయనగరం మహారాజా కాలేజి ప్రిన్సిపాలుగారైన కిడాంబి రామానుజాచార్యులుగారు మాత్రం "మీరు తెలుగు భాషా మాధుర్యాన్ని చెడగొట్టదలచారా" అని అడిగారుట అందుకు రామమూర్తి గారు "ఆ మాధుర్యము కాగితము మీద ఉండగా కనబడేదో మాటలాడు నపుడు వినబడేదో ఆలోచించండి మీకే తెలుస్తుంది" అన్నారుట ఆ ప్రసంగం ఇంక కొనసాగలేదు

9 లో రామమూర్తి గారు రిటైరయ్యారు అప్పటి నుంచి గ్రాంథిక వాదుల నోరు మూయించే ఉద్దేశంతో రేయింబవళ్ళు తెలుగు సాహిత్య గ్రంథాలు వ్యాకరణాలు చదివి నోట్సు వ్రాసుకోసాగారు ఈ కృషిలో వారు గమనించిందేమిటంటే "నన్నయ కాలంలోనూ ఆ తర్వాతనూ కూడా తెలుగులో వ్యవహారిక భాషలో ఎన్నో గ్రంథాలు లిఖించబడ్డాయి దక్షిణాంధ్ర నాయక యుగంలోనూ మహారాష్ట్ర యుగంలోనూ వ్యవహారిక భాషలో ఎన్నో రచనల సృష్టి జరిగింది (ఇవన్నీ మనం గడిచిన ప్రకరణాలలో చర్చించుకున్నాం) క్రీ శ 850 వరకూ అనగా పరవస్తు చిన్నయసూరి గారు మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఆంధ్ర పండితులుగా ప్రవేశించే వరకూ దిన వార మాస పత్రికలు అన్నీ కూడా వ్యవహారిక ఆంధ్ర భాషలోనే నడపబడుతుండేవి

చిన్నయసూరి గారి "బాలవ్యాకరణం" 1859లో ప్రచురింప బడింది అల్లాగే "ప్రౌఢవ్యాకరణం" కూడా అప్పటి నుండి నిరాటంకముగా వస్తూన్న వ్యవహారికాంధ్రము చోటు లేనిదయింది అప్పటినుండి గ్రాంధికభాష స్కూళ్ళు కాలేజీలు పత్రికలు మొదలైన విద్యా విధానాలన్నీ ఆక్రమించింది ఈ వివరాలన్నీ సేకరించుకొని రామమూర్తి గారు యుద్ధానికి కత్తులు నూరసాగారు

క్రీ శ 1909 ప్రాంతంలో గురుజాడ అప్పారావుగారు తన "కన్యాశుల్కం" నాటకాన్ని సవరించి పునర్ముద్రణము గావించారు అప్పారావు గారు గిడుగువారు యేట్సుదొర శ్రీనివాస అయ్యంగారు సెట్టి లక్ష్మీనరసింహం గారు మొదలైన భాషా సంస్కర్త లందరూ ఏకమై అటుపైన విద్యాబోధ తెలుగులో రచనలు సూరిగారి కృత్రిమ కల్పనాశైలిలో కాక వ్యవహారిక ఆంధ్రములోనే జరుగవలెనని పటుపట్టారు వ్యవహారికాంధ్రానికి "Modern Te ugu" కొత్త తెలుగు అని పేరు పెట్టారు ఈ వివాదం చాలా దూరం పోయి మద్రాసు విశ్వవిద్యాలయంలో ఎత్తులు పైఎత్తుల వరకూ వెళ్ళింది చివరికి వేదం వెంకటరాయశాస్త్రి కొమర్రాజు లక్ష్మణరావు గురుజాడ అప్పారావు గార్లతో ఒక సబ్ కమిటీ ఏర్పాటయింది అయితే దురదృష్టవశాత్తు కొత్త తెలుగు స్వరూపాన్ని గ్రామ్యవాదులు స్పష్టంగా చెప్పలేక పోయారు శాస్త్రిగారు లక్ష్మణ రావుగారు ఏకమైపోయారు అప్పారావుగారు ఒంటివారై పోయారు చివరకి కొత్త తెలుగనేది ఏదో స్పష్టం కాలేదని యూనివర్సిటీ వారు గ్రామ్యవాదుల వాదం నిరాకరించారు 1914లో ఆ రోజుల్లో రామమూర్తిగారి శిష్యులైన బుర్రా శేషగిరిరావుగారు విమర్శాదర్శ ప్రకటించగా ఆ గ్రంథంపై పిఠాపుర ఆస్థాన కవి అయిన పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు ప్రతి విమర్శ ప్రకటించారు వారి విమర్శతో మనం ఏకీభవించినా ఏకీభవించకపోయినా పానుగంటివారి సహజ హాస్య ధోరణికి విమర్శనాచాతురికి ఉదహరణగా వారి ప్రతి విమర్శలోని ఈ కించిభాగం చూద్దాం "గ్రామ్య భాష వాలకము గుఱ్ఱం కాదు గాడిద కాదు దిక్కుమాలిన కంచర గాడిద వాలకము నోటిలో సిగరెట్టు నెత్తిమీద శరగోపము ఏమంటే వ్యావహారిక భాష కేవలము సంభాషణ కాదు దానికి దగ్గరగా వుంటుంది వ్రాసే విషయములను పట్టి కావ్యభాషలో పయోగములు యెక్కువగా దూరి నొకప్పుడు వ్యావహారిక భాష కావ్య భాషను పోలవచ్చును మరొక్కప్పుడు సంభాషణ భాషవలె కావచ్చును అని శేషగిరి రావుగారు

గ్రామ్య భాష యొక్క నిజమైన సాంప్రదాయము సెలవిచ్చినాక వెనుకనుండి చూసిన సాహెబు ముందునుండి చూచిన సాతాని ముదా ముత్తయిదువ కాని క్రొత్త భాష" •

9 2లో ప్రభుత్వం విద్యావిధానంలో చాలా మార్పులు తీసుకు వచ్చింది దానితోపాటు స్కూల్ ఫైనల్ పరీక్ష ద్వితీయభాగముగా నిర్ణీతమైన అనువాద ే (T ans at on Pape వ్యాసానికి కావలసిన భాష గ్రాంధిక భాష అయినా కావచ్చును వ్యావహారిక భాష అయినా కావచ్చునని నిర్ణయం చేశారు అంటే దానిని ఎన్నుకొనే సదుపాయం విద్యార్థుల కిచ్చారన్నమాట అలాగే కొత్తగా ప్రారంభించబడిన ఇంటర్మీడియట్‌కు కావలసిన వ్యాస రచన భాష ఏది ఉండాలి అనే విషయాన్ని పరిశీలించసాగారు ప్రభుత్వంవారు స్కూల్ ఫైనల్‌లోనే వ్యావహారిక భాషకు ప్రవేశం కలిగినందుకు తల్లడిల్లిన పండితులు వారిని ఆదరించేవారూ తెలుగు దేశమంతటా సంఘోభసభలు జరిపిస్తూ వచ్చారు అందుకు కావలసిన ఆర్థిక సహాయం పిఠాపురం రాజావారు సమ కూరుస్తూండేవారు ఆ పరిస్థితులలో 9 8లో రామమూర్తిగారు "మెమోరాన్డమ్ ఆన్ మోదరన్" తెలుగు నే గ్రంథం ప్రకటించి ప్రభుత్వానికీ యూనివర్సిటీకీ అందజేశారు

9 4లో ఎప్పుడైతే మద్రాసు యూనివర్సిటీవారు గ్రామ్యవాదుల వాదాన్ని అంగీకరించలేదో దేశంఅంతా ప్రబోధనం చేస్తేనేకాని వ్యావహారిక భాషావాదం నెగ్గదనే నిర్ణయానికి వచ్చారు రామమూర్తిగారు ఆ ఉద్దేశంతో వారు ధనవంతులుకాకపోయిన స్వంతఖర్చులపై పర్లాకిమిడి బరంపురం విజయ నగరం విశాఖపట్నం కాకినాడ రాజమండ్రి మచిలీపట్నం నెల్లూరు మద్రాసు అనంతపురం వంటి పట్టణాలకుపోయి అక్కడి కా ల ప్రిన్సి పాల్సుని కలుసుకొని (ఆ రోజుల్లో ఈ నగరాలలోనే కాలేజీలుండేవి) వారి యాజమాన్యమున తమ వాదము పూర్తిగా విని పరిశీలించి అభిప్రాయము చెప్పగల పండితులు కవులు విద్యాధికులు గల సంఘము నియమింపజేసుకొని వ్యావహారికభాషా వాదాంశములను తెలియజేస్తూ అందుకుతగిన ప్రమాణములు చూపిస్తూ ప్రసంగించేవారు ఆ సంఘాలు సమర్పించిన నివేదికలు 19 9-20 లలో ఆయన నడిపిన తెలుగు పత్రికలో అచ్చువేశారు ఈ ప త్రికలోనే

వారు రచించిన ఆంధ్ర పండిత భిషక్కుల భాషాభేషజము అనే పెద్ద గ్రంథాన్ని ప్రచురించారు

రామమూర్తిగారు వెళ్ళినచోటల్లా ఉపన్యాసాలు ఇస్తుండేవారు కొన్ని కొన్ని చోట్ల గ్రాంధికవాదులు కిరాయిమనుషులచేత అల్లరిచేయించి కూతలు కూయించి సభను అభాసు చేయించాలని ప్రయత్నిస్తుండేవారు ఉదా రాజమండ్రి సభ- 9 6 కాని పంతులుగారు వారికివున్న చెవుడు మూలంగా కొంత గుండెధైర్యం మూలంగా అంతా అల్లరివాటిని లెక్కచేయకుండా ఎదుర్కొని సభను సాగిస్తుండేవారు వారు నిర్విరామంగా ఇస్తుండిన ఉపన్యాసాలు యువకులను యువకవులను బాగా ఆకర్షిస్తూ వచ్చాయి ఒకవంక తిరుపతివెంకట కవులు ఇతర శతావధానులు ఆశుకవిత్వ ప్రదర్శనలలో పద్యరచనకు సులభ మార్గము చూపి కవులను ప్రోత్సహిస్తుంటే మరొకవంక రామమూర్తిగారు బాలకవు మార్గము ఇంకా సుగమమయే త్రోవచూపి నవరచనలను ప్రోత్సహించారు వ్యావహారికభాషలో వ్రాయమని ఉద్బోధించారు రామమూర్తి పంతులుగారు వ్రాసిన ఈ కింది నాలుగు గ్రంథాలను కొంచెం పరిశీలిద్దాం

వ్యాసావళి భాషాతత్త్వము భాషాశాస్త్రము వ్యక్తీకరించి ప్రవాహరూపమున నిత్యమూ మారుతూ ఉండే జీవద్భాషలో పదస్వరూపము పదముల అర్థము పదప్రయోగవిధానమూ అన్నిటిలోనూ కాలక్రమాన మార్పులు సంభవిస్తూ ఉండడము సహజమని ఆయాకాలముల కవులూ రచయితలూ తమకాలానఉన్న ప్రయోగవర్తనను ఆదరించడం అన్నిభాషలలోనూ కానవచ్చే సాంప్రదాయమని మన పండితులు గ్రామ్యములని నిరసించే కొన్ని రూపములు భాషాశాస్త్రరీత్యా తమిళ మలయాళ కన్నడ భాషలలోని తుల్యప్రయోగములదృష్ట్యా ప్రయోగార్హములేనని నిరూపించడం ఇందులోని సారాంశము

2 గద్యచింతామణి ఇందులో గడచిన మూడు నాలుగు శతాబ్దాలలోనూ తెలుగు వచన గ్రంథాలు ఎట్టిశైలిలో ఉన్నవో నిరూపించడానికి ఆయా గ్రంథాలలోని కొన్నిభాగాలను ఉదాహరించడం జరిగింది వ్యాకరణము వివిధ శాస్త్ర గ్రంథములు చరిత్ర కథలు వేదాంతము వార్తాపత్రికలు మొదలైన అన్నివిధములైన రచనలలోనూ మనపూర్వులు వ్యావహారికభాషే ప్రయో

గించినట్లు ఇందులో ప్రత్యక్షసాక్ష్యం చూపబడింది చిన్నయసూరి నీతిచంద్రిక పార్య గ్రంథమయ్యేవరకూ బడి పుస్తకాలన్ని ప్రభుత్వంచే ఆమోదంపొంది నట్టివి వ్యావహారికభాషలుగా ఉండేవని సోదాహరణంగా నిరూపించబడింది ఈ గ్రంథంలో

3 ఆంధ్ర పండిత భిషక్కుల భాషాభేషజము గ్రామ్యభాషను నిరసించే మహామహోపాధ్యులు ఒకరు వ్రాసిన గ్రంథములో మరొకరు వేనవేలు తప్పులు చూపించి బహుమోటుగా దూషించుకోవడంవల్ల గ్రాంధికభాష మహాకవులకూ మహాపండితులకుకూడా సరిగా అర్థంకాలేదనే విషయం సుస్పష్టం అటువంటి సందర్భంలో విద్యార్థులనూ బాలకవులనూ గ్రాంధికము నేర్చుకోవలెనని అందులోనే వ్రాయవలెనని నిర్బంధించడం అసంగతమని ఇందులో నిరూపించబడింది

4 బాలకవి శరణ్యము ఇందులో పూర్వకవుల ప్రయోగములు వందలకొద్దీ ఉదాహరణలూ పేర్కొని అవి గ్రామ్యములు కావని ప్రయోగార్హములేనని వ్యాకరణములో వాటికి గతి కల్పించకపోతే అది వైయ్యాకరణులదే తప్పని బాల కవులు కవిసాంప్రదాయానుసారముగా వాటిని యదేచ్ఛగా వాడవచ్చునని ఉద్బోధించబడింది

రామమూర్తి పంతులు గారి వాదాన్ని మొదటగా ఒప్పుకున్న వారిలో ప్రముఖులు విజయనగరాస్థానములోనూ కళాశాలలోనూ పనిచేసిన కవి పుంగవులు యనమండ్ర నారాయణమూర్తి గారు తర్వాత పర్లాకిమిడిలో నున్నట్టి వాసా సూర్యనారాయణ శాస్త్రి బంకపల్లి మల్లయ్య శాస్త్రి పారనంది జగన్నాధస్వామి కాటమూరి వైకుంటరావు యల్లాపంతుల జగన్నాధం వంటి ప్రముఖులు ఉన్నారు ఆ తర్వాత విజయనగర వాస్తవ్యులు తాత సుబ్బరాయ శాస్త్రి వరుఖుల చిన సీతారామ శాస్త్రి బుర్రా శేషగిరి రావు బాలకవి భోగరాజు నారాయణ మూర్తి వంటి వారలు రామమూర్తిగారు అప్పారావు గారు వీరుభయుల ప్రభావం వల్ల వ్యావహారిక భాషా వాదాన్ని అంగీకరించారు

విశాఖపట్నం కళాశాల అధ్యాపకులు శెట్టి లక్ష్మీనరసింహంగారు వ్యావహారిక భాషలో వచన రచన చేసిన ప్రథములలో ఒకరు మ దాసులో

ఉన్నట్టి వేటూరి ప్రభాకరశాస్త్రి గారు స్వయంగా భాషా పరిశోధకులవుటవల్ల వారికి ప్రాచీన రచనలలో గల వ్యావహారిక భాషా ప్రయోగం తెలియడం వల్ల ఆది నుంచీ కూడా రామమూర్తి గారి వాదానికి పూర్తి సహకారం ఇస్తూ వచ్చారు అక్కిరాజు ఉమాకాంతం గారు గురజాడ వారి ప్రభావం వల్ల ఈ వాదానికి సుముఖులయ్యారు సర్ ఏల్చూరి దొర ఇచ్చిన ప్రోత్సాహ సహకారాల సంగతి తెలిసినదే

9 6లో కొవ్వూరలో జరిగిన పండిత సభలో రామమూర్తి గారి వాదానికి ఆమోదముద్ర లభించడంతో వారి నిర్విరామ కృషికి ఫలితం దక్కినట్లయింది ఆ సభలో భాషా శోధకులు పోలవరం జమీందారు గారైన కొచ్చర్ల కోట వేంకట కృష్ణారావు గారూ తిరుపతి వెంకటకవులు వారి వాదాన్ని పూనికను శ్లాఘించారు సభవారు రామ్మూర్తి గారి వాదాన్ని ఆమోదిస్తూ తీర్మానము ఆమోదించారు తర్వాత ఆ మహాసభలో తిరుపతి వేంకట కవులు తమ భావాన్ని ఈ విధంగా ప్రకటించారు

"కాలము బట్టి దేశమునుగాంచి ప్రభుత్వమునెంచి దేశ
భాషా లలితాంగి మాటుటది సత్కవి సమ్మతవకాట నన్యదే
శ్యాలును నాంధ్రభాష గలపీటను నౌచితి బట్టి మేమున్
శిష్యాలను వాదుమంటిమని పండిత వేగతి నొప్పుకొందురో"

కవికి లోకమే ప్రమాణమనీ తమ అంత కరణ ప్రవృత్తే తమ కత్యంత ప్రమాణమనీ తెలుగులో వ్యాకరణాలు కోశాలు పరస్పర విరుద్ధములై కనబడుతున్నందున కవుల ప్రయోగాలే రామమూర్తి పంతులు గారు చెప్పినట్లు పరమ ప్రమాణములనీ వారు పేర్కొన్నారు

9 9వ సంవత్సరానికి రామమూర్తి గారి ఉద్యమ చరిత్రలో ఒక వశేష్యకత ఉంది ఆయేడు అంతకుముందు గ్రాంధికవాదిగా నున్న కందుకూరి వీరేశలింగం గారిని వ్యావహారిక భాషా వాదానికి సుముఖులుగా చేయడమే కాకుండా దానికి నాయకత్వం వహించే వారినిగా కూడా చేయగలిగారు వీరేశలింగం పంతులు గారు రామమూర్తి గారి కోరిక ననుసరించి తమ ఆనందోద్యానములో ఒక పండిత సభను సమావేశపరచి అందులో "వర్తమానాంధ్ర భాషా

ప్రవర్తక సమాజము" అనే పేరిట ఒక నూతన సంస్థకు అంకురార్పణ చేశారు ఆనాటి సభ వీరేశలింగం గారిని అధ్యక్షులుగానూ రామమూర్తి పంతులు గారినీ జయంతి గంగన్న గారినీ కార్యదర్శులు గానూ ఎన్నుకుంది ఆ సమాజ స్థాపన రామమూర్తి గారి ఉద్యమానికి కొండంత బలం చేకూర్చింది ఆ సభలోనే రామ మూర్తి గారి ఉద్యమానికి బలీయమైన ప్రత్యర్థిగా నుండిన మందపాక పార్వ తేశ్వరశాస్త్రి గారిని రామమూర్తి గారి పక్షానికి త్రిప్పుకొనడం జరిగింది అదే సంవత్సరంలో ( 9 9 "వర్తమానాంధ్రభాషా ప్రవర్తక సమాజము" తరఫున "తెలుగు" అనే మాస పత్రికను స్థాపించారు ఈ విషయం ముందే ప్రస్తావిం చడం జరిగింది

ఆయేడే సాహితీ సమితి ప్రారంభించ బడింది అందులో శ్రీ శివ శంకరశాస్త్రి శ్రీనోరి నరసింహ శాస్త్రి వంటి ప్రముఖ రచయితలు సభ్యులుగా ఉండేవారు సమితి తరఫున సాహితి అనే పత్రికను వెలువరించసాగారు అందులో వ్యాసాలు కథలు అన్నీ చక్కని వ్యావహారిక భాషలో ఉండేవి కొత్త కవిత్వము కొంగొత్త వచన రచనా రీతులతో అత్యంతాకర్షనీయంగా ఉండేది ఈ పత్రిక బసవరాజు అప్పారావు గారి ప్రప్రథమ గేయాలు ఇందు లోనే ప్రచురిత మయ్యాయి

రామమూర్తిగారి వాదానికి స్థిరరూపం ఏర్పడడంతో గుంటూరు నుంచి గుంటూరు పత్రిక రాజమండ్రి నుంచి స్వతంత్ర మచిలీపట్నంనుండి శారద మద్రాస్‌నుంచి భారతి వంటి సాహిత్య పత్రికలు ఆవిర్భవించి సాహితి పంథాలోనే నడుస్తూ వ్యావహారిక భాషకి ఎనలేని సేవచేశాయి

ఆ తర్వాత మొక్కపాటి నరసింహశాస్త్రిగారి బారిష్టరు పార్వతీశం ఉన్నవ లక్ష్మి నారాయణగారి మాలపల్లి వంటి నవలలు వ్యావహారికభాషలో వచ్చి నవలా రచనలో కొత్త దారులు చూపించాయి

1924లో అక్టోబరు 9 నుంచి 8 వరకు పశ్చిమగోదావరి జిల్లా తణుకులో ఆంధ్ర సాహిత్య పరిషత్తు 8వ వార్షికోత్సవం జరిగింది సమావేశానికి అధ్యక్షులు అచంట వేంకట సాంఖ్యాయన శర్మగారు ఆ సభలో చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు తల్లాప్రగడ సూర్యనారాయణ

రావుగారు శ్రీవురాన సూర్యప్రసాదరావుగారు కురుగంటి సీతారామయ్యగారు చింతా దీక్షితులుగారు కొదాలి ఆంజనేయులుగారు గిడుగు సీతాపతిగారు వంటి పలువురు ప్రసిద్ధ కవులు పండితులు వచ్చారు ఆ సభలో రెండవరోజున రామమూర్తి పంతులుగారు ఒక్కటిగిని ఆరుగంటలసేపు ఉపన్యాసం ఇచ్చారు వారి సమగ్రమైన ఉపన్యాసంలోగల ఉదారాశయము సంస్కరణాభిలాష సాహిత్య పురోగమనాకాంక్ష దేశభాషాభ్యుదయ వాంఛ ఎల్లవారినీ ముగ్ధుల్ని చేశాయి ప్రతిపక్షులు వారివాదబలిమికి ఎదురాడలేకపోయారు సభలో ఆయన ప్రవేశపెట్టిన తీర్మానము "గ్రామ్యముకాని వ్యావహారికాంధ్ర భాషలో పూర్వ సాంప్రదాయాన్ని అనుసరించి గ్రంథములు రచించవచ్చును" అనేదాన్ని హర్షధ్వానాల మధ్య ఆమోదించారు సభ్యులు అటువంటి శుభసమయంలో గురజాడ అప్పారావుగారు లేనందున చాలాబాధపడ్డారు రామమూర్తిగారు

తణుకు సభనుంచి తిరిగిరాగానే గ్రామ్యభాషను దీర్చి చెండాడడానికి వజ్రాయుధము అనే పత్రికను చేపట్టారు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు కాని రామమూర్తిగారి వాదబలంముందు "వజ్రాయుధం" వంగిపోయింది పైగా ఈ ప్రతిఘటనమూలంగా రామమూర్తిగారి వాదానికి మరింత పుష్టి చేకూరింది

రామమూర్తి గారి ఉద్యమ విజయంలో వెల్లివిరిసిన ఉత్సాహంతో 926లో గుంటూరు నుండి సభ అనే త్రైమాసిక సాహిత్య పత్రిక 938లో రాజమండ్రి నుంచి ప్రతిభ అనే మాసపత్రిక వెలువడి వ్యావహారిక భాషా వ్యాప్తికి ఎంతో కృషి చేశాయి

1926లో మల్లాది సూర్యనారాయణ శాస్త్రి గారు "ఆంధ్రభాషాను శాసనము" అనే కొత్త వ్యాకరణం వ్రాశారు అందులో రామమూర్తి గారి ప్రభావం బాగా కనిపిస్తుంది దాని రచన ముఖ్యముగా అన్వయి ప్రకరణము ప్రయోగ విశేష ప్రకరణాలు రామమూర్తి పంతులు గారు సేకరించిన కవి ప్రయోగాలున్నూ వారి సిద్ధాంతాలున్నూ విస్తారంగా ఉపయోగించాయి

రామమూర్తి గారు నవర భాషా వికాసానికి చేసిన సేవలను గుర్తించి బ్రిటిష్ ప్రభుత్వం వారు 9 1లో వారికి రావుసాహెబ్ బిరుదునిచ్చి సత్కరించింది వారి వ్యావహారిక భాషోద్యమానికి కృతజ్ఞతగా "అభినవాంధ్ర

శాసనులు అని కీర్తిస్తుండేవారు వారి ప్రత్యర్థులు మాత్రం వ్యంగ్యంగా "శబరవాగనుశాసనుడు" అని పేర్కొంటుండేవారు

1933వ సం లో రాజమండ్రిలో రామమూర్తిగారి డెబ్బదియవ జన్మదినోత్సవం ఎందరో పండితుల సమక్షంలో మహావైభవంగా జరిగింది ఆనాడు వేదికమీద అప్పటివరకూ ప్రచురితమైన నవ్యసాహిత్య గ్రంథాలను అందంగా పేర్చారు ఆసభలో వారికొక స్మారక గ్రంథాన్ని ( Commemo-ra on Volume బహూకరించా. అందులో రామమూర్తిగారు రచించిన నాలుగు గ్రంథాల అచ్చుప్రతులు (అవి ఆరోజునే విడుదల చేయబడ్డాయి) పంతులు గారి కృషిపై వివిధ రచయితలు వ్రాసిన 83 తెలుగు వ్యాసాలూ 8 ఇంగ్లీషు వ్యాసాలు సమీకరించబడ్డాయి వీటన్నిటినీ ఒక రజత పేటికలో ఉంచి బహూకరించారు

ఆనాడు రామమూర్తిగారు ఉత్తేజంతో అన్నారు "ఇదే నగరంలో ఇరవై యేళ్ళ క్రితం నా వాదాన్ని ప్రజలకు నచ్చచెప్పడానికి వస్తే నాకు ఉపన్యసించే అవకాశం కాని అందుకావలసిన స్థలం కాని దొరకలేదు అదే నగరంలో ఆనాడ నాకు ప్రతిపక్షులుగా ఉండి తీవ్రంగా ప్రతిఘటించిన అనేక మంది కవి పండితుల సమక్షంలో ఈనాడు నాకు సన్మానం జరుగుతోందంటే అది నా వాదానికి విజయం అందులోని వాస్తవాన్ని ఇలాన్ని ప్రజలు గుర్తించారు అని

యేట్సుదొర రామమూర్తిగారిని గురించి " don't know of any man who cou d so comb ne n h mse f the sc ent st and the a dent p opagand st " అని ప్రస్తుతించారు

వ్యావహారిక భాషా చరిత్రలో యుగకర్త అయిన గిడుగు వేంకట రామమూర్తి పంతులు గారు 22- - 940 నాడు మద్రాసులో పరమపదించారు చేపట్టిన లక్ష్యాన్ని జీవితకాలంలో సాధించుకొన్న కొద్ది మందిలో రామమూర్తి గారు అగ్రగణ్యులు

# 27

## వ్యావహారిక భాషా రచనల ప్రారంభం

ఆంధ్రభాషలో అచ్చు ఆవిర్భవించిన తర్వాత శరపరంపరగా గ్రంథాలు వెలువడజొచ్చాయి చెన్నపురిలోని ఫోర్టు సెయింట్ జార్జి విద్యాలయం ప్రధాన ఆంధ్రోపాధ్యాయుడుగా ఉన్నట్టి శ్రీ రావిపాటి గు॰ మూర్తిశాస్త్రిగారు క్రీ శ 850 కి ముందే సులభ వచనశైలిలో పంచతంత్ర కథలను రచించారు వ్యావహారిక భాషోద్యమానికి ముందే ఉత్తరాంధ్రములో భారతము లక్ష్మీపతి సోమయాజులుగారు భారతానికి వ్యావహారికాంధ్రములో వ్యాఖ్యానం వ్రాశారు

చిన్నయసూరిగారు నీతిచంద్రిక బాలవ్యాకరణం వ్రాయకముందు వ్యావహారిక రచనలు విస్తారంగానే ఉండేవి సూరిగారికాలంలో గ్రాంథికభాష అన్ని సరస్వతీస్థానాలలోనూ అధిష్ఠానపీఠం ఎక్కిందని ఇంతకన్నముందే తెలుసుకున్నాం

904లో విశాఖపట్నంలో మారెపల్లి రామచంద్రశాస్త్రిగారు శ్రీకళాభి లాషక కావ్యమాలను స్థాపించి అనేక గ్రంథాలను ప్రచురించడం మొదలుపెట్టారు తెలుగుదేశంలో స్థాపించబడిన తొలిగ్రంథమాలఇదే

106-07లో కొమర్రాజు లక్ష్మణరావుగారు గాడిచెర్ల హరి సర్వోత్తమరావుగారు రావిచెట్టు రంగారావుగారు ఈ ముగ్గురు ఉత్సాహవంతులైన యువకులు హైదాబాదులో విజ్ఞానచంద్రికా గ్రంథమాలను స్థాపించారు వీరుకొన్ని శాస్త్ర గ్రంథాలను కొన్ని జీవిత చరిత్రలను ఇతరములను అచ్చు వేశారు

అదేకాలంలో మచిలీపట్నంలో ఆంధ్రభాషాభివృద్ధినీ సంఘము స్థాపించబడింది ఈ విధంగా ఎన్నెన్నో గ్రంధమాలలు వెలసి ఎనలేని సాహిత్యసేవ చేసాయి చేస్తున్నాయి ప్రభుత్వపరంగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆంధ్ర సాహిత్య పరిషత్ తెలుగుభాషాసమితివంటి సంస్థలు మంచి కృషిని చేస్తున్నాయి

ఇంక ప్రచురించబడిన కొన్ని గ్రంథాలనుగూర్చి తెలుసుకుందాం

నాటకాలు

19వ శతాబ్దానికిముందు తెలుగులో నాటకాలలేవు ఆతర్వాత వచ్చినవికూడా గ్రాంధికభాషలో ఉండేవి చిలకమర్తి వారి గయోపాఖ్యానం పార్వతీ పరిణయం వంటి నాటకాలలో నీచపాత్రలచేత గ్రామ్యభాషని మాట్లాడింపజేశారు వేదము వెంకట్రాయశాస్త్రిగారు తమ ప్రతాపరుద్రీయములో పేరిగాడిచేత గ్రామ్యభాషలో పలికించారు

తర్వాత కందుకూరి వీరేశలింగంగారు పెద్దయ్యగారిపెళ్ళి అనే సాంఘికనాటకం ఎన్నో ప్రహసనాలు వ్యావహారిక భాషలో వ్రాశారు చిలకమర్తి వారు కూడా ఎన్నో చక్కని ప్రహసనాలను రచించారు

అన్నింటినీ మించింది శుద్ధవ్యావహారికభాషలో వ్రాయబడిన "కన్యాశుల్కం" నాటకం. దీనిని గురజాడ అప్పారావుగారు 1897లో ముందు వ్రాసి తర్వాత 1909లో దానినే సంస్కరించి తిరిగి ప్రచురించారు వ్యావహారిక భాషోద్యమంలో గిడుగురామమూర్తిగారికి సహోదురుగానున్న అప్పారావుగారు వ్యావహారికభాషలోని వింత అందాలన్నీ ఇందులో చిందించారు రచనా శైలిలోనే ఇది విప్లవం తీసుకురావడమేకాకుండా కన్యాశుల్క దురాచారాన్ని ఈ నాటకం రూపుమాపగలిగింది బహుశ ఇంతగా సాంఘిక ప్రయోజనం కలిగించిన రచన మరేదీ లేదేమో

పానుగంటి లక్ష్మీనరసింహారావు గారు కంఠాభరణం వంటి చక్కని హాస్యరసప్రధాన నాటకాన్ని రచించారు ఇది వైదిక బ్రాహ్మణుల ఇండ్లలో ఆ రోజులలో ఉన్న దురాచారాలను తెలిపేటట్టిది

హాస్యబ్రహ్మ భమిడిపాటి కామేశ్వరరావు గారు కడుపుబ్బ నవ్వించే నాటికల నెన్నింటినో రచించి హాస్యరస చరిత్రలో ఒక శకకారుడయ్యాడు ఆయన తన రచనలలో ముఖ్యంగా ఫ్రెంచి హాస్య రచయిత అయిన మోలియర్ ని అనుసరించారు

కథలు

ఇంక కథలను గురించి కొంచెం తెలుసుకోడానికి ప్రయత్నిద్దాం

తెలుగు భాషలో కథలు వ్యావహారికభాషా వాదానికి ముందూ తర్వాతను కూడా వందల సంఖ్యలో వెలువడ్డాయి

దశకుమార చరిత్రము కాదంబరి రామాయణం కథా సరిత్సాగరం హితోపదేశం రాజతరంగిణి భారతం భాగవతం వంటి సంస్కృతం మాతృకగా కలిగినటువంటి వాటినుంచి యెన్నో కథలు వివిధ రచయితలచేత తెనిగింప బడ్డాయి

అరేబియన్ నైట్సు పార్సీ వినోద కథలు చార్ దర్వేషు కథలు హాకింతాయి కథలు సింద్‌బాద్ కథలు ఢిల్లీ పాదుషా కథలు వంటి మహమ్మదీయ కథామూలంగల కథలను అనేకమంది తెలుగులో వ్రాశారు షేక్స్పియర్ కథలు గ్రీకు పురాణ కథలు ఇంకా ఎన్నో ఆంగ్ల రచయితల కథలు తెలుగులో వచ్చాయి ఇవిగాక వీరేశలింగం గారి నీతి కథా మంజరి తెనాలి రామలింగం కథలు మర్యాద రామన్న కథలు తిమ్మరుసు కథలు చిలకమర్తి వారి వినోదములు బీర్బల్ కథలు చమత్కార కథాకల్లోలిని మంగువారి వినోద కథలు బాచిగాని కథలు ఇవన్నీ హాస్యరస ప్రధానమైనవి విజయనగరము రాజుల కథలు రేచుక్క పగటి చుక్కలను దొంగల కథలు మదన కామరాజు కథ భేతాళ పంచవింశతి ద్వాత్రింశత్సాల భంజికల కథలు పడుకని పద్మావతి కథలు చిత్తూరు రాజుల కథలు బుద్ధుని జాతక కథలు భట్టి విక్రమార్క కథలు కాశీ మజిలీ కథలు వంటి జానపద కథలు ఎన్నో ఉన్నాయి ఈ శతాబ్దిలో వందలకొద్ది రచయితలు వేలకొద్ది సాంఘిక కథానికలను వ్రాస్తున్నారు

తెలుగు కథా రచయితలలో అఖిలభారత ఖ్యాతినార్జించింది రాచకొండ విశ్వనాధ శాస్త్రి కీ శే గోపీచంద్ కీ శే బుచ్చిబాబు గార్లు అంతర్జాతీయ

ఖ్యాతినార్జించింది పాలగుమ్మి పద్మరాజు గారు కొడవటిగంటి కుటుంబరావుగారు మహాకవి శ్రీ శ్రీ ఈ గ్రంధ రచయిత వంటివారు

నవలలు

వీరేశలింగం గారి రాజశేఖర చరిత్ర వ్యావహారిక తెలుగు భాషలో రచింపబడిన మొదటి నవలగా పరిగణింప బడుతోంది అంతకుముందు తెలుగులో నవలలు లేవు ఇది ఇంగ్లీషులో ఆలివర్ గోల్డ్ స్మిత్ రచించిన వికార్ ఆఫ్ వేక్ ఫీల్డుకు తెలుగు అనుసరణ ఇందులో ఆనాటి తెలుగు సాంఘిక జీవనం చక్కగా చిత్రీకరించడం వల్ల అది విశేషంగా పాఠకుల మన్ననలను పొందింది అంతేకాదు అది ఇంగ్లీషు మరికొన్ని ఇతర భాషలలోకి అనువదించ బడింది కూడా లండన్ టైమ్స్ పత్రిక దీనిని శ్లాఘించి దీనిపై పత్యేక వ్యాసం వ్రాసింది హిందు పత్రిక కూడా ఇది తెలుగు సాహిత్యంలో నూతన శకాన్ని సృష్టించింది అని ప్రశంసించింది

ఈ నవల వెలువడిన తర్వాత ఆంధ్రభీష్మ న్యాపతి సుబ్బారావు గారు చింతామణి పత్రికను స్థాపించి నవలల పోటీ పెట్టి బహుమతులను ఇవ్వడం మొదలుపెట్టారు ఈ పోటీల మూలంగా చిలకమర్తి వారి సారస్వతం వెలుగులోకి వచ్చింది చిలకమర్తి వారు హేమలత అనే రాజపుత్ర చరిత్రపై ఆధారపడి వ్రాసిన నవలను అహల్యాబాయి అనే నవలను మహారాష్ట్ర చరిత్రను ఆధారంగా చేసుకుని రచించారు ఇవి రెండూ తెలుగులో మొదటి నవలలు

తర్వాత చిలకమర్తి వారు రామచంద్ర విజయం రాజరత్నము అనే సాంఘిక నవలలను సౌందర్య తిలక అనే పౌరాణిక నవల సుధాశరశ్చంద్రమనే అనువాద నవల కూడా వ్రాశారు ఇందులో రాజరత్నం వరకట్న దురాచారం గురించి వ్రాయబడింది

బంకించంద్రుని బెంగాలీ నవల ప్రఫుల్లముఖి ని కె భాస్కరరావు గారు చక్కగా తెనిగించారు అది మొదలు శరత్‌చ్చంద్ర చటర్జీ సాహిత్యమంతా తెలుగులోకి వచ్చింది ఇది ఎంతగా వచ్చిందంటే శరత్‌బాబు తెలుగు వాడని చాలామంది అనుమాన పడేటంత వరకూ

విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి వారు తమ కార్యాలయాన్ని హైద్రాబాద్ నుండి మద్రాసుకి మార్చి రాణీసంయుక్త విమలాదేవి అనే రెండు చారిత్రాత్మక నవలలను ప్రచురించారు

ఆంధ్రభాషాభివర్ధినీ మండలి మచిలీపట్నం వారు ప్రభావతి అనే చారిత్రాత్మక నవలను ప్రచురించారు

నిడదవోలులో వెంకట పార్వతీశ కవులు ఆంధ్ర ప్రచారిణి గ్రంథ మాలను స్థాపించి తమ స్వంత నవలలు దుర్గేశనందిని నీలాంబరి వంటి అనువాద గ్రంథాలను ప్రచురించారు

రాజమండ్రి సరస్వతీ గ్రంథ మండలి వారు బరంపురంలో వేగుచుక్క గ్రంథమాల వారు ఎన్నో నవలలు ప్రచురించారు

విజ్ఞానచంద్రికా గ్రంథమండలి వారే విజయనగర సామ్రాజ్యము రాయిచూరు యుద్ధము అస్తమయము పాతాళభైరవి మదాలస తారాబాయి వంటి చారిత్రాత్మక నవలలను ప్రచురించారు

వేగుచుక్క గ్రంథమాల వారి సగుణ మహారాష్ట్ర రాజ్య వినాశనము బ్రిటిష్ రాజ్య స్థాపనమును గూర్చిన చారిత్రాత్మక నవల ఇది 752 పేజీల ఉద్గ్రంథం పేజీల సంఖ్యలో గాని కథా కల్పనా విస్తారములో గాని ఇంతటి పెద్ద నవల తెలుగులో అంతకుముందు రాలేదు

ఆంధ్ర యూనివర్సిటీ వారి పోటీలవల్ల భువనవిజయము రుద్రమ దేవి తంజావూరి పతనము నారాయణరావు వేయిపడగలు వెలువడ్డాయి అప్పటికీ ఇప్పటికీ విశ్వనాథ వారి వేయిపడగలు తెలుగులోకల్లా పెద్ద నవల అడవి బాపిరాజు గారి నారాయణరావు కూడా మిగిలిన హిమబిందు గోన గన్నా రెడ్డి తుఫానుల వలెనే పెద్ద నవల చిలకమర్తి వారే తర్వాత హాస్య ప్రధానమైన గణపతి అనే నవల హేమలత అనే చరిత్రాత్మక నవలలను రచించారు

ఎన్నో నవలలు తెలుగులోకి అనువదించ బడ్డాయి ఈ నాడు తెలుగులో నవలలు వేల సంఖ్యలో ఉన్నాయి అందులో ఉత్తమమైనవి ఎన్నో ఉన్నాయి

దేశ చరిత్రలు

తెలుగులో చరిత్ర గ్రంథములు అధిక సంఖ్యలో కాకపోయినా రచింపబడి నంత వరకు ఉత్తమ గ్రంథాలే వెలువడ్డాయి అట్టి వానిలో కొన్ని ఈ దిగువని ఇవ్వబడ్డాయి

ఆంధ్రుల చరిత్ర

జీర్ణ కర్ణాటక రాజ్య చరిత్ర

తిమ్మరుసు చరిత్ర

ఈ మూడు చిల్లరిగె వీరభద్రరావు గారి రచనలు విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి స్థాపకులలో ఒకరైన శ్రీ కొమఱ్ఱాజు లక్ష్మణరావు గారు ఈ క్రింది గ్రంథాలను ప్రచురింప జేశారు

హిందూ మహాయుగము

2 మహమ్మదీయ మహాయుగము
ఇవి రెండూ వారే వ్రాశారు

8 బ్రిటిష్ మహాయుగము

దీనిని మానికొండ సత్యనారాయణ గారు వ్రాశారు

సురవరం ప్రతాపరెడ్డి గారు "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అనే ఉద్గ్రంథాన్ని ఎంతో పరిశ్రమచేసి వ్రాశారు

మారేమండ రామారావు గారు ఆంధ్రుల చరిత్ర వంటి ఎన్నో గ్రంథాలను రచించారు

మచిలీపట్నం ఆంధ్రభాషాభివర్ధినీ వారు చీనా దేశ చంత్ర అశోక చక్రవర్తి చరిత్ర సిక్కుల చరిత్ర మహారాష్ట్రుల చరిత్ర అనే నాలుగు చరిత్ర గ్రంథాలను ప్రచురించారు ఇంకా చాణక్య స్వతంత్రము అర్థశాస్త్రము రాజ తరంగిణి శివాజీ చరిత్ర కాశ్మీరదేశ చరిత్ర ఆర్యుల నాగరికతాధి

నివేశము వేదభూమి స్వాతంత్ర దర్శనము వంటి ఎన్నో చరిత గ్రంధాలు వెలువడ్డాయి. శ్రీ కో. వెంకటాచలం గారు పురాణాలను ప్రాచీన గ్రంథాలను విశేషంగా పరిశోధించి ఎన్నో ఉత్తమ చారిత్రిక గ్రంధాలు వ్రాశారు

## జీవిత చరిత్రలు

తెలుగులో మొదటి జీవిత చరిత్ర "విక్టోరియా మహారాణి దీనిని వీరేశలింగం గారే వ్రాశారు తర్వాత భండారు అచ్చమాంబ గారు "అబలాస చ్చరిత్ర రత్నమాల" అనే పేరుతో 05 గురి స్త్రీ జీవితాలని రచించారు చిలకమర్తి వారు మహా పురుషుల జీ తాలను మూడు సంపుటాలుగా వేశారు విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి వారు అబ్రహాం లింకన్" "చంద్రగుప్త చక్రవర్తి" అని రెండు పుస్తకాలు వేశారు బందరు వారు అశోకుని జీవితము వివేకానందుని జీవితము రాజా రామమోహనరాయల చరిత్ర మొదలైనవి ప్రచురించారు చిలకమర్తి వారే "సిద్ధార్థ చరిత్ర" అనే పేరుతో బుద్ధుని జీవితం వ్రాశారు డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు గారు సి పి బ్రౌన్ జీవిత చరిత్రను రచించారు శ్రీ బ్రౌన్ కృషి గురించి శ్రీ బంగోరె గారు ఎన్నో గ్రంధాలు రచించారు ఈ విధంగా ఎన్నో గ్రంధాలు వెలువడ్డాయి తెలుగులో

## స్వీయ చరిత్రలు

తెలుగులో స్వీయ చరిత్రలకుకూడా దారితీసినవారు వీరేశలింగంగారే ఆయన స్వీయచరిత్ర నిజంగా అద్భుత గ్రంథం తర్వాత చిలకమర్తి వారు టంగుటూరి ప్రకాశంగారు అయ్యదేవర కాళేశ్వరరావుగారు జీవిత చరిత్రలు వ్రాసుకున్నారు

వీరికిముందే వల్లూరి సూర్యనారాయణరావుగారు సూరనారాయణీయం అని పేరుపెట్టి ఆత్మకథ వ్రాసుకొన్నారు వీరు లక్షరూపాయల మూలధనాన్ని బ్యాంకులో డిబెంచర్ల రూపంలో ఉంచి దానిపైవచ్చే వడ్డీని ఆంధ్రాభ్యుదయానికి కృషిచేసే గ్రంధ ప్రకటనకి ఏర్పాటు చేశారు ఆ గ్రంధాలను గ్రంధాలయాలకు ఉచితంగా ఇస్తున్నారు ఇట్టివి ఇప్పటికి 6 కి పైగా ముద్రితమయ్యాయి

వ్యావహారికభాషా రచనల ప్రారంభం

యాత్రా చరిత్రలు

తెలుగులో యాత్రా చరిత్రలు తక్కువే ఉన్నాయి బ్రౌన్‌దొర ప్రోత్సాహంతో ఏనుగుల వీరా సామయ్య అనే ఆయన "కాశీయాత్ర చరిత్ర" రచించినాడు ఈయన మద్రాసునుండి రాయలసీమ తెలంగాణాలమీదగా కాశికి పోయి ఆంధ్రమీదుగా తిరిగి మద్రాసు జేరుకున్నాడు ఈయన ప్రయాణం అంతా పల్లకీలోనే చేశాడట ఆయన తన యాత్రలో చూచిన విశేషాలు జనుల ఆచార వ్యవహారాలు చక్కగా గ్రంథస్తంచేశాడు ఇదిపరిశోధనకు బాగా పనికివచ్చే గ్రంథం

కోలా శేషాచలం కవి నీలగిరి యాత్రాచరిత్ర రచించినాడు దీనిని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రశంసించారు

అల్లూరి లక్ష్మీనరసింహంగారు "పురుషోత్తమయాత్ర అనే యాత్రా చరిత్రను రచించారు

ముష్టంగి లక్ష్మీనరసింహశర్మగారు "శ్రీశైలయాత్రా చరిత్ర" రచించారు

బొబ్బిలిరాజా వారిలో దక్షిణదేశయాత్రలకు తోడువెళ్ళిన మందపాక పార్వతీశశాస్త్రిగారి యాత్రా వివరణం మనోహరంగా ఉంటుంది ఇంకా ఇటు వంటివి కొన్ని ఉన్నాయి

వ్యాసములు–ఉపన్యాసములు

ఇంగ్లడ్‌లో స్పెక్టేటర్ పత్రికను దృష్టిలో నుంచుకొని తెలుగులో పానుగంటి లక్ష్మీనరసింహరావుగారు "సాక్షి" అనే పత్రికను స్థాపించారు అందులో ఆయన హాస్యరసంతో ఉండే మెత్తటి చెణుకులతో సంఘాన్ని ఉద్ధరించాలని ప్రయత్నం చేశారు ఈ సాక్షిలో వివిధ విషయాలమీద చక్కని వ్యాసాలు వెలువడుతుండేవి

"సాక్షికి" ప్రత్యేక సంఘం ఉంది సభాభవనం కాళ్యస్థానము సత్యపురమున తపాలాఫీసు నెదుటనేఉన్నది అందు వాణీదాసు జంఘాలశాస్త్రి బొర్రయ్యశెట్టి మొదలైన సభ్యులున్నారు

"లక్ష్మీదేవికి చేతిలో తామర (పుష్పము) ఉంది బ్రహ్మదేవుడు పుష్పాసనుడు కాబట్టి అతని పష్పు భాగానతామరగలదు మరి సాక్షి సంఘ సభ్యుడు బొఱ్ఱయ్య శెట్టికి వంటిని దా తామరే-యేనుగుతామర "

ఈవిధంగా హాస్యరసంతో సాగిపోతుంటుంది ఇందులోని రచన

ఇటువంటివి కాకపోయినా అనేక విషయాలమీద తెలుగులో ఎన్నో గ్రంథాలు వెలువడ్డాయి

తెలుగువారిలో చెరుకువాడ వెంకటనరసింహం పంతులు రఘుపతి వెంకటరత్నం నాయుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య గారిలు అద్భుతమైన వక్తలని పేరుపడ్డారు వారు ప్రజాభాషలో ఇచ్చే ఉపన్యాసాలు దేశాన్నంతటినీ ఉర్రూతలూగించి ప్రజలలో చైతన్యం పారేటట్లు చేసేవి శ్రీ చెరుకువాడవారు వ్యంగ్యరచనలు ఎన్నో చేసారు

పద్యములు-గేయములు

తెలుగు సాహిత్య చరిత్రలో కవిత్వానికి కొత్త ఒరవడి కల్పించిన వారు కట్టమంచి రామలింగారెడ్డి గారు వీరు వ్రాసిన "కవితత్త్వ విచారము" సనాతన పండితుల గుండెల్లో గుండుని దింపింది 900లో రెడ్డి గారు "ముసలమ్మ మరణం" అనే బలిదాన కథను కొత్త రీతిలో వ్రాశారు నిజానికి ఇదే భావ కవిత్వానికి అవతారిక అని చెప్పవచ్చు ఆ తర్వాత వ్యావహారికభాషా వాదం బలం పుంజుకుంటున్న రోజుల్లో బసవరాజు అప్పారావు గారు వంటి కవులు చక్కని భావగీతాలు అల్లారు నండూరి సుబ్బారావు గారి యెంకి పాటలు అందరి నోళ్ళలోనూ ఆడడం ప్రారంభించాయి దేవులపల్లి కృష్ణశాస్త్రి మల్లాది రామకృష్ణ శాస్త్రి దువ్వూరి రామిరెడ్డి అడవి బాపిరాజు విశ్వనాథ సత్యనారాయణగారలు వంటి ఎందరో మహాకవులు ఎన్నెన్నో హృద్యంగమమైన గేయాలు వ్రాశారు సాహిత్యానికి సంబంధించిన అన్ని శాఖల లోనూ ఈనాడు తెలుగు భాష పుష్టిని పుంజుకొని చదువరులకు తృప్తిని ఇయ్య గలుగుతోంది సమకాలీన సాహిత్యంలో తోటి భారతీయ భాషలకు అంతర్జాతీయ భాషలకు సమంగా నిలబడుతోంది

—o—

# 28

## నేటి పరిస్థితి


మనం ఇంగ్లీషు డిక్షనరీ దేన్నైనా ఒక ముద్రణ పుస్తకాన్ని చూసి ఆవెంటనే దాని తర్వాత ముద్రణ పుస్తకాన్ని చూస్తే అందులో కొన్ని వందల పేజీలు ఎక్కువుంటాయి ఇది ఎలా జరుగుతోంది అంటే ఇంగ్లీషులో అతి త్వరితంగా క్రొత్త పదాలు చేరుతున్నాయన్నమాట ఇది ఇతర భాషల నుండి తీసుకోవడం వల్లా వైజ్ఞానిక అవసరాల దృష్ట్యా కొత్త పదాలను సృష్టించటం వల్లా జరుగుతోంది ఇది నిజమైన జీవభాష యొక్క లక్షణం తెలుగుకి ఈ లక్షణం ఉంది కాబట్టే అది సంస్కృతం నుంచీ ఉర్దూ నుంచీ ఇంగ్లీషు నుంచీ ఇతర భాషల నుంచీ వేలకొద్ది పదాలను తనలో కలుపుకో గలిగింది అందుకే ఇది కవిత్వానికి సంగీతానికి అత్యంత అనువైన భాష ఈ విషయాన్ని గ్రహించిన హాల్డేన్ పండితుడు భారతీయ భాషలలో భారత జాతీయ భాష అవగల అర్హత ఒక్క తెలుగుకే ఉందన్నాడు

కొత్త నీటిని నిత్యమూ కలుపుకుంటూ మహా ప్రవాహంవలె సాగిపోయే ప్రవాహం లాంటి ఈ తెలుగు భాషకు 860లో గ్రాంథిక సంకెలు పడ్డాయి ఆనకట్టలాగా ఎప్పుడైతే దాని చుట్టూ మనం చట్రాలు బిగించామో అప్పుడే దాని ప్రగతి ఆగిందన్నమాట కాని గిడుగు వారి పుణ్యమా అని ఉక్కు సంకెలలు తెగాయి 9 9 నుంచి తిరిగి వ్యావహారిక భాష వికాసం చెందుతూ సర్వతో ముఖంగా అభివృద్ధి చెందుతోంది పాలగుమ్మి పద్మరాజు గారి "గాలివాన" కథ ద్వారా ఈ గ్రంథ రచయిత వ్రాసిన "దైవోపహతులు" కథానిక ద్వారా తెలుగు సాహిత్యానికి ప్రపంచ పరిగణన వచ్చింది

ఆంధ్రదేశంలో తెలుగు వివిధ రకాలుగా మాట్లాడుతున్నా ఈనాడు మనం సినిమాలలో రేడియోలో వినేది పత్రికలలో పుస్తకాలలో చదివేది ఒక్కటే అది కృష్ణా మండల భాష అంటే విజయవాడకి 60 మైళ్ళ పరిధిలో అంటే కృష్ణాజిల్లా ఏలూరు వరకు గల పశ్చిమ గోదావరి జిల్లా బాపట్ల వరకు గల గుంటూరు జిల్లా) ఉపయోగించే భాష ఇందుకు కారణం ఆది నుంచీ పత్రికాధిపతులు సినీ నిర్మాతలు నటులు సాంఘిక నిపుణులు ఎక్కువమంది ఇక్కడివారు కావడం రచయితలలో ఎక్కువమంది ఇక్కడివారే కావడం అందుకే ఈనాడు ఏ ప్రాంతపు రచయిత వ్రాసినా ఇదే భాషలో వ్రాస్తారు నిజానికి అన్ని ప్రాంతాల భాషకీ దాని పత్యేకత సొగసు ఉన్నాయి ఈవిధంగా సారస్వతం ద్వారా ఏకత్వం సిద్ధించుకున్న తెలుగు భాష నిత్యనూతనంగా వర్ధిల్లుతోందనడంలో సందేహం లేదు సురవరం వారి మాటల్లో

సీ॥ పరిపూర్ణ పావనాంభస్త్రరం గోదే గ గౌతమీ గంభీర గమనములకు
అలంపురీ నందనారామ విభ్రాజి మల్లోఖప ఫలరాజ మధుర రుచికి
అం ధీకుమారీ సమాయుక్త పనాపూతతుంగాప మనస్సు మాధుర్యమునకు
ఖండశర్కర జాతి ఖర్జూర గోక్షీర ద్రాక్షాదియుత రామరసమునకు ను
అమృతనిష్యంది వల్లకీహ్లాదమునకు రాగిణి దివ్య సమ్మోహ రాగమునకు
తేనెతేటల నవకంపు సోనలకును సాటియగును మాతెనుగు భాషామతల్లి

శుభం



# ఈ పుస్తక రచనకు సహాయపడిన గ్రంథముల పట్టిక

## కావ్యాలూ-ప్రబంధాలు

ఆంధ్రమహాభారతం-
2 కుమారసంభవము-నన్నెచోడుడు
3 నీతిశాస్త్ర ముక్తావళి-భద్రభూపాలుడు
4 బసవపురాణం-పాల్కురికి సోమనాథుడు
5 పండితారాధ్య చరిత్ర-పాల్కురికి సోమనాథుడు
6 దశకుమారచరిత్రం-కేతన
7 ఆంధ్రభాషాభూషణం-కేతన
8 మార్కండేయపురాణం-మారన
9 భోజరాజీయం-ముమ్మిడి అనంతామాత్యుడు
10 హరివంశం-ఎఱ్ఱన
1 వచన ప్రతాపచరిత్రము-ఏకామ్రనాథుడు
12 ఉత్తర హరివంశం-నాచనసోముడు
3 నవనాధచరిత్రము-గౌరన
4 సింహాసనద్వాత్రింశిక-కొఱవి గోపరాజు
15 చాటువులు-శ్రీనాథుడు
16 హరవిలాసము-శ్రీనాథుడు
17 భీమేశ్వరపురాణం-శ్రీనాథుడు
18 కాశీఖండము-శ్రీనాథుడు
9 శృంగారనైషధం-శ్రీనాథుడు
20 ఆంధ్రమహాభాగవతము-బమ్మెరపోతన
2 వీరభద్రవిజయం-బమ్మెరపోతన
22 పరమయోగివిలాసము-తాళ్ళపాక తిరువెంగళనాథుడు
23 శృంగారశాకుంతలము-పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు

24 జైమినీభారతం—పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు

25 ఆముక్తమాల్యద-శ్రీకృష్ణదేవరాయలు

26 మనుచరిత్ర-అల్లసాని పెద్దన

27 పారిజాతాపహరణం—నంది తిమ్మన

28 కాళహస్తిమహాత్మ్యం-ధూర్జటి

29 పాండురంగమహాత్మ్యం-తెనాలి రామకృష్ణుడు

30 రాజశేఖరచరిత్రము-మాదయగారి మల్లన

3 వసుచరిత్ర—రామరాజభూషణుడు

32 కళాపూర్ణోదయము-పింగళి సూరన

33 నరసభూపాలీయము—భట్టుమూర్తి (మూర్తి కవి)

34 సాంబోపాఖ్యానం—రామరాజు రంగప్ప

35 విప్రనారాయణచరిత్రము-చదువలవాడ మల్లయ్య

36 రాధామాధవం—ఎల్లన

37 వైజయంతీవిలాసము—సారంగు తమ్మయ్య

38 చంద్రభానుచరిత్రం—తరిగొప్పుల మల్లన

39 మల్హణచరిత్రం-పెదపాటి యెర్రన

40 నిరంకుశోపాఖ్యానం-సంకుసాల రుద్రకవి

4 కృష్ణరాయవిజయం-కుమార ధూర్జటి

42 శుకసప్తతి-కదిరీపతి

43 అప్పకవీయం-కాకునూరి అప్పకవి

44 సారంగధరచరిత్రము-వేమకూర వెంకటకవి

45 భారత సంగ్రహము (వచనం)-కళువె వీరరాజు

46 భగవద్గీత-తుపాకుల అనంత భూపాలుడు

47 మాఘమాహాత్మ్యం-విజయరంగ చొక్కనాథుడు

48 జైమినిభారతం (వచనం)-సముఖం వెంకట కృష్ణప్పనాయకుడు

49 రఘునాథరామాయణం-రఘునాథరాయలు

## కీర్తనలు - పదాలు

50 అన్నమాచార్య కీర్తనలు

51 క్షేత్రయ్య పదాలు

## పరిశోధన గ్రంథాలు

52 ఆంధ్రుల సాంఘిక చరిత్ర–సురవరం ప్రతాపరెడ్డి

53 మన లిపి పుట్టుపూర్వోత్తరాలు–తిరుమల రామచంద్ర

54 ఆంధ్ర వచన రచనాపరిణామము–గొబ్బూరి వేంకటానంద రాఘవరావు

55 నాట్యరాణి–నటరాజ రామకృష్ణ

56 తెలుగా–ఆంధ్రమా?–వాగరి

57 సాహిత్యోపన్యాసములు–సాహిత్యఅకాడమి

58 వ్యాసావళి–గిడుగు రామమూర్తి

59 గద్యచింతామణి–గిడుగు రామమూర్తి

60 ఆంధ్రపండిత భిషక్కుల భాషాభేషజం–గిడుగు రామమూర్తి

61 బాలకవిశరణ్యం–గిడుగు రామమూర్తి

## చరిత్రలు–జీవితచరిత్రలు

62 ఆంధ్రదేశపు చరిత్రము–చిల్లరిగె శ్రీనివాసరావు

63 ఆంధ్రదేశ చరిత్ర–మారేమండ రామారావు

64 రెడ్డిరాజులు–బుర్రా వెంకటనాంచారయ్య

65 అడిదము సూరకవి–అడిదము రామారావు

66 కవిజీవితములు–గురుజాడ శ్రీరామమూర్తి

## శతకములు

67 వేమన పద్యములు


68 సుమతీ శతకము

69 చంద్రశేఖరశతక

## పల్లె పాటలు-స్త్రీల పాటలు



ఇంకా కృష్ణాపత్రిక శారద భారతి వంటి పత్రికలు అనేక దిన వార మాస పత్రికలు ప్రత్యేకసంచికలలో వెలువడిన వ్యాసాలు




శ్రీ కె ఆర్ కె. మోహన్

శ్రీ కె ఆర్ కె మోహన్
సవ ౧౫ తేదీన మచిలీ
జన్మి 953 లో
శాఖల …గంలో ప్ర
వీరు …ఆంగ్ల భాషలు
లోనూ విస్తారంగా రచనలు
టాది …టికి 600 కి పై
…ధానికలు
…లలు, నాటకా
పత్రికలు ప్రచురిత మ
వివిధ …త్రికల రాష్ట్రి
కేం… ప్రభుత్వర ని

పోటీలలో వీరి రచనలు పద్దెనిమిదింటికి …బహుమతులు వచ్చాయి
1962 లో ఆంధ్రపత్రిక దీపావళి కథానికల పోటీలలో అనుబంధ
ద్వితీయ బహుమతి 969 లో ఆంగ్లంలో వ్యాస రచనకు రాష్ట్ర
ప్రథమ బహుమతి 971 లో … బహుమతి
వీరు తెలుగునసులు చిత్రకథా రచయిత ప్రస్తుతం కొన్ని
సంభాషణలు వ్రాస్తున్నారు

శ్రీ మోహన్‌కి అంతర్జాతీయ …గణన కూడ లభించి
1959 - 60 లలో చంద్రుని గురించి వ్రాసిన పరిశోధక
పాశ్చాత్య శాస్త్రజ్ఞుల నుంచి మంచి ప్రశంసలు లభించాయి 973
సాహిత్య సేవకుగాను ఇంటర్ కాంటినెంటల్ ట్రేడ్ ఫేర్ అవార్డు
976 లో ఆసియన్ రైటర్స్ ట్రాన్స్‌లేషన్ బ్యూరో (సియోల్
వారు 22 ఆసియా దేశాల రచయితల నుంచి ఎన్నుకొని ప్ర
ఆసియన్ లిటరేచర్ గ్రంథంలో వీరి ఆంగ్ల కథానికకూడా ఉంచి
కేంబ్రిడ్జి (ఇంగ్లండ్)లోని ఇంటర్నేషనల్ బయోగ్రాఫికల్ సె
ప్రచురించిన ఇంటర్నేషనల్ ఆథర్స్ అన్న గ్రంథంలోనూ
అమెరికాలోని మార్కిస్ పబ్లికేషన్స్‌వారు ప్రచురించిన హూ
ఇన్ ది వరల్డ్ అన్న గ్రంథంలోనూ వీరి వివరాలు ప్రముఖంగ
బడ్డాయి